02-01Pg1exHMNWJQEF 1ONG_02-01Pg1exHMNWJQEF.qxd 01/Jan/26 11:55 PM Page 1

మాటల గని వారంతాంల్లో వెలుగుల్లో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP కపిల్ చిట్స్ 46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-1-2026 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 332 పేజీలు: 12 వెల: 6.50

# ఆ ఐదు భూములకు విముక్తి

**22 ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములు నిషేధిత జాబితానుంచి తొలగింపు**

**మరో 4 రకాల భూములపై త్వరలో నిర్ణయం**

**రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపైనా నిర్ణయానికి అవకాశం**

**ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం**

**మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్**



**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక నిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈమేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్‌చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమినంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీసర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్,అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు లేదా ఎసైన్మెంట్ రిజిస్టర్లు లేదా డీఆర్ రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్ లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు లేదా 8ఎ రిజిస్టర్లు లేదా డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటిఉన్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలన్నారు. అధికంగాపత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకోవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలాసార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**ఈ యేడాది భూ నామ సంవత్సరం**

గత ప్రభుత్వం, వైఎస్సార్సీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. ఈ >>2

# ఎపి 'సన్‌రైజ్ స్టేట్'

## పర్యాటకంగా ఆకర్షణీయం

**అరకులోయ కాఫీతోటలు, గిరిజన సంస్కృతికి ఎంతో ఆదరణ**

**ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు**



**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పర్యాటక ఆకర్షణీయ ప్రాంతమని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇక్కడ సహజ సౌందర్యాలతో ఆకర్షణీయంగా, మనోహరంగా ఉంటాయని పేర్కొన్నారు. సూర్యోదయ రాష్ట్రంగా ఎపి ప్రకృతి అందాలను పంచుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026 నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. జనవరి 1వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రఖ్యాత అరకు లోయలో ఉదయించిన తొలి సూర్యోదయం వీడియోను ఆయన సామాజిక మాధ్యమం "ఎక్స్"(ట్విటరు) వేదికగా పంచుకున్నారు. ఈ అద్భుతమైన దృశ్యాలతో పాటు, రాష్ట్రాన్ని సన్‌రైజ్ స్టేట్‌గా అభివర్ణిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొగమంచు కప్పిన కొండల నడుమ నుంచి బంగారు వర్ణంలో ఉదయిస్తున్న సూర్యుడి దృశ్యాలు ఈ వీడియోలో కనువిందు చేశాయి. పోస్ట్ చేసిన కొద్ది సమయంలోనే ఈ వీడియోకు వేలాది వ్యూస్ రావడంతో పాటు, నెటిజన్ల నుంచి సానుకూల స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అద్భుత కానుకగా పలువురు కామెంట్లు చేశారు. తూర్పు కనుమలలో నెలకొని ఉన్న అరకు లోయ కాఫీ తోటలు, గిరిజన సంస్కృతి, ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాలకు ప్రసిద్ధి. దేశంలోనే తొలి సూర్యోదయం పడే రాష్ట్రాల్లో ఒకటి కావడంతో పాటు, >>2

# ప్రభుత్వ బడులకు ఇక మహర్దశ

**రాష్ట్రంలో 935 స్కూళ్లకు ప్రధాని పథకం అమలు**

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూ ఇయర్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.కనీస వసతులు లేని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 2020 జాతీయ విద్యా విధానం ద్వారా సకల సౌకర్యాలు కల్పించడంతో పాటుగా నాణ్యమైన విద్యను సైతం అందించేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని వర్చువల్‌గా జరిగిన సమావేశంలో ఎపి ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కి తెలియచేసింది.

ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద రాష్ట్రంలోని 935 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయా స్కూళ్ల భవనాలు మౌలిక వసతులు, డిజిటల్ సౌకర్యాలు, అత్యాధునిక ల్యాబ్స్‌తో పాటు స్మార్ట్ తరగతి గదులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.




**బాలబాలికలు అనారోగ్యానికి గురికావడంపై న్యాయస్థానం సీరియస్**

**నెలకు ఎన్ని హెల్త్ క్యాంప్‌లు? ఎన్నిసార్లు వైద్యపరీక్షలు?**

**అన్ని వివరాలతో నివేదిక ఇవ్వండి: హెల్త్ సెక్రటరీ, కమిషనర్‌కు హైకోర్టు ఉత్తర్వులు**

# సంక్షేమ హాస్టళ్లలో బాలల మరణాలా?

**2016 నుంచి 45 మంది మరణించడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం**

**విజయవాడ, జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు అనారోగ్యానికి గురవటంపై దాఖలైన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. నెలకు హెల్త్ క్యాంపులు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు, వైద్యపరీక్షలు ఎన్నిసార్లు చేస్తున్నారో పూర్తి వివరాలు అందించాలని న్యాయస్థానం వైద్యారోగ్య శాఖను ఆదేశించింది. మృతులు కుటుంబాలకు పరిహారం చెల్లింపులో అనుసరిస్తున్న విధానమేమిటి, ఇప్పటి వరకు ఎందరికి పరిహారం చెల్లించారు వివరాలతో నివేది ఇవ్వాలని స్పష్టం చేసింది. నెలకు ఎన్నిసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారో వివరాలతో పాటు హెల్త్ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణను కోర్టు ముందుంచాలని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశించింది. విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. గిరిజన సంక్షేమ హాస్టల్స్ లో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఎఎన్ఎం,హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఎఎన్ఎం (ఆగ్జలరీ నర్స్ మిడ్‌వైవ్స్), హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షల పరిహారం చెల్లించేలా ఆదేశించాలని కోరారు. పిటిషనర్ తరఫు న్యాయవాది శ్రీకాంత్ వాదనలు వినిపించారు. 2016 నుంచి ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 45 మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. అనారోగ్యానికి గురైన >>2

# అంతర్గత భద్రతపై పూర్తిస్థాయి నిఘా

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంతర్గత భద్రతపై పోలీస్‌శాఖ పూర్తిస్థాయిలో నిఘాను పెట్టింది. రాష్ట్రంలో ఉగ్రవాద సంస్థలకు సహకరిస్తున్న వారెవరు? వారికి ఏ రకమైన సహకారం వీరందిస్తున్నారు? స్థానికంగా ఉన్న వీరికి ఆయా సంస్థలకు ఎలా సంబంధాలు ఏర్పడ్డాయి? వంటి అంశాలపై ఇతర రాష్ట్రాల నిఘా వర్గాలతో కలిసి ఇటీవల రాష్ట్రంలో సంయుక్త ఆపరేషన్లు నిర్వహించాయి. ఇటువంటి కేసులకు సంబంధించి విజయనగరం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి కుట్రలో భాగస్వామ్యమయ్యారనే ఆధారాలతో సిరాజ్ రహిమాన్, సయ్యద్ సమీర్ అనే ఇద్దరు పాకిస్తాన్‌కు చెందిన ఎహెచ్ఐఎం గ్రూప్‌తో సంబంధాలున్నట్లు గుర్తించిన తెలంగాణ, ఆంధ్రా పోలీసులు జాయింట్ ఆపరేషన్ ద్వారా వారిని అరెస్టు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉండే విజయనగరం జిల్లా ఒక్కసారిగా కంగుతింది. అన్నమయ్య జిల్లాలో అల్ ఉమా ఉగ్రవాదులతో సంబంధాలుండటంతో పాటు 1998 కోయంబత్తూరు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లో సంబంధాలుండి 1999లో నకిలీ డాక్యుమెంట్లతో స్థానికంగా ఉన్నవారిని >>2

# వాట్సప్ గవర్నెన్స్‌లోకి ద్రవిడ వర్సిటీ

**ఇక పరీక్షల ఫలితాలు 'మనమిత్ర' యాప్‌లో**

**కుప్పం, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ (మనమిత్ర)లో కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం భాగస్వామ్యమైంది. వర్సిటీలో ఇక నిర్వహించే అన్ని పరీక్షల ఫలితాలను విద్యార్థులకు వాట్సప్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చారు.ఈ పోస్టర్‌ను ప్రభుత్వ విప్, కడప పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఉపకులపతి ఆచార్య ఎం.దొరసాామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య కేశవమూర్తి, పరీక్షల నియంత్రణాధికారి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం >>2

# గ్రామీణ ప్రగతి పరుగులు

**పల్లెపండుగ 2.0తో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలు**

**ఐదు జిల్లాల పరిధిలో అమరజీవి జలధారలు**

**వన్యప్రాణి సంరక్షణకు హనుమాన్: డి.సిఎం పవన్**



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నామని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ప్రతి అడుగులో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతిని ముందుకు తీసుకుని వెళ్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను అభివృద్ధి పథంలో నిలపుతున్నామన్నారు. ఈ మేరకు డిసిఎం పవన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమాచార పత్రాన్ని అనుసరించి పవన్ కల్యాణ్ 2025లో తన పరిధిలోని ప్రతి శాఖపై, వాటిలోని విభాగాలపై నిరంతర పర్యవేక్షణచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపటారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు ఉప ముఖ్యమంత్రి సృష్టించారు ఫిబ్రవరి 2025 నాటికి ఆ గ్రామ సభల లక్ష్యాలు పల్లెపండగ 1.0 ద్వారా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రోడ్లు, 22,500 మినీ గోకులాల, 15 వేలకు పైగా నీటి తొట్టెలు, లక్షకు పైగా ఫారం పాండ్స్ నిర్మించారు.

**పట్టాలెక్కిన అడవి తల్లి బాట**

పోరాట యాత్రలో గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి కష్టాలు తెలుసుకున్న పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. డోలీ మోతల రహిత గిరిజన గ్రామాలు లక్ష్యంగా అడవి తల్లిబాట కార్యక్రమాన్ని ఏప్రిల్ 2025లోపట్టాలెక్కించారు. పిఎం జన్మన్, ఎన్ఆర్ ఇజిఎస్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అరకు నియోజకవర్గం, పెదపాడు గ్రామం ఈబృహత్తర కార్యక్రమానికి వేదికగా నిలిచింది. అడవి తల్లి బాటతో గిరి శిఖర గ్రామాలకు రోడ్లు వచ్చాయి..

**రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలతో పల్లెపండగ 2.0**

పల్లెపండగ 1.0 విజయం తాలూకు స్ఫూర్తితో అక్టోబర్ 26వ తేదీన పల్లెపండగ 2.0కి శ్రీకారం చుట్టారు. పల్లెపండగ 2.0కి రెట్టింపు నిధులతోరెట్టింపఅభివృద్ధి లక్ష్యంగా >>2



# మాజీ మంత్రి జోగి ఖాతాల్లోకి భారీగా నగదు మళ్లింపు!

**నకిలీ మద్యం కేసులో సిట్ నిర్ధారణ**

**తాజాగా మూడో ఛార్జిషీటు కోర్టుకు సమర్పించిన సిట్**

**ప్రధాన నిందితుడు అద్దేపల్లి నుంచి విడతలవారీగా జోగి ఖాతాలకు నిధులు**

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో సిట్ మరో అనుబంధ చార్జీషీట్‌ను విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసింది.ఈ చార్జీసీట్‌లో స్కామ్‌లో అత్యధిక భాగం నిధులు మాజీ మంత్రి జోగి రమేష్ దక్కినట్లు స్పష్టం చేసింది. నకిలీ మద్యం కేసులో మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో 23 మంది అరెస్టయ్యారు. తాజాగా వేసిన చార్జీషీట్‌తో కలిపితే మొత్తం 24 మందిపై అభియోగాలు మోపారు. ఈ ముఠాకు సీసాలు, మూతలు సరఫరా చేసిన మనోజ్‌ను అరెస్టు చేయకపోయినా అతని పాత్రపై అభియోగపత్రం వేశారు. జోగి రమేష్‌కు ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలలో నకిలీ మద్యం తయారీ కేసుల్లో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు నుంచి విడతల వారీగా రూ.1.18 కోట్లు ముట్టిందని సిట్ తేల్చింది. అందులో రూ.45.06 లక్షలను జోగి రమేష్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు జోగి రాముకు నేరుగా అందజేయగా, మరో రూ.72.90 లక్షలను స్వర్ణ డెవలపర్స్ (జోగి రమేష్ సొంత సంస్థ) బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు గుర్తించింది.

సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు స్వర్ణ డెవలపర్స్ ఖాతా నుంచి జోగి రమేష్ వ్యక్తిగత ఖాతాలోకి భారీ మొత్తాల్లో మళ్లింపులు జరిగినట్లు నిర్ధారించింది. స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో డబ్బులు జమైన ప్రతి సందర్భంలోనూ అంతకు కొద్ది రోజుల ముందే ఏఎన్ఆర్ బార్ బ్యాంక్ ఖాతా నుంచి, అద్దేపల్లి జగన్‌మోహన రావు >>2

# రేషన్ షాపుల్లో గోధుమ పిండి పంపిణి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ఇవాల్టి నుండి రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లోని కార్డుదారులకు కిలో రూ.20కు గోధుమ పిండిని అందిస్తున్నామని ఎపి పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండి ఢిల్లీ రావు తెలిపారు.

ఇప్పటి వరకు దాదాపు 1800 టన్నుల గోధుమలను కేంద్రం ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం తీసుకోలేదన్నారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి గోధుమలు తీసుకొని, వాటిని మిల్లుల ద్వారా కాకుండా పాత పద్ధతిలో (తిరగలి ద్వారా)పిండి పట్టించి కార్డు దారులకు ఇస్తున్నామని చెప్పారు. దీని వల్ల గోధుమ పిండిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో గోధుమ పిండి పంపిణీ విజయవంతమైతే తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

# తొలిరోజే పెను విషాదం.. విషంతో పిల్లలను చంపి తండ్రి తనువు చాలించి..

**భార్య అనారోగ్యంతో ముందే మృతి**

**కుటుంబంలోని నలుగురు ఒకేసారి మరణంతో విలపించిన తుడుములదిన్నె**


మృతిచెందిన కుటుంబం (ఫైల్)

**నంద్యాల, జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలోని తుడుములదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సురేంద్ర.. మహేశ్వరి అనే దంపతులకు ముగ్గురి సంతానం.. మహేశ్వరి గత ఆరునెలలక్రితం అనారోగ్యంతో బాధపడుతూ.. >>2

# వందేభారత్ స్లీపర్‌లు వచ్చేస్తున్నాయ్..

**18 లేదా 19న గౌహతి-కోల్‌కతా మధ్య తొలి రైలు**



**న్యూఢిల్లీ, జనవరి 1:** రైలు ప్రయాణికులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్ల త్వరలో పట్టాలెక్కుతున్నాయి. తొలి రైలు గువాహతి -కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురు >>2

**జర్మనీలో అగ్నిప్రమాదం** 2లో

**భవనంపై నుంచి దూకి తెలంగాణ విద్యార్థి మృతి**

**భారీ అగ్నిప్రమాదం 40 మందికిపైగా మృతి**

**రష్యాపై డ్రోన్ దాడి 24 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు** 9లో

02-01pg2exHMNWJQE 2_02-01pg2exHMNWJQE.qxd 01/Jan/26 11:58 PM Page 1






గురువారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో 'స్కిల్ ది నేషన్ ఛాలెంజ్'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# ఎపి 'సన్‌రైజ్ స్టేట్'

>> ఆర్థిక పునరుజ్జీవం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను 'సన్‌రైజ్ స్టేట్'గా ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పోస్ట్ ఈ బ్రాండింగ్‌ను మరోసారి బలోపేతం చేసింది. దేశవ్యాప్తంగా అయోధ్య, గువాహటి వంటి ప్రాంతాల నుంచి కూడా తొలి సూర్యోదయం వీడియోలు షేర్ అయిన నేపథ్యంలో, సిఎం పోస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక రాష్ట్ర ప్రజలందరికీ సిఎం చంద్రబాబు గురువారం మరో పర్యాయం "ఎక్స్" వేదికగానే 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాలను అందించిందని అలానే ఎన్నో మైలురాళ్లను చేరుకుందని తెలిపారు. ఏ రంగంలో చూసినా 2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదని నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలను, సమస్యలను, సవాళ్లను అధిగమించి గొప్ప పురోగతి సాధించిన సంవత్సరంగా 2025 గుర్తుండిపోతుందని సిఎం చంద్రబాబు అన్నారు. ఇదే స్ఫూర్తితో ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం ప్రారంభమయ్యే 2026 నూతన సంవత్సరం అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ యేడాది మరెన్నో అడుగులు పడాలని కోరుకుంటూ అందరికీ హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పారు.

# జోగి ఖాతాల్లోకి భారీగా నగదు మళ్లింపు!

>> వ్యక్తిగత ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా అయ్యాయి. 2022 జూన్ 20, 28, సెప్టెంబరు 1, 2024 మార్చి 5వ తేదీల్లో ఏఎన్ఆర్ బార్ బ్యాంక్ ఖాతా నుంచి అద్దేపల్లి జనార్దనరావు రూ.42.20 లక్షలు విత్‌డ్రా చేశారు. 2022 సెప్టెంబరు 5, 13, 15, 21, 2024 మే 28 తేదీల్లో స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో రూ.46 లక్షలు జమయ్యాయి. 2022 ఫిబ్రవరి 9, జూన్ 20, జులై 21, 2023 మార్చి 14, 21 తేదీల్లో అద్దేపల్లి జగన్‌మోహన్‌రావు రూ.24 లక్షలు విత్‌డ్రా చేశారు. 2022 మార్చి 9, సెప్టెంబరు 21, 23 తేదీల్లో స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో రూ.26.90 లక్షలు జమయ్యాయి. మాజీ సీఎం జగన్ హయాంలో జోగి రమేష్ నేతృత్వంలో, ఆయన అండదండలతో అద్దేపల్లి జనార్దనరావు ఇబ్రహీంపట్నం పాత ఏఎన్ఆర్ బార్ ప్రాంగణంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాన్ని నడిపించారని, హైదరాబాద్ నుంచి ఏపీలోకి సుంకం చెల్లించని మద్యం తీసుకొచ్చి ఇక్కడ బార్‌లలో విక్రయించేవారని గుర్తించింది. అందుకు ప్రతిఫలంగానే ఎప్పటికప్పుడు జోగి రమేష్‌కు సొమ్ములు ముట్టజెప్పేవారని వెల్లడించింది. ఆయా బ్యాంకు లావాదేవీల వివరాలు, మనీ ట్రయల్, కాల్ డేటా రికార్డులు, టవర్ లొకేషన్లు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో సిట్ ఈ గుట్టు రట్టు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు చార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. జోగి రమేష్ (ఏ18), ఆయన సోదరుడు జోగి రాము (ఏ19) సహా మొత్తం 13 మందిపై అభియోగాలు మోపారు.

రూ.18.68 కోట్ల అనుమానాస్పద లావాదేవీలు వెలగపూడి ఎస్‌బీఐ బ్రాంచ్‌లో జోగి రమేష్ బ్యాంక్ ఖాతాలో 2019 ఆగస్టు 21 నుంచి 2025 అక్టోబరు వరకూ మొత్తం 33 లావాదేవీల ద్వారా రూ.18.68 కోట్లు జమయ్యాయి. ఇవన్నీ అనుమానాస్పద లావాదేవీలే. స్వర్ణ డెవలపర్స్ ఖాతాలోకి చెక్‌లు, ఆర్టీజీఎస్, నెఫ్ట్ ద్వారా 2021 నవంబరు నుంచి 2025 నవంబరు మధ్య రూ.5.61 కోట్లు జమయ్యాయి.

ఇవీ అసాధారణంగానే ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంకులోని రమేష్‌కు సంబంధించిన మరో ఖాతాలో రూ.3.81 కోట్లు జమయ్యాయి. స్వర్ణ డెవలపర్స్ ఖాతా నుంచి పోరంకిలోని కరూర్ వైశ్య బ్యాంక్ బ్రాంచ్‌లో జోగి రమేష్ పేరిట ఉన్న ఖాతాలోకి 2024 మే 1 నుంచి మే 9 మధ్య రూ.25 లక్షలు జమయ్యాయి. ఇదే ఖాతాలోకి మరో రూ.15 లక్షలు జోగి రమేష్ బాబాయ్ వెంకటేశ్వరరావు ఖాతా నుంచి జమయ్యాయి. ఎన్నికలకు ముందు ఈ డబ్బంతా వెళ్లింది. జోగి రమేష్ బాబాయ్ పేరిట పటమట బ్రాంచ్‌లో ఉన్న మరో బ్యాంక్ ఖాతాలోకి స్వర్ణ డెవలపర్స్ ఖాతానుంచి రూ.52.60 లక్షలు జమయ్యాయి. జోగి రమేష్, జోగి రాము జనార్దనరావు, అద్దేపల్లి జగన్‌మోహన్‌రావుతో వాట్సప్ కాల్, ఇతర రహస్య మార్గాల ద్వారా మాట్లాడుకునేవారు. జనార్దనరావు (ఏ1) 2023 నవంబరు 28 నుంచి 2025 నవంబరు 1 మధ్య జోగి రాముతో 18సార్లు కాంటాక్ట్‌లో ఉన్నట్లు కాల్ డేటా, టవర్ లొకేషన్ డేటా అనాలిసిస్‌లో తేలింది.

# ద్రవిడ వర్సిటీ

>> చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సేవలు దగ్గరచేయాలనే లక్ష్యంతో మనమిత్ర యాప్ అందుబాటులో తెచ్చారన్నారు. ఇందులో ద్రవిడ వర్సిటీ భాగస్వామ్యం కావడం మంచి పరిణామమన్నారు. ఉపకులపతి ఆచార్య ఎం. దొరసామి మాట్లాడుతూ విద్యార్థులు 9552300009నెంబరుకు వాట్సప్‌లో సందేశం పంపిన అనంతరం ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంపిక చేసుకున్నాక ద్రవిడ వర్సిటీ పరీక్ష ఫలితాలు అనే సేవలను ఎంపిక చేసుకుంటే తక్షణం ఫలితాలు పొందవచ్చన్నారు. రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ విధానంలో విద్యార్థులకు సులభంగా సమయాన్ని ఆదా చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం..

**విజయవాడ.జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్‌జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసరమని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివృత్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



న్యూయిర్ సందర్భంగా గురువారం గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దంపతులు

# లోక్‌భవన్‌లో న్యూ ఇయర్ వేడుకలు

## పాల్గొన్న గవర్నర్ దంపతులు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్) విజయానంద్ దంపతులు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దంపతులు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు అధికారులు. అనాధికారులు, స్వచ్ఛంధ సంఘాల వారు నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సమీరా నజీర్ దంపతులను అభినందించారు.

# సంక్షేమ హాస్టళ్లలో బాలల మరణాలా?

>> పిల్లలకు సహకారం అందించేందుకు ప్రతి వసతి గృహంలో ఎఎన్ఎం, హెల్త్ వాలంటీర్‌ను నియమించేలా ఆదేశించాలని కోరారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జిపి) ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. 2025లో రెండు మరణాలు సంభవించాయన్నారు. 2016 నుంచి ఇప్పటి వరకు 45 మంది పిల్లలు మృతి చెందినట్లు పిటిషనర్ చెబుతున్నారని అందుకు కారాణాలేమిటనే విషయాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. సమీప గ్రామాల్లోని ఎఎన్ఎంలు 15 రోజులకోసారి హాస్టళ్లకెళ్లి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తుంటారన్నారు.వాదోపవాదాల క్రమంలో గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికల అనారోగ్య కారణాలతో కన్నుమూయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఇలాంటి విషయాలను తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదని ఘాటుగా వ్యాఖ్యానించింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. జ్వరం, కడుపునొప్పి, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, కాలేయ సంబంధిత వ్యాధులతో పిల్లలు మృతి చెందారంటే వైద్యం అదించడంలో అధికారులు దారుణంగా విఫలమైనట్లేనని వ్యాఖ్యానించింది. వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో బాలబాలికల మరణాలు, అందుకు కారణాలు, తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అంతర్గత భద్రతపై పూర్తిస్థాయి నిఘా

>> అరెస్టు చేశారు. జెఇఎం కమాండర్ తెల్‌హ సోదరుడు మజాజ్ అజహర్‌తో కుట్రలు చేశాడనే కారణంతో నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఏడాది తీవ్రవాదులతో సంబంధాలున్న వ్యక్తులు అరెస్టు కావడం, మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. అటవీ ప్రాంతాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టిన నేపథ్యంలోనే మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నవంబరు 18, 19 తేదీల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, టెక్ శంకర్ ఎన్‌కౌంటర్ కావడం, వివిధ కేడర్లలో పనిచేస్తున్న 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వీటితో పాటు గతంలో లొంగిపోయిన సీనియర్ కేడర్‌ను మళ్లీ అటువైపు మళ్లకుండా న్యూట్రలైజ్ చేయడంపై ఆ శాఖ ఫోకస్ పెట్టింది.రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడటం, కులాలు, మతాల మధ్య ఉద్రిక్తతలను పెంచే వారిపట్ల పోలీస్ శాఖ నిఘా పెట్టింది. పేకాట క్లబ్‌లు, అసాంఘిక శక్తుల కదలికలపై సిసి కెమెరాలు, డ్రోన్ల ద్వారా వారి కదలికలను పసిగట్టే పనిలో నిమగ్నమైంది ఇందులో భాగంగా అనేక జిల్లాల్లోని మారుమూల గ్రామాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా పెట్టినట్లు పోలీసు అధికార యంత్రాంగం చెబుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, నార్కోటిక్స్, డ్రగ్స్ రాష్ట్రం గుండా రవాణా జరుగుతుండటంతో ఈగల్‌తో పాటు పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఈగల్ టీమ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును నిర్మూలించామని చెబుతున్నప్పటికీ నేటికీ రైళ్లు, బస్సులు, ద్విచక్ర వాహనాల ద్వారా రవాణా సాగుతూనే ఉంది. యాంటీ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈ ఏడాది 1,727 కేసులు నమోదు చేసి, 9,478 మందిని అరెస్టు చేసింది. ఇందుకు సంబంధించి 1,525 వాహనాలను సీజ్ చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఇటీవల కాలంలో పైలెట్ ప్రాజెక్టుగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గ్రామాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు 12 రాష్ట్రాలకు చెందిన 343 మందికి పైగా ఉన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఒకరిద్దరు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులను ఫాలో అయిన సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ సరఫరాదారులతో లింకులు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలను వారు ఎందుకు ఎంచుకున్నారు? ఆయా గ్రామాల్లో ఏ వ్యాపారం జరుగుతుందనే అంశంపై నిఘా వర్గాలు ఆరా తీసే పనిలో నిమగమైనట్లు కీలక సమాచారం.

# ఆ ఐదు భూములకు విముక్తి

>> యేడాదిలో అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఫలితం అనుభవిస్తారని అన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ యేడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్ను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామా సంవత్సరంగా తాను బావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పాలన చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# వందేభారత్ స్లీపర్‌లు వచ్చేస్తున్నాయ్..

>> వారం ప్రకటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతికోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్‌ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. జనవరి 18,19 తేదీల్లో ప్రారంభోత్సవం ఉండొచ్చుని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

వందేభారత్ స్లీపర్ 182 భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ కోటానాగ్డా సెక్షన్ల మధ్య ట్రయల్స్ నిర్వహించారు.

ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్‌కూడా నిర్వహించారు. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలా ప్రత్యేకతలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులకు ఈ రైలులో సౌకర్యాలుంటాయి.

ఈ రైలు గంటకు 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు.ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు.

దాంతో ప్రయాణికులకు సరికొత్త ఫీలింగ్ ఉంటుంది. రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలతోపాటు టాయిలెట్‌లో ఎలాంటి బటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు.

ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది. ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకోవచ్చు. సేఫ్టీ కవచ్ సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. కొత్త వందే భారత్‌ఎక్స్‌ప్రెస్ స్లీపర్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య దాదాపు 1620 మధ్య ఉంటుంది.

# తండ్రి తనువు చాలించి..

>> ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. దీంతో భర్త సురేంద్రకు ముగ్గురు పిల్లలను పోషించుకోలేక.. తలకు మించిన భారం కావడంతో.. వారిలాలన..పాలన చూసుకోవాల్సిన వయసులో.. గోరుముద్దలకు బదులుగా.. కాలకూట విషయాన్ని.. కూల్ డ్రింకులో కలిపి తాపించిప సంఘటన తుడుములదిన్నె గ్రామంలో కలకలం రేపింది.. గ్రామంలో అందరూ నూతన సంవత్సరం జరుపుకుంటున్న సంతోషంలో ఉన్న తరుణంలో.. ఈ విషాద ఘటన తెలుసుకుని చెల్లించి పోయారు. కూల్ డ్రింక్ లో విషయాన్ని.. తన పిల్లలైనా కావ్యశ్రీ,(7) జ్ఞానేశ్వరి (4) సూర్యగగన్ (1) ఇచ్చి తాను కూడా ఆ విషయాన్ని తాగి తనువు చాలించారు. నూతన సంవత్సరం రోజున ఒకే కుటుంబములో నలుగురు ఆత్మహత్య చేసుకోవడం.. జిల్లాలో పెద్ద చర్చనీయాంశము అయింది విషయం తెలిసిన వెంటనే ఉయ్యాలవాడ యస్ఐ రామిరెడ్డి సంఘటన స్థలమునకచేరుకుని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేశారు.

# జర్మనీలో అగ్నిప్రమాదం

## భవనంపై నుంచి దూకి తెలంగాణ విద్యార్థి మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** బంగారు భవిష్యత్తు కోసం ఖండాంతరాలు దాటి వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి విధిఆడిన వింత నాటకానికి బలైపోయాడు.... జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల సంపత్‌రెడ్డి –కరుణ దంపతుల కుమారుడు హృతిక్‌రెడ్డి ఎమ్మెస్సీ ఉన్నత చదువుల నిమిత్తం జర్మనీకి వెళ్లారు. అక్కడ ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటూ చదువు కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి హృతిక్‌రెడ్డి ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భయాందోళనకు గురైన హృతిక్ రెడ్డి మంటల నుంచి తప్పించుకునే క్రమంలో ప్రాణాలు కాపాడుకోవడానికి భవనంపైనుంచి కిందికి దూకిన సమయంలో ఆయన తలకు తీవ్ర గాయాలుఅయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించేప్రయత్నం చేసినప్పటికీ మార్గమధ్యలోనే హృతిక్‌రెడ్డిపరిస్థితి విషమించి కన్నుమూశారు.

**మల్కాపూర్‌లో విషాద ఛాయలు:**

నూతన సంవత్సరారంభంలో కుమారుడి నుంచి శుభాకాంక్షలు వస్తాయని ఆశించిన తల్లిదండ్రులకు అతను ఇక లేడన్న వార్త పిడుగుపాటులా తగిలింది. హృతిక్‌రెడ్డి మరణవార్త మల్కాపూర్ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు విదేశీ గడ్డపై ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కుమారుడి భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల శాఖను కోరుతున్నారు.

ఈ అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై జర్మనీ పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇటీవల అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉన్నత చదువుల కోసం కాలిఫోర్నియా వెళ్లిన మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మేఘన గార్ల మీసేవ నిర్వాహకుడు నాగేశ్వరరావు కుమార్తె కాగా... భావన ముల్కనూరు ఉప సర్పంచ్ కోటేశ్వరరావు కుమార్తె. మెరుగైన భవిష్యత్తు కోసం విదేశాలకు వెళ్లిన తమ బిడ్డలు శవాలై వస్తున్నారన్న వార్తతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.

# గ్రామీణ ప్రగతి పరుగులు

>> రాజోలు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా రూ. 6,700 కోట్ల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 53,382 అభివృద్ధి పనులను చేపట్టానున్నారు. అందులో 8,000 కి.మీ. రోడ్లు, మరో 25 వేల మినీ గోకులాలు, 58 కి.మీ. మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. పల్లెపండగ 2.0 కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాస్కీ(రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సాయం) పథకం నుంచి రూ. 2 వేల కోట్లు నిధులు సమకూరాయి. మిగిలిన మొత్తం నాబార్డుతో పాటు మరికొన్ని సంస్థల నుంచి సమీకరించనున్నారు.

**అమరజీవి జలధారలకు జీవం**

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల జీవన్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వ సాయంతో జీవంపోశారు, ప్రధాని నరేంద్రమోడీ స్ఫూర్తి సిఎంన చంద్రబాబు సహకారంతో ఆ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో మెగా వాటర్ గ్రిడ్ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ. 7,910 కోట్లతో పనులు చేపట్టారు. అందులో జులై నెలలో మార్కాపురం వేదికగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 18 మండలాల పరిధిలో 578 గ్రామాలకు తాగునీరు అందించే రూ. 1,290 కోట్ల ప్రాజెక్టుకు పవన్ శంకుస్థాపన చేశారు. డిసెంబర్ నెలలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుల పనులను పెరవలిలో ప్రారంభించారు. మొత్తం ఐదు జిల్లాల్లో ప్రారంభించిన ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తద్వారా వచ్చే 30 యేళ్లలో కోటీ 21 లక్షల మంది దాహార్తి తీర్చాలని లక్ష్యంగాపెట్టుకున్నారు. ఈ బృహత్తర కార్యక్రమానిక పొట్టి శ్రీరాములు గారి పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశారు.

**ఏనుగుల బెడద నివారణకు ఎఐ సాంకేతికత**

చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అడవి ఏనుగుల బెడదను అరికట్టేందుకు కర్ణాటక నుంచి రాష్ట్రానికి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన పవన్ కల్యాణ్ మానవ వన్యప్రాణి సంరక్షణను అరికట్టే క్రమంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓ వైపు కుంకీలకు క్యాంపులో మన రాష్ట్ర పరిస్థితులకి తగిన విధంగా శిక్షణ ఇప్పిస్తూ.. మరోవైపు ఏఐ సాంకేతికతతో కూడిన అధునాతన వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశారు. అటు కుంకీలు కూడా ఈ ఏడాదిలో చేపట్టిన ఆపరేషన్లు విజయవంతం అయ్యాయి.

**వన్యప్రాణి సంరక్షణలో కీలక అడుగు హనుమాన్**

ఈ యేడాది ద్వితియార్థంలో పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపుని సందర్శించిన సందర్భంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణను నిలువరించడంతో పాటు గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స అందించడం, వాటి ప్రాణాలకు రక్షణ కల్పించడం లక్ష్యంగా ఆంగ్ల సంయుక్త అక్షరాలతో హనుమాన్ రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టును మార్చ్ 3వ తేదీ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం రోజున పట్టాలు ఎక్కించనున్నారు.

సాంకేతికతను వినియో గించుకుంటూ రెస్క్యూ టీమ్స్, అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో నివశించే జన సమూహాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లనున్నారు. స్పందన, పరిహారం, పునరావాసం అనే అంశాల ఆధారంగా హనుమాన్ ముందుకు వెళ్తుంది. అటవీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. జూన్ నులలో రాజమహేంద్రవరంలోని దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ నూతన కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బొమ్మూరులో సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించి విద్యార్థులు, యువతకు నూతన ఆవిష్కరణలకు అవకాశం కల్పించారు.

## వారం - వర్జ్యం

02-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి సా.6.55, పూర్వాషాఢ కార్తె
మృగశిర రా.8.05,
వర్జ్యం : రా.3.35-తె.5.00
దు.ఉ.8.51-ఉ.9.36,
2) మ.12.34-మ.1.19
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య పెట్టుబడులతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగినది. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం.

**వృషభం:** మీ మాట దురుసుతనం వల్ల మిత్రులు సైతం శత్రువులుగా మారే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి.

**మిథునం:** దైవానుగ్రహం వలన మీ ఊహా వాస్తవికతకు దూరం అవుతుంది. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**కర్కాటకం :** ముఖ్యమైన పత్రాలకు జత చేయవలసిన వాటిని మర్చిపోయే అవకాశం ఉంది. జాగ్రతలు పాటించండి.

**సింహం:** హితులు, శ్రేయోభిలాషులు, పెద్దలను కలుసుకుని చర్చలు సాగిస్తారు. సాంకేతిక విద్యావకాశాలు లాభిస్తాయి.

**కన్య:** సంతాన విద్యా విషయంలో కొంత అశాంతికి లోను అవుతారు. ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**తుల :** ముఖ్యమైన విషయ వ్యవహారములను వాయిదా వేయడం మంచిది. ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు.

**వృశ్చికం:** గృహ సంబంధమైన విషయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రత్తలు వహించండి.

**ధనుస్సు:** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సహనాన్ని, ఓర్పు వహించడం చెప్పదగిన సూచన. వస్త్ర లాభం.

**మకరం:** సన్నిహిత వర్గం నుండి ఆర్థిక సహాయ సహకారాలు నామమాత్రంగా అందుకుంటారు. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. పురాతన వస్తు సేకరణ చేస్తారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలంగాణ లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.జనవరి1:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌కు ఆయన సిఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం,జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ కాసేపు చర్చించినట్లు తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలి

### - తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్నారు. నూతన సంవత్సరం తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని తెలంగాణా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని ,వైకుంఠద్వారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సరం క్యాలండర్లు బహుకరించారు. అలాగే తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్‌బాబు కూడా వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఐసిసిసి కేంద్రాన్ని పరిశీలించి,భక్తుల కదలికలు, ఏఐ అమలు పరిశీలించారు.

## 15నుండి శ్రీవారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్రనుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ గురువారం నుండి పున:ప్రారంభంకానుంది. ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో 15వతేదీ కనుమపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవను గృహస్థభక్తులను అనుమతినిస్తారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం: న్యాయమూర్తులు



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం మూడవరోజు వైకుంఠద్వారంలో పలువురు న్యాయమూర్తులు దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్‌చందూర్కర్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వెంకటజ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ గోపాలకృష్ణరావు, జస్టిస్ శరత్‌చంద్ర చందూర్కర్‌లు నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభాన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 13.52కోట్ల లడ్డూలు విక్రయం

### - రికార్డు స్థాయిలో డిసెంబర్ 27న 5.13లక్షలు విక్రయాలు



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూలను భక్తులు ఈ ఏడాది 13.52కోట్ల లడ్డూలు కొనుగోలుచేశారు. లడ్డూల నాణ్యత రుచి పెరగడంతో భక్తులు సంతృప్తికరంగా స్వామివారి ప్రసాదాలను కొనుగోలుచేయడానికి సుముఖత చూపారు. గత డిసెంబర్ 27వతేదీ రికార్డుస్థాయిలో 5.13లక్షలు లడ్డూలు టిటిడి భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15కోట్ల లడ్డూలు విక్రయించగా 2025లో 13.52కోట్ల లడ్డూలు విక్రయించింది. 2024తో పోల్చితే 1.37కోట్ల లడ్డూలు అదనంగా విక్రయాలు జరిగాయి. గత దశాబ్ధకాలంలో లడ్డూలు డిసెంబర్‌లోనే అధికంగా విక్రయించడం విశేషం. రెండు షిఫ్టుల్లో 24గంటలూ కార్మికులు శ్రమిస్తూ నాణ్యత,రుచికరంగా తయారుచేయడమే ఈ విక్రయాలు నిదర్శనం, లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వెలిబుచ్చారు.

## నూతన సంవత్సరం సందడి

### - గోవిందనామస్మరణలతో మారుమోగిన తిరుమల



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలకడంతోబాటు ఇష్టదైవం దర్శనానికి వచ్చిన అశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత సామాన్యభక్తులు ఆలయం ముందుకు చేరి అక్కడ గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు నూతన సంవత్సరం ఆరంభ సమయానికి ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ లడ్డూలను, మిఠాయిలను పంచుకున్నారు. ఇష్టదైవం చెంత నూతన సంవత్సరం స్వాగతం ఆనందంగా ఉందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రూ.78లక్షలు విలువైన మందులు విరాళం



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** దాతల నుండి టిటిడి వైద్యశాలల్లోఅవసరమైన ఔషధాలను విరాళంగా అందించారు. నూతన ఆంగ్ల సంవత్సరాన గురువారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన త్రిశూల్ ఎంటర్‌ప్రైజెర్స్ సంస్థ అధినేతలు చక్రధర్, శివరంజని 78లక్షలు రూపాయలు విలువైన ఔషధాలను బోర్డు సభ్యుడు సదాశివరావుతో కలసి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. స్విమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ పాల్గొన్నారు.

## తిరుమలేశుని సన్నిధిలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,కాశ్మీర్ ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఆరంభం వేళ గురువారం వేకువజామున అనుచరులతో కలసి ఆయన తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అలాగే తమిళనాడు మంత్రి ఆర్.గాంధీ, కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

# తెలుగు భాష సంబరాలకు అంతా సిద్ధం

### రేపటి నుంచి గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

### -52 దేశాలకు చెందిన ప్రతినిధులు, తెలుగు సంఘాల ప్రతినిధుల రాక - 4న విచ్చేయనున్న మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ - 5న హాజరుకానున్న సీఎం చంద్రబాబు

ప్రపంచ తెలుగు మహాసభల లోగో

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి మూడు నుంచి ఐదవ తేదీ వరకు గుంటూరులో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, మహాసభల సమన్వయకర్త రామచంద్రరాజు తెలిపారు. నగరంలోని స్థానిక భారతీయ విద్యా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి రోజు ఉదయం తొమ్మిది గంటలకు అన్నమయ్య గళార్చనతో మహాసభలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ సభకు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పి.నరసింహ, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, జి.కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు హాజరు అవుతారని తెలిపారు. మూడవ తేదీ సాయంత్రం 'ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, పలువురు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు హాజరు కానున్నారు. నాల్గవ తేదీ ఉదయం జరిగే సభకు మారిషస్ దేశ అధ్యక్షులు ధరమ్‌బీర్ గోకుల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారని తెలిపారు. అదే రోజు సాయంకాలం తెలుగు వైభవ సభలో వివిధ రంగాలకు చెందిన కవులు, కళాకారులు, నృత్యకారులకు పురస్కారాలను ప్రదానోత్సవం చేయనున్నట్లు చెప్పారు. ఐదవ తేదీ 'ఆంధ్ర మేధ జయతే' సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ పి.అశోక్‌గజపతి రాజు హాజరు అవుతారని తెలిపారు. ఈ సభలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టల్ కవర్‌ను సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని చెప్పారు. ఐదవ తేదీ సాయంకాలం జరిగే మన తెలుగు భాష, అమృత భాష సభలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొననున్నారని చెప్పారు. తరువాత సమాపనోత్సవ సభ జరుగుతుందని, ఈ సభలో మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కవితా గోష్ఠులు, సాహితీ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గుంటూరు వేదికగా మూడు రోజుల భాషా సేవా సంబరం తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మురంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్‌లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది.

**అనురాగ సంగమం నామకరణం**

ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమం నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శన కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో తెలుగు భాషపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## వడ్డీకాసులవానికి రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం

### - రూ.1,300కోట్లు పైమాటే

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత సంపన్నవంతమైన దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం కూడా రికార్డు సృష్టిస్తోంది. ప్రతినెలా 110-120 కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయంతో 2025జనవరి నెలనుండి 2025 డిసెంబర్‌నెల వరకు వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి అత్యధిక సంపన్నవంతమైన దేవుడుగా విరాజిల్లుతున్నాడు. శ్రీవారి భక్తులు తమ కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయమే 1,300కోట్ల రూపాయలు పైమాటగానే నమోదైంది. సగటున ఒక్కోనెలలో హుండీ ఆదాయం 125 కోట్లురూపాయలు కూడా నమోదైంది. ఒక్కోరోజు ఐదుకోట్ల రూపాయలు కూడా హుండీకి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో 125కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 2021వ సంవత్సరంనుండి ప్రతినెలా వందకోట్ల రూపాయలుపైగానే కానుకల రూపంలో హుండీకి చేరుతుండటం ప్రత్యేకత. సామాన్యుడి నుండి సంపన్నులు వరకు దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం కలియుగవైకుంఠవాసుడు ఆ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా ప్రతిరోజూ 70వేలమంది వరకు దర్శించుకొంటున్నారు. ప్రతి నెలలో సరాసరి 22లక్షలమంది వరకు భక్తులు దర్శనాలు చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలుస్తున్నాయి. భక్తుల సంఖ్యకు రెట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. డిసెంబర్ నెలకు సంబంధించి 21.07లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా హుండీ కానుకలు 125.06కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. ఇక వెంకన్న లడ్డూ ప్రసాదాలు కూడా నెలవారీగా కోటివరకు లడ్డూలు విక్రయించగా ఏడాదిలో 13.52కోట్లు లడ్డూలు విక్రయించారు. భక్తుల కానుకల ద్వారానే హుండీకి గణనీయమైన ఆదాయం చేకూరడం విశేషం.

## మూడవరోజు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు గురూవారం ,జనవరి 1న భక్తుల సంఖ్య కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగురాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు తిరుమలకు చేరుకుని మహాలఘులో ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. వైకుంఠద్వారంలో తొలిరోజు ఏకాదశిన 30న మంగళవారం 67,053 ముంది భక్తులు, రెండవరోజు ద్వాదశిన 70,256మంది. మూడవరోజు గురువారం సాయంత్రం వరకు 37వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా చూశారు.

## అర్ధరాత్రి నుండి సాధారణ సర్వదర్శనం


**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పించేలా టిటిడి అధికారులు తొలిమూడురోజులు సఫలీకృతులయ్యారు. కాగా ఎటువంటి టోకెన్, టిక్కెట్ లేకపోయినా శుక్రవారం ఉదయంనుండి సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించేలా ముందుగానే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,విజిలెన్స్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. వైకుంఠమ్ 2లోనికి ఆక్టోపస్ భవనం వద్ద క్యూలైన్లనుండి భక్తులను అనుమతించేలా పూర్తిగా క్యూలైన్లు మార్చారు. భక్తులు ఈ వారంరోజులు ఔటర్‌రింగురోడ్డుకు చేరుకుంటే ఆయా ప్రాంతాలకు ఉచితంగా భక్తులను చేరవేస్తారు. భక్తులను ఎక్కడ నుండి అనుమతించాలి అనే విషయంపై క్యూలైన్లను గురువారం తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఆర్టీసి అధికారులు తనిఖీ చేశారు.

### 25న మినీబ్రహ్మోత్సవం - ఒకేరోజు ఏడువాహనాలపై మలయప్ప దర్శనం

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో ఈనెల 25వ తేదీ ఆదివారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘమాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలు వాహనాలపై విహరిస్తారు. 25వతేదీ ఆదివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం , అశ్వవాహనం, చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథసప్తమి వేడుకలను అంగరంగవైభవంగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.

## గురువుతో దెబ్బలు కొట్టించుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**అనంతపురం, జనవరి 1, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామం సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి స్వగ్రామం. నూతన సంవత్సర వేడుకలు వేడుకల్లో భాగంగా తమకు పదవ తరగతిలో పాఠాలు చెప్పిన గురువు హనుమంత రాయప్పకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రబృందం కాళ్లు కడిగి నమస్కారం చేసుకున్నారు. ఘనంగా గురువు హనుమంతరాయప్ప దంపతులను సత్కరించారు. తాము చదువుకున్న సమయంలో టీచర్ దెబ్బలను గుర్తు చేసుకుంటూ గురువు హనుమంతరాయప్పతో బెత్తంతో మాజీమంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రులు కోట్టించుకున్న సంఘటన ఆసక్తికరంగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన సంఘటనను గ్రామస్తులు ఆనందంతో ఆస్వాదించారు.



గురువుతో దెబ్బలు కొట్టించుకుంటున్న రఘువీరారెడ్డి

BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

నన్ను స్కాన్ చేయండి

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-02-26) అనకపల్లి - భార్గవి ప్లాజా; PCZ7GOL14156163, 14172399, 14176173, 14171625, 14174683, 14181167, 14207847, 14205206. అనంతపూర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PNB9GOL14201361, 14196051. అనంతపూర్ - సుభాష్ రోడ్; PJU7SGL14205918, 14227733, 14218689, 14227906, 14230496, 14249245, 14246320. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PGH2SGL14945301, 14937082. భీమవరం - ప్రకాష్ చౌక్; P556GOL15001376, 14992277. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PEL5GOL15043416. చిలకలూరిపేట్ - ఎన్ఆర్‌టీ సెంటర్; PEJ6SGL15072223, 15067820. చీరాల - సంత బజార్; PBX6GOL15064217, 15070679, 15068383, 15070461, 15071506, 15069428. చిత్తూర్ - డి ఐ రోడ్; PJ34GOL15073198, 15065435, 15064251. (11-02-26) గుడివాడ - బిజిఎల్; PCW9SGL15152474, 15147029. గూడూర్; PI52SGL15157844. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; P79FGOL15146767, 15147320, 15142038, 15158197, 15142032, 15154044, 15155685. గుంటూర్ - కొత్తపేట; PB91SGL15142491. గుంటూర్ - వినుకొండ; P5E4GOL15142940. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PCT2GOL15169556, 15175299, 15177518, 15167951. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PC25GOL15251137, 15248648, 15244396. కడప - ఎన్‌టీఆర్ సర్కిల్; PCP6GOL15274353, 15270738, 15279928, 15265105, 15265981. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PEJ1SGL15266700, 15271909. (12-02-26): కాసీబుగ్గ - కేటీ రోడ్; P78KGOL15268495. కర్నూల్ - గాంధీ నగర్; PAE8PFI15329158, 15331855. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P03WGOL15330494, 15330426, 15325389, 15324116, 15328590. నందిగామ - మైన్ రోడ్; P32GGOL15372601, 15372620, 15375536, 15370221. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PGP2GOL15377405, 15376573, 15379231, 15378922. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; P33JGOL15382016, 15383033, 15372808, 15371396, 15375312. నర్సీపట్నం - మైన్ రోడ్; PXB6GOL15377711, 15383172. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P78KGOL15404091, 15403375, 15408974. నెల్లూర్ - నవాబ్‌పేట్; PBY6SGL15418055, 15410492. (13-02-26) నెల్లూర్ - వేదయపాలెం; P20IGOL15402708, 15403656. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P78KGOL15412274. పీలేరు - కడప రోడ్; PGC8SGL15428188, 15430049. పొన్నూర్ - బస్ స్టాండ్; P86QSGL15439323, 15426631, 15429333, 15438664. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PTB9PFI15430531, 15436553, 15429514, 15437668, 15439989. రాజమండ్రి - దేవీ చౌక్; PB91SGL15429247. రాయచోటి - బంగ్లో రోడ్; PC25GOL15464358, 15458728, 15456666, 15458420, 15452905, 15460761, 15453773. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; P76QGOL15507108, 15499829, 15500980, 15506159. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PCW1SGL15497329, 15505957, 15509418. (16-02-26) శృంగవరపు - కోట; PNT7GOL15510885, 15499254, 15498531. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PMB4SGL15503676, 15499244, 15499133. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P79QGOL15528444. తణుకు - వెలుపురు రోడ్; PCY1GOL15524197. తెనాలి - గాంధీ చౌక్; PG91GOL15529241. తిరుపతి - బైరాగి పట్టెడ; PEI4SGL15523745, 15530358. తిరుపతి - బీజీఎల్; PAT9PFI15526039, 15518152, 15520084, 15529369, 15523437. తిరుపతి - కొర్లగుంట; PLJ3SGL15531024. (17-02-26) తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNX4GOL15524353, 15528181. తుని - సినిమా రోడ్; PGJ2GOL15526726, 15528505, 15523972, 15525690. విజయవాడ - అజిత్ సింహ్ నగర్; PG61GOL15553363, 15559128, 15548874. విజయవాడ - భవానిపురం; PBW4SGL15558425, 15560271, 15547063, 15549049. విజయవాడ - చిట్టి నగర్; P66QGOL15548024, 15555127. విజయవాడ - ఏలూరు రోడ్; PF45GOL15560809, 15554689. విజయవాడ - గురునానక్ కాలోనీ; P19XSGL15554328, 15554562. విజయవాడ - ఇబ్రాహింపట్నం; P21DSGL15548199, 15554454, 15551793. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PU41SGL15556850, 15552664, 15556592, 15561525. (18-02-26) విజయవాడ - రామవరపాడు; PES9PRN15556485, 15548278. విజయవాడ - సత్యనారాయణపురం; PNW9GOL15553609, 15548490, 15547973, 15552725, 15554598, 15564218. వైజాగ్ - బీజీఎల్; PEQ3GOL15557655, 15559618, 15555760. వైజాగ్ - ద్వారకానగర్; P5S4GOL15547498, 15550268, 15552526, 15556114, 15554004. వైజాగ్ - గోపాలపట్నం; PSB5GOL15560747, 15554663, 15552135, 15550454, 15562285, 15553927, 15549233, 15552044, 15556483, 15556090, 15551022. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PJV3GOL15546340. వైజాగ్ - కంచర పాలెం; P5V2GOL15562436, 15558154, 15549213, 15547828. వైజాగ్ - కూర్మన్నపాలెం; P03WGOL15564321, 15562771, 15556643. వైజాగ్ - ఎంవీపీ కాలోనీ; PCR4SGL15560999. (19-02-26) వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PCY1GOL15557501, 15557328, 15551513, 15556576. వైజాగ్ - కొత్త గాజువాక; P10IGOL15555950, 15562331, 15553343. వైజాగ్ - పాత గాజువాక; PNB4GOL15559586, 15557674. వైజాగ్ - పెద్దవాల్తైర్; P30GGOL15547347, 15559492, 15549952, 15554927, 15549564. వైజాగ్ - పెందుర్తి; PCS3GOL15555128, 15549607, 15563298, 15550480. వైజాగ్ - రవీంద్ర నగర్; PCS3GOL15558653, 15551787, 15552715, 15559940, 15555283, 15554817, 15554873, 15563518, 15552550, 15558003. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PCS9GOL15561729, 15554621, 15558527, 15547256. విజయనగరం - ఎంజీ రోడ్; PSB5GOL15555091, 15553910.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం, విద్యకు అలంకారం నీతి, ధనానికి అలంకారం దానం, అన్ని గుణాలకీ అలంకారం మంచి శీలం.

-అబ్రహం లింకన్

# ఆర్భాటాలే.. ఆచరణేది?


మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, ఆవశ్యత గురించి పాలకపెద్దలు పదేపదేచెప్తుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపం అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోయాయి. కలిసిపోతున్నాయి. దాదాపు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతి, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీసు, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రభావం తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు చేతల్లో ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశగా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలుగక తప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు చేస్తున్నది కాదు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే విషయం వాస్తవం కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొదని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమనిఅనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన దాదాపు అదృశ్యమైపోతుందనే చెప్పొచ్చు. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయని చెప్పొచ్చు. ఇంగ్లీషులో చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత హిందీతో పోటీపడిన తెలుగు దేశంలోనే ప్రత్యేక స్థానమని చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లోసంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగేఉంది. కానీ ఎన్నోదేశాలు మాతృభాషలోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆ తర్వాత అవసరాన్ని బట్టి ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషనుకాపాడుకుంటున్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్ మలేషియా, తదితర దేశాల్లో విద్యాబోధన పాఠశాలస్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. టాంజేనియా, జింబాబ్వే, తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషలోనే అందిస్తున్నాయి. ఇకరష్యా, ఫ్రాన్స్, చైనా, తదితర దేశాధ్యక్షులు, నేతలు ఆంగ్లభాషలో సరైనపరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తమ భావాలను స్పష్టంగా తెలుగులో చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం నామోషిగా భావించే రోజులు దాపురించాయి. అధికారికంగా వెలువడే ఉత్తర ప్రత్యుత్తరాలు తొంభైశాతం వరకు ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అలాని తెలుగుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. కానీ దశాబ్దాలు దాటిపోయినా అవినీటికీ అమలుకు నోచుకోవడం లేదు. అధికార భాషా సంఘాలను ఏర్పాటు చేశారు. ఏదో నామమాత్రపు అధికారాలే తప్ప అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలు నేటి వరకు ఇవ్వలేదు. గతంలో పనిచేసిన అధికార సంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు తెలుగును అమలు చేస్తున్నారు? చేయకపోతే ఎందుకుచేయలేదంటూ సమీక్షలు, సమావేశాలుపెట్టి సంబంధిత అధికారులను ప్రశ్నించడమేకాదు లిఖితపూర్వకంగా నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ప్రాథమిక తరగతి నుంచేప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషును ప్రవేశపెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన సుమతీ, వేమన, దాశరథి లాంటి శతకాలు కనుమరగైపోతున్నాయి. క్రమేణ తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదనను అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల సామాన్యులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. చార్జ్‌షీట్‌ను పకడ్బందీగా తయారు చేసి దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే విషయం బయటపడింది. ఒక్క పోలీసు శాఖలోనే కాదు మిగిలిన ప్రభుత్వ విభాగాల్లో కూడా ఇంగ్లీషులోనే ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం వల్ల సామాన్యులకు అర్థం చేసుకోవడం కష్టమైపోతున్నది. తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు ద్రోహం జరగడం ఏమాత్రం సమంజసం కాదు.

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

అణుకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

# ప్రజావాక్కు



## తవ్వకాలను ఆపివేయాలి

భారతదేశ పర్యావరణ సమతుల్యతలో ఆరావళి పర్వత శ్రేణుల పాత్ర అత్యంతకీలకం. ఈనేపథ్యంలో గౌరవనీయ అత్యున్నత న్యాయస్థానం ఇటీవల తీసుకున్న నిర్ణయం పర్యావరణ పరిరక్షణ దిశగా ఒకఆశాజనక ముందడుగుగా నిలిచింది. నవంబర్ ఇరవైనాటి పాత ఉత్తర్వులను నిలిపివేసి, ఈఅంశాన్ని స్వయంగా పునఃసమీక్షించాలని న్యాయస్థానం నిర్ణయించడం ఉత్తర భారత పర్యావరణ భద్రతకు ఎంతో అవసరమైన చర్య. ఆరావళి పర్వతాల నిర్వచనం, ఎత్తు ఆధారిత వర్గీకరణ, పర్యావరణ కొనసాగింపు వంటి అంశాలను శాస్త్రీయంగా పరిశీలించేందుకు ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం. న్యాయస్థానం పునరాలోచనచేపట్టిన తరుణంలో, ఆరావళి ప్రాంతానికి సంబంధించిన ప్రకటనలు, సర్వేలు, గనుల తవ్వకాలను తుది తీర్పు వచ్చేవరకు నిలిపివేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సిఎన్జి స్టేషన్ల సంఖ్యను పెంచాలి

నేటి ఆధునిక కాలంలో సిఎన్జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. వివిధ కార్ల కంపెనీలు సిఎన్జివాహనాలను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతోపాటు అనేకమంది సిఎన్జి కార్ల కొనుగోలు మీద మక్కువ చూపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్‌తో పోలిస్తే ధర తక్కువగా వుంది. మైలేజీ రావడం జరుగుతుంది. కార్ల సంఖ్యకు అనుగుణంగా సిఎన్జి స్టేషన్లసంఖ్య తక్కువగా ఉండడంతో కార్లవాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఆయా పెట్రోల్‌కంపెనీ యాజమాన్యాలు స్పందించి కార్ల వాహన దారుల అవసరార్థం సిఎన్జి స్టేషన్ల సంఖ్య పెంచాలి.

- కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది. ప్రధానంగా, 2013భూసేకరణ చట్టంప్రకారం, భూమి ని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు. అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షి ంచి, రైతు ఉత్పత్తులకు అనుకూల మైనవిధంగా మార్చాలి. రైతుకు వాస్తవ లాభం చేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

## న్యాయం,అన్యాయం అంతా అన్వయంలోనే

ఢిల్లీ హైకోర్టు తనతీర్పులో ఒకచట్టంలోని సెక్షన్ని అన్వయించే విధానంవల్ల సహజ న్యాయాన్ని సందిగ్ధతలోకినెట్టింది. అయితే సుప్రీం కోర్టు దాన్ని సరిదిద్ది న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకాన్ని నిలబెట్టింది. 2017లో ఉత్తరప్రదేశ్, ఉన్నావ్‌లో ఒక మైనర్ బాలికపై అప్పటి శాసన సభ్యుడు, సెంగార్ అత్యాచారం చేశాడు. అంతేగాక ఆ బాలిక తండ్రిని హత్య చేయించాడు. కుటుంబ సభ్యులపైదాడి, బెదిరింపులు కొనసాగాయి. అయినా ఆ బాలిక తట్టుకుని, ధైర్యంగా నిలబడి న్యాయ పోరాటం చేస్తూ వస్తోంది. సుప్రీం కోర్టు ఆ రాష్ట్రంలో అయితే ముద్దాయి ప్రభావితం చేస్తాడన్న ఉద్దేశ్యంతో కేసుని ఢిల్లీ పరిధిలోకి మార్చింది. బాలికపై అత్యాచారం, ఆమె తండ్రి హత్య. ఈ రెండు కేసుల్లో నేర నిరూపణ జరిగి ట్రయిల్ కోర్టు తీర్పు మేరకు జైలుశిక్షలో ఉన్నాడు. ముద్దాయి హై కోర్టు కి అప్పీల్ చేయగా ఆ కోర్టు యావజ్జీవ శిక్ష ను తగ్గిస్తూ, బెయిల్ మంజూరు చేసింది. అలా చెయ్యడానికి చెప్పిన ప్రాతిపదిక ఏమంటే క్రింది కోర్టు విధించిన సెక్షన్ ప్రకారం ఆయన పబ్లిక్ సర్వెంట్ అయి ఉండాలని. కానీ చట్టంలో ఎమ్మెల్యే ఆ కేటగిరీ కిందికి వస్తున్నట్లు స్పష్టంగా లేదని. అక్కడ హీనమైన నేరం జరిగింది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## బంగ్లా పరిణామాలు

బంగ్లాలోపరిణామాలుదుఃఖంనుకలిగిస్తున్నాయి. మైత్రి బంధాలు వెల్లి విరియాల్సిన చోటఅపనమ్మకాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పుడు కలిదా జియా మరణంతో ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయి అనేది కాలమే నిర్ణయిస్తుంది. కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం కల్పించడం మూలంగా భారత్ ఒక అపప్రదనుమూటకట్టుకోవాల్సి వస్తుంది. అసలు బంగ్లాకుఏ మాత్రం చారిత్రక స్పృహ ఉన్నా భారత్‌ను నిందించకూడదు.

-భారత అవినాష్, జనగామ

## సర్పంచుల బాధ్యతలు

గ్రామ ప్రజలకు సంబంధించిన భూమి వివరాలు. భూమి విస్తీర్ణం. సర్వే నెంబర్లు, రెవిన్యూరికార్డులు, ఇండ్లస్థలాలు, వ్యవసాయ భూములు, ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కోసం ఏర్పాటు చేసిన కాలనీలు వాటి వివరాలు వంటి విషయాలను వివాదాలనుపరిష్కరించడానికి ప్రభుత్వంతప్పనిసరిగా గ్రామ సర్పంచ్‌కీ కొన్ని అధికారాలు, హక్కులు కల్పించాలి. గ్రామాలలో భూవివాదాలు, అక్రమ నిర్మాణాలు, ఎక్కువగా అవుతున్నాయి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గ్రామ రాజకీయాల్లో బీసీల దూకుడు!

**నేటి రాజకీయాల్లో డేటా శక్తి, మీడియా శక్తి అత్యంత కీలకమైంది. బీసీల జనాభా, విద్యా శాతం, గ్రామస్థాయిలో ప్రాతినిధ్యంపై సమగ్ర డాక్యుమెంట్లు, ఇన్ఫోగ్రాఫిక్స్, చిన్న వీడియోలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. యువత బిసి ఉద్యమాన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ముందుకు తీసుకెళ్తున్నారు. డేటా సేకరణ, చట్టపరమైన ముసాయిదాలు ప్రజా ఉద్యమ పర్వం, జాతీయ మద్దతు విస్తరణ, అమలు, స్థిరీకరణ, స్థానిక సంస్థల్లో బీసీ ప్రాతినిధ్యం బలపరచడం. ఈ మూడు సంవత్సరాలు బీసీ సామాజిక పునర్నిర్మాణానికి కీలకంగా మారబోతున్నాయి. తెలంగాణలో బీసీల 42శాతం రిజర్వేషన్ డిమాండ్ రాజ్యాంగ హక్కుల పోరాటం మాత్రమే కాదు అది తరతరాలుగా అణగారిన వర్గాల సామాజిక స్వాభిమాన యాత్ర. గ్రామంలోని బిసి ఓటు గ్రామంలోని బిసి నాయకత్వం, గ్రామంలోని బిసి ఐక్యత ఈ మూడుశక్తులు కలిసినాయి. ఈ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రిజర్వేషన్ ఉద్యమం విజయవంతం అవుతుంది. బీసీల ప్రాతినిధ్యం పెరగడం అంటే సామాజిక న్యాయం బలపడటం.**

డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు

తెలంగాణలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని ఇచ్చాయి. ఇవి కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత అంశాలపై ప్రజలు ఇచ్చిన తీర్పు. ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న పోరాటం 42శాతం బీసీ రిజర్వేషన్ విధానం ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చాటిచెప్పాయి. రిజర్వేషన్ అంటే అవకాశాల పరిమితి అన్న అపోహను ఈ ఎన్నికలు పూర్తిగా ఖండించాయి. బీసీలకు రిజర్వ్‌చేస్తామన్న పార్టీపరంగా చేసిన సీట్లు 42శాతమే అయినప్పటికీ, జనరల్ సీట్లలో బీసీ అభ్యర్థులు సుమారు 56శాతం సీట్లు గెలుచుకోవడం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన పరిణామం. ఇది బీసీలు ఇకపై కేవలం రిజర్వ్ సీట్లకే పరిమితం కాదన్న స్పష్టమైన సంకేతం. మొత్తం 12,707 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగగా, బీసీ రిజర్వేషన్ ద్వారా 2,275 సీట్లు, జనరల్ కేటగిరీ 5,190 సీట్లలో 2,738 సీట్లు బీసీ అభ్యర్థులే గెలుచుకున్నారు. మొత్తంగా 5,013 బీసీ సర్పంచులు ఎన్నికై, రాష్ట్రవ్యాప్తంగా 45.25 శాతం నమోదు చేశారు. జిల్లాలవారీగా చూస్తే బీసీల రాజకీయ బలం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. పెద్దపల్లి జిల్లాలో 63శాతంతో బీసీల విజయం అత్యధికంగా నమోదైంది. మొత్తం 18 జిల్లాల్లో బీసీల గెలుపు 50శాతం మించింది. ఇది గ్రామీణ రాజకీయాల్లో బీసీలు కేంద్ర శక్తిగా ఎదిగిన దానికి నిదర్శనం. ఈ ఫలితాలు ఓటర్ల తీర్పులో వచ్చిన మార్పును కూడా సూచిస్తున్నాయి. ఓటర్లు ఇక కేవలం కుల గుర్తింపులకే పరిమితం కావడం లేదు. పని తీరు, అనుభవం, ప్రజలతో అనుబంధం ఆధారంగా తీర్పు ఇస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య పరిపక్వతకు ఆరోగ్యకరమైన సూచన. రిజర్వేషన్‌వల్ల ప్రతిభ తగ్గుతుంది అన్న వాదనకు ఈ ఎన్నికలు గట్టి సమాధానం ఇచ్చాయి. రిజర్వేషన్ = అవకాశం, అవకాశం = అనుభవం, అనుభవం = పోటీ సామర్థ్యం ఈ సహజ క్రమమే బీసీలను జనరల్ రాజకీయ పోటీలో ముందుకు నడిపించింది. మొత్తంగా చెప్పాలంటే, తెలంగాణ పంచాయతీ ఎన్నికలు ఒక విషయాన్ని స్పష్టంగా నిరూపించాయి. బీసీ రిజర్వేషన్ సమాజాన్ని విభజించలేదు, రాజకీయాలను మరింత సమగ్రంగా మార్చింది. గ్రామ పాలనలో బీసీలు ఇక అనివార్య రాజకీయ శక్తిగా మారారని ఈ ఎన్నికలు చాటిచెప్పాయి. సామాజిక న్యాయం కోసం పునరుద్ధరింస్తున్న బీసీ ఉద్యమం గ్రామాల నుండి రాష్ట్రానికి పునర్నిర్మిస్తున్న సామాజిక న్యాయ పోరాటం ఇది. తెలంగాణలో బీసీ వర్గాలు 42శాతం రిజర్వేషన్ల కోసం కొత్త స్థాయిలో ఉద్యమం మొదలుపెట్టాయి. జనాభా నిష్పత్తి, ఆర్థిక వెనుకబాటు, విద్యాలోపాలు, రాజకీయ ప్రాతినిధ్యం ఇవన్నీ




కలిసి ఈ డిమాండ్‌కు బలమైన ఆధారాలుగా నిలుస్తున్నాయి. ఈ డిమాండ్ ఇప్పుడు కేవలం రాజకీయ నినాదం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాఉద్యమం రూపం దాల్చుతోంది. బీసీ రిజర్వేషన్లకు శాశ్వత రక్షణ కల్పించాలంటే, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుని 9వ షెడ్యూల్‌లో చేర్చడం తప్పనిసరి. ఇది కోర్టుల జోక్యాన్ని తగ్గించి, రిజర్వేషన్లను శాశ్వతంగా నిలబెడుతుంది. ఈ దిశగా బీసీ కమిషన్ బలోపేతం, నిర్వహణ, డేటా ఆధారిత సమగ్ర నివేదికలు అవసరం. తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ఈ ఉద్యమానికి అపూర్వ అవకాశంగా కనిపిస్తున్నాయి. గ్రామ స్థాయి బిసి నాయకత్వం బలపడితే స్థానిక పాలనలో బీసీల నిర్ణయాధికారం పెరుగుతుంది, అనే దానికి ఊపు ఇచ్చింది. జిల్లా-మండల స్థాయిలో బిసి ప్రభావం పెరుగుతుంది, 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమానికి నేలస్థాయి బలం ఏర్పడుతుంది అనే దానికి నిదర్శనం. గ్రామం మారితేనే రాష్ట్రం మారుతుంది" అనే మాట ఈ సందర్భంలో మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. 42శాతంబీసీ రిజర్వేషన్ల డిమాండ్‌ను అమలు చేయాలంటే తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినా, పార్లమెంటులో అన్ని పార్టీల మద్దతు కావాలి. జాతీయ స్థాయి బిసి సంఘాలలోడిమాండ్ ఒక పార్టీది కాదు. ఇది రాష్ట్ర ప్రజా డిమాండ్‌గా మారాలి. కులసంఘాల ఐక్యతే ఈ పోరాటానికి శక్తి, తొలిసారి బీసీలలో వందలాది కులాలు ఒకే వేదికపైకి వస్తున్నాయి. బీసీ జేఏసీ, విద్యార్థి సంఘాలు, ఉద్యోగి సంఘాలు, మహిళా సంఘాలు కలిసి రాష్ట్రవ్యాప్తంగా యాత్రలు, అవగాహన సదస్సులు, శాంతియుత ధర్నాలు నిర్వహిస్తున్నాయి. ప్రతి గ్రామం ఒక బీసీ హక్కుల కేంద్రంగా మారాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. నేటి రాజకీయాల్లో డేటా శక్తి, మీడియా శక్తి అత్యంత కీలకమైంది. బీసీల జనాభా, విద్యా శాతం, గ్రామస్థాయి ప్రాతినిధ్యంపై సమగ్ర డాక్యుమెంట్లు, ఇన్ఫోగ్రాఫిక్స్, చిన్న వీడియోలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. యువత బిసి ఉద్యమాన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ముందుకు తీసుకెళ్తున్నారు. డేటా సేకరణ, చట్టపరమైన ముసాయిదాలు ప్రజా ఉద్యమ పర్వం, జాతీయ మద్దతు విస్తరణ, అమలు, స్థిరీకరణ, స్థానిక సంస్థల్లో బీసీ ప్రాతినిధ్యం బలపరచడం. ఈ మూడు సంవత్సరాలు బీసీ సామాజిక పునర్నిర్మాణానికి కీలకంగా మారబోతున్నాయి. తెలంగాణలో బీసీల 42శాతం రిజర్వేషన్ డిమాండ్ రాజ్యాంగ హక్కుల పోరాటంమాత్రమే కాదు అది తరతరాలుగా అణగారిన వర్గాల సామాజిక స్వాభిమాన యాత్ర. గ్రామంలోని బిసి ఓటు గ్రామంలోని బిసి నాయకత్వం, గ్రామంలోని బిసి ఐక్యత ఈ మూడుశక్తులు కలిసినాయి. ఈ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రిజర్వేషన్ ఉద్యమం విజయవంతం అవుతుంది. బీసీల ప్రాతినిధ్యం పెరగడం అంటే సామాజిక న్యాయం బలపడటం. •

# ఎఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతామా?

తిప్పర్తి శ్రీనివాస్

కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తున్న సాంకేతిక విప్లవంగా నిలుస్తోంది. ఒకప్పుడు సినిమాలు, కథల్లో మాత్రమే చూసిన యంత్ర మేధస్సు నేడు మన దైనందిన జీవితంలో భాగమైపోయింది. మొబైల్ ఫోన్‌లో వాయిస్ అసిస్టెంట్ నుంచి బ్యాంకింగ్, వైద్యం, విద్య, పరిశ్రమల వరకూ ఎఐ వినియోగం విస్తరిస్తోంది. అయితే ఈ వేగవంతమైన మార్పులతో పాటు సమాజంలో ఒక కీలకమైన ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎఐ వల్ల ఉద్యోగాలు పోతాయా? లేక కొత్త ఉద్యోగాలు పుడతాయా? అనే సందేహం సామాన్యుల నుంచి నిపుణుల వరకూ అందరినీ ఆలోచింపజేస్తోంది. ఎఐ ప్రవేశంతో కొన్ని ఉద్యోగాలు ప్రమాదంలో పడటం అనివార్యమనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. ముఖ్యంగా పునరావృతంగా జరిగే పనులు, నిర్దిష్ట విధానంలో చేయాల్సిన ఉద్యోగాలను ఎఐ సులభంగా భర్తీ చేయగలుగుతోంది. ఉదాహరణకు డేటాఎంట్రీ, కాల్ సెంటర్లలో సాధారణ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, ఫ్యాక్టరీల్లో యంత్రాల ఆపరేషన్, బ్యాంకుల్లో కొన్ని లావాదేవీలు వంటి పనులు ఇప్పటికే ఆటోమేషన్‌కు లోనవుతున్నాయి. ఒకప్పుడు వందల మంది చేసే పనిని ఇప్పుడు కొద్దిమంది పర్యవేక్షణతో యంత్రాలు చేస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలు తగ్గుతున్నాయనే భావన సహజంగానే కలుగుతోంది. అయితే ఇది ఎఐ కథలో ఒకే ఒక వైపు మాత్రమే. చరిత్రను పరిశీలిస్తే ప్రతి సాంకేతిక విప్లవం ప్రారంభంలో ఇలాంటి భయాలను రేకెత్తించింది. పరిశ్రమల విప్లవ కాలంలో యంత్రాలు వచ్చినప్పుడు కూడా మనుషుల పనులు పోతాయి అనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కానీ కాలక్రమేణా కొత్త పరిశ్రమలు, కొత్త నైపుణ్యాలు, కొత్త ఉద్యోగాలు పుట్టుకొచ్చాయి. అదే విధంగా ఎఐ కూడా కొన్ని ఉద్యోగాలను తగ్గించినా, అంతకన్నా ఎక్కువగా కొత్త అవకాశాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంది. ఎఐ వల్ల పుట్టుకొస్తున్న కొత్త ఉద్యోగాలను గమనిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. డేటా సైంటిస్టులు, మెషీన్ లెర్నింగ్ ఇంజినీర్లు, ఎఐ ట్రైనర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, క్లౌడ్ కంప్యూటింగ్ నిపుణులు వంటి ఉద్యోగాలు గత దశాబ్దం క్రితం పెద్దగా లేవు. నేడు ఇవి అత్యంత డిమాండ్ ఉన్న వృత్తులుగా మారాయి. అంతేకాదు, ఎఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటిని పర్యవేక్షించడం, నైతికంగా ఉపయోగిస్తున్నామా లేదా అన్నదాన్ని చూసే ఎఐ ఎథిక్స్ నిపుణుల అవసరం కూడా పెరుగుతోంది. ఇక్కడ ఒక




ముఖ్యమైన అంశం మనం గమనించాలి. ఎఐ మనుషులను పూర్తిగా భర్తీ చేయడం కన్నా, మనుషులకు సహాయకుడిగా పనిచేసే అవకాశమే ఎక్కువ. వైద్య రంగాన్ని తీసుకుంటే, ఎఐ స్కాన్లు విశ్లేషించి వ్యాధులను త్వరగా గుర్తించడంలో సహాయపడుతోంది. కానీ తుది నిర్ణయం, రోగితో మానవీయంగా మాట్లాడి చికిత్స ఇవ్వడం మాత్రం డాక్టర్‌దే. విద్య రంగంలో ఎఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు విద్యార్థుల స్థాయిని అంచనా వేసి వ్యక్తిగతంగా పాఠాలు సూచిస్తున్నాయి. అయినా ఉపాధ్యాయుడి పాత్ర పూర్తిగా తగ్గిపోలేదు. మార్పు చెందింది, కానీ అవసరం తగ్గలేదు. భారతదేశం వంటి యువ జనాభా ఎక్కువగా ఉన్న దేశానికి ఎఐ ఒక పెద్ద సవాల్‌తో పాటు గొప్ప అవకాశంగా కూడానిలుస్తోంది. సరైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కానీ అదే సమయంలో కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. అందుకే ఇప్పుడు అవసరమైంది రిస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్. అంటే ఉన్న ఉద్యోగాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం, మారుతున్న అవసరాలకు తగినట్లుగా మనల్ని మనం మార్చుకోవడం. ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాలి. పాఠశాలస్థాయి నుంచే డిజిటల్ లిటరసీ, కోడింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు నేర్పించాలి. కళాశాలల్లో కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలి. పరిశ్రమలు కూడా ఉద్యోగులకు నిరంతర శిక్షణ అందిస్తూ మార్పులకు సిద్ధం చేయాలి. అప్పుడే ఎఐ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, లాభాన్ని పెంచుకోవచ్చు. ఎఐతో మరో కీలకమైన చర్చ నైతికతకు సంబంధించినది. యంత్రాలు తీసుకునే నిర్ణయాల్లో మానవ విలువలు, సమానత్వం, న్యాయం ప్రతిబింబించాలా? ఉద్యోగ నియామకాలు, లోన్లు, భద్రత వంటి విషయాల్లో ఎఐ తప్పులు చేస్తే బాధ్యత ఎవరిది? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకడం కూడా భవిష్యత్ ఉద్యోగాల్లో భాగం కానుంది. అంటే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత కలిగిన ఆలోచన అవసరం అవుతుంది. ఎఐ వల్ల ఉద్యోగాలు పూర్తిగా నశించిపోతాయనే భయం అతిశయోక్తి. కొన్ని సంప్రదాయ ఉద్యోగాలు తగ్గినా, కొత్త రంగాలు, కొత్త వృత్తులు తప్పకుండా పుడతాయి. మార్పును అడ్డుకోవడం సాధ్యం కాదు, కానీ దానికి సిద్ధమవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. భయంతో వెనక్కి తగ్గడం కాకుండా, జ్ఞానంతో ముందుకు సాగితే ఎఐ మన శత్రువు కాదు మన సహచరుడిగా మారుతుంది. రేపటి ఉద్యోగ ప్రపంచంలో విజయం సాధించేది యంత్రాలతో పోటీ పడే వారు కాదు, యంత్రాలతో కలిసి పనిచేసే వారు అనే నిజాన్ని గ్రహించినప్పుడే భవిష్యత్ భద్రమవుతుంది. •

# బస్సుల్లో సౌకర్యం కంటే భద్రతే ముఖ్యం!

జి.సత్యనారాయణరాజు

ఈ మధ్య తరచూ స్లీపర్ బస్సు ప్రమాదాల గురించి చదువుతున్నాం. ఈ ప్రయాణం సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇటీవల పెరుగుతున్న ప్రమాదాల కారణంగా భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. స్లీపర్ బస్‌లు అగ్ని ప్రమాదాలకు గురికావడం, అందులోని ప్రయాణికులు మంటలకు ఆహుతై పదుల సంఖ్యలో చనిపోవడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన స్లీపర్ బస్ ప్రమాదంలో 20మందికి పైగా చనిపోవడం అందరినీ కలచివేసింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 20మందికి పైగా సజీవ దహనమయ్యారు. హైవేపై బస్సు వేగంగా వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న ఓ కంటైనర్ లారీ.. అకస్మాత్తుగా డివైడర్‌ను దాటుకొని వచ్చి బస్సును ఢీకొట్టింది. సరిగ్గా బస్సు డీజిల్ ట్యాంక్ వద్ద ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్లీపర్ బస్సులో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకునేలోపే, మంటల్లో కాలి బూడిదయ్యారు. స్లీపర్ బస్సులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ అగ్నిప్రమాదాలు, ప్రమాదాల సమయంలో భద్రతపై ఆందోళనలు ఉన్నాయి. ఎందుకంటే ఎగువ బెర్తలలో ఉన్న వారు త్వరగా బయటపడటం కష్టం. కొన్నిబస్సులలోసరైన అత్యవసర నిష్క్రమణలు, వెంటిలేషన్ ఉండవు. చైనావంటి దేశాలు వీటిని నిషేధించాయి. కాబట్టి పేరున్న ఆపరేటర్లను ఎంచుకోవడం భద్రతా లక్షణాలను తనిఖీ చేయడం బస్సు రోడ్డుమీద వేగంగా వెళుతున్నప్పుడు రోడ్డుపై ఏవైనా వాహనాలు ఆగిఉంటే వాటిని ఢీకొనడం ద్వారా నిప్పు అంటుకున్నప్పుడు, మూసి ఉన్న బస్సులలో పొగ వేగంగా వ్యాపిస్తుంది. నిద్రలో ఉన్న ప్రయాణికులను మేల్కొలపడంకష్టం. ప్రమాదాలు జరిగినప్పుడు, పొడవైన బెర్తలు ప్రయాణీకులకు సురక్షితం కాకపోవచ్చు, ఎందుకంటే ఇది గాయాలకు దారితీయవచ్చు. అధిక లోడింగ్ వల్ల భద్రత మరింత తగ్గుతుంది. సరైన ఫ్యాక్టరీబిల్ట్ మోడళ్లు లేకపోవడం సమస్యగా మారుతోంది. చైనా, బంగ్లాదేశ్ వంటివి స్లీపర్ బస్సులను భద్రతా కారణాల వల్ల నిషేధించాయి. స్లీపర్ బస్సులు సౌకర్యవంతమైనవే కానీ భద్రతాపరంగా సరైనవి కావు. వాటి భద్రత చాలావరకు బస్సు నాణ్యత, ఆపరేటర్ నిబంధనలు అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతపై ఆధారపడి ఉంటుంది. స్లీపర్ బస్సులలో సీట్లకు బదులుగా వాలు పడకలు అమర్చబడి ఉంటాయి. సాధారణ పరిస్థితులలో ప్రయాణానికి సురక్షితంగా ఉంటాయి. చాలా సందర్భాల్లో భద్రతా సమస్యలకు అవే కారణం అవుతాయి. ఒకవేళ స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురైతే బస్సులో ఉండే లాంగిట్యూడినల్ బెర్త్ డిజైన్, తలపై బలంగా తగిలి పెద్ద గాయాలకుకారణం అవుతుంది. వెన్నెముక సంబంధ గాయాలవుతాయి. రాత్రి పూట జర్నీ కారణంగా డ్రైవర్ అలసటకు గురయ్యే అవకాశం ఉంటుంది. తక్కువ లైటింగ్, వంకర రోడ్ల ప్రమాద అవకాశాలను పెంచుతాయి. డ్రైవర్లకు అలసట వస్తే కాసేపు



విశ్రాంతి తీసుకునే అవకాశం ఉండదు. ఎందుకంటే సరైన సమయానికి వారిని వారి గమ్యస్థానాలకు చేర్చాలి. స్లీపర్ బస్సులలో ప్రయాణించడం వల్ల పలురకాల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. విండోలు మూసివేయడం వల్ల వాంతులు, వికారం లాంటివి కలుగుతాయి. స్లీపర్ బస్సుల్లో ప్రయాణించేవారికి వెన్నెముక, మెడపై ఒత్తిడి కలుగుతుంది. ముఖ్యంగా సుదూర ప్రయాణంలో ఈ సమస్యలు తలెత్తుతాయి. స్లీపర్ బస్సులలో ప్రయాణం చేసే సమయంలో టాయిలెట్స్‌కు ఇబ్బంది ఉండటం వల్లన తక్కువగా నీళ్ల తాగుతారు. సేఫ్‌గా జర్నీచేయాలనుకునే ప్రయాణీకులు అనుభవం ట్రావెల్స్ బస్సులను ఎంచుకోవాలి. మొదట్లో కొద్దిపాటి స్లీపర్ బస్సులే నడిచేవి. క్రమంగా ఎక్కువ మంది ప్రైవేట్ ట్రావెల్ నిర్వాహకులు, సాధారణ సీటింగ్ బస్సులను స్లీపర్ బస్సులుగా మార్చి, ఎక్కువ టికెట్ ధరలు వసూలు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు చాలా బస్సుల్లో 35 నుండి 40 వరకు బెర్తులు ఉండటంతో అటూ ఇటూ కదలడం కష్టంగా ఉంటోంది. మామూలుగా చిన్నాచితకా అగ్ని ప్రమాదానికిగురైన సమయాల్లో ప్రాణనష్టం తక్కువే ఉంటుంది. కానీ అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులు తేరుకునేలోగానే అగ్నికీలలు వారిని ఎలా ముంచెత్తుతాయి. తాజాగా కర్ణాటకలో జరిగిన మరో బస్సు ప్రమాదంలో 13మంది మృతి చెందారు. సెప్టెంబర్ 14న రాజస్థాన్‌లో దగ్ధమైన ప్రైవేటుట్రావెల్స్ బస్సు. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సులో భారీగా మంటలు చెలరేగి 20మంది సజీవదహనమయ్యారు. సెప్టెంబర్ 23న పెళ్లి బృందం బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. వెంటనే అప్రమత్తమైన అందరూ కిందకు దిగిన తర్వాత బస్సు దగ్ధమైంది. సెప్టెంబర్ 26న హైద రాబాద్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు వ్యాపించాయి. వెంటనే స్పందించడంతో ప్రాణ నష్టం సంభవించలేదు. అక్టోబర్ 24న కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాదం. అర్థరాత్రి బైక్‌ను బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో 19 మందిమృతి చెందారు. అక్టోబర్ 26న యూపీలో స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. అక్టోబర్ 29న మహారాష్ట్రలోని సమృద్ధి హైవేపై బస్సులో మంటలు వ్యాపించాయి. ఈఏడాది నవంబర్ 3న చేవెళ్ల బస్సు ప్రమాదంలో 19మంది దుర్మరణం పాలయ్యారు. డిసెంబర్ 12న మారేడుమిల్లి వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సులోయలో పడి తొమ్మిది మంది మరణించారు. దీంతో రాత్రిళ్ళు ఈ రూట్‌లో బస్ ప్రయాణాలను నిషేధించారు. డిసెంబర్ 16న యూపీలోని మథురవద్ద ఎక్స్‌ప్రెస్ హైవేపై పొగ మంచు కారణంగా బస్సులు ఢీకొనడంతో వాహనాల్లో మంటలు చెలరేగి 13 మంది మరణించారు. డిసెంబర్ 24న తమిళనాడులో ఓ బస్ రెండు కార్లను ఢీకొనడంతో తొమ్మిదిమంది మృత్యువాత పడ్డారు. డిసెంబర్ 25న కర్ణాటకలో బస్సు ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. డిసెంబర్ 26న గుంటూరు జిల్లా నల్లపాడులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మరణించారు. స్లీపర్ బస్సుల్లో ఎగువ బెర్త్‌కంటే సురక్షితమైనది ఏదీలేదు. బస్సులో ప్రయాణించేటప్పుడు మీ వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి. ప్రయాణీకులు సౌకర్యంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వాలు కఠినమైన తనిఖీలు నిర్వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. •

ong-5_ong-5.qxd 1/1/2026 11:09 PM Page 1



## కలెక్టర్, ఎస్పీలకి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు

**ఒంగోలు, ప్రభాతవార్త**





నూతన సంవత్సరం సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశానుగుణంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, కొండపి, జనసేన పార్టీ పీఓసీ అనపర్తి మనోజ్ కుమార్, జనసేన పార్టీ జిల్లా నాయకులు పోకూరి రామకృష్ణారెడ్డి కలిసి ప్రకాశం జిల్లా కలెక్టర్‌ని అలాగే ప్రకాశం జిల్లా ఎస్పీని కలిసి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తరుపున శుభాకాంక్షలు తెలియజేసి వారు మిమ్మల్ని ప్రత్యేకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయునట్టు బాలినేని శ్రీనివాసరెడ్డి పంపించిన గిఫ్టులను కలెక్టర్‌కి ఎస్పీకి ఇవ్వడం జరిగింది. వారు కూడా కలెక్టర్, ఎస్పీ బాలినేని శ్రీనివాసరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచిందని మాతో చెప్పటం జరిగింది.

## క్విస్ విద్యాసంస్థల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**




క్విస్ విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా క్విస్ విద్యాసంస్థల నూతన క్యాలెండర్ ని యాజమాన్యం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ... 2025లో కళాశాలలో అనేక అద్భుతమైన కార్యక్రమాలు జరిగాయని, విద్యార్థులు ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేసుకున్నారు. 2026లో ఇలానే అందరూ కలిసికట్టుగా ఒక కుటుంబం లాగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన శ్రీ గాయత్రి దేవి క్విస్ కుటుంబంలో భాగమైన అందరితో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇలానే అందరం ముందుకు సాగాలని, అద్భుతమైన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, క్విస్ స్కూల్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల డీన్ లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**




ప్రభుత్వ ఉద్యోగులు సంఘం, ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో జిల్లా క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఆర్ రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు చిన్నప రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మాలకొండరెడ్డి, డాక్టర్ చైతన్యరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా కార్యదర్శి వర కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్లు, రమణారావు ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు కార్యదర్శి శ్రీనివాస యాదవ్ మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానస, కో చైర్మన్ వనజ గారు ఒంగోలు తాలూకా ప్రెసిడెంట్ సురేష్ కార్యదర్శి శ్రీదేవి, ప్రసన్న, సుమతి, సుజాత, కే శ్రీనివాసులు, సందీప్, చంచారావు, ఈ శ్రీనివాసరావు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 147 మందికి సీఎం సహాయ నిధి చెక్కులని పంపిణీ

**జె. పంగులూరు, జనవరి 1, ప్రభాతవార్త**

చిలకలూరిపేట క్యాంపు కార్యాలయం వారు గురువారం అందించిన సమాచారం మేరకు మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలోని కమ్యూనిటీ భవనాన్ని శుక్రవారం ఉదయం గం 9 30 నిమిషాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించి అనంతరం ఉదయం 10:30గం!లకు ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 147మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం అనంతరం ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలను కలవడానికి అందుబాటులో ఉంటారు.

## నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి కేరింతలతో చిన్నారులు

**జె. పంగులూరు జనవరి 1 ప్రభాతవార్త**



మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 31 తారీకు అర్ధరాత్రి 12 గంటలకు భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. నూతన సంవత్సర కేకులను కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రకరకాల ముగ్గులను రంగవల్లీలతో తీర్చిదిద్ది ఇంటిముందు అందంగా ముస్తాబు చేశారు. పంగులూరులో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చిన్నారులు కేసును కట్ చేసి కేరింతలతో శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు.

## పేదలకు దుస్తులు పంపిణీ చేసిన భూసరపల్లి బైక్ మెకానిక్

**కొండపి, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొండపికి చెందిన వైసిపి నాయకులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలోని దాదాపు 150 మంది నిరుపేదలను గుర్తించి, భూరపల్లి బైక్ మెకానిక్ షేక్ మస్తాన్ ఆయన సతీమణి మస్తాన్ బి చేతుల మీదుగా పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వైయస్ జగన్మోహన్ రెడ్డి, పాలనకు గుర్తుగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడు ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్నేలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**




నూతన సంవత్సర ఎపిటిఎఫ్ డైరీ, జీవో బుక్, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే ను ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి నూతన సంవత్సర డైరీ, జీవో బుక్, వాల్ ,టేబుల్ క్యాలెండర్‌ను బహుకరించారు. తదుపరి సమగ్ర శిక్ష పి.ఓ డి.అనిల్ కుమార్‌ని కలిసి బొకే ని ఇచ్చినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని ఏ.డి లు బి. శ్రీనివాస్ రెడ్డి, పి.వి.డి. వరప్రసాద్, సూపరింటెండెంట్స్ సి.హెచ్. కిరణ్ కుమార్ రెడ్డి, ఎం శివశంకరరావు, ఇట్టా ఆదిలక్ష్మీను కలసి శుభాకాంక్షలు తెలిపి నూతన సంవత్సర డైరీ తదితరులను బహుకరించినారు. జిల్లా విద్యాశాఖ ఆఫీస్ సిబ్బంది అందరికీ కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి టేబుల్ క్యాలెండర్లు వాల్ క్యాలెండర్స్ ను బహుకరించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు, ప్రభాతవార్త**



నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని, గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ, ఐపీఎస్‌ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు, ఐపీఎస్. మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, గుంటూరు రేంజ్ ఐజీ ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్‌కి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు పదోన్నతి లభించిన సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీలో కొత్త సంవత్సరం.. కొత్త జిల్లాలు.. కొత్త పాలన ఇలా..

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం నుంచి ఈ కొత్త జిల్లాలు అధికారికంగా ఉనికిలోకి రావడంతో పాటు పాలన కూడా ప్రారంభమైంది.

**మార్కాపురం జిల్లా:**

పశ్చిమ ప్రకాశం వాసుల కల ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత వాసులు దశాబ్దాలుగా చేస్తున్న మార్కాపురం జిల్లా డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది.

నియోజకవర్గాలుః


మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలతో ఈ జిల్లాను రూపొందించారు.

పరిధిః

మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని మొత్తం 21 మండలాలను ఈ జిల్లాలో చేర్చారు.

ప్రకాశం జిల్లా పునర్వ్యవస్థీకరణః

మార్కాపురం విడిపోయిన తర్వాత గతంలో నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరు రెవెన్యూ డివిజన్‌ను తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేశారు. అలాగే కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్‌ను




ఏర్పాటు చేయడంతో ప్రకాశం జిల్లా ఇప్పుడు 28 మండలాలతో కొనసాగనుంది.

పోలవరం జిల్లాః

గిరిజనుల వికాసం గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల సమగ్ర పర్యవేక్షణ కోసం పోలవరం జిల్లాను ఏర్పాటు చేశారు.

జిల్లా కేంద్రంః

ఈ జిల్లాకు జిల్లా కేంద్రంగా రంపచోడవరం ఉండనుంది.

నిర్మాణంః రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 13 మండలాలతో ఈ జిల్లా ఏర్పడింది. ఇందులో మొత్తం 186 పంచాయతీలు, 827 గ్రామాలు ఉన్నాయి.

ప్రయోజనంః

పోలవరం పేరుతో జిల్లా ఏర్పాటు కావడం వల్ల కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు పొందేందుకు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు గొప్ప అవకాశం ఏర్పడింది.

ఐదు కొత్త రెవెన్యూ డివిజన్లుః

పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ఐదు కొత్త రెవెన్యూ డివిజన్లను ప్రకటించింది. అడ్డరోడ్డు జంక్షన్(అనకాపల్లి జిల్లా), అద్దంకి(ప్రకాశం జిల్లా), పీలేరు (అన్నమయ్య జిల్లా), మడకశిర(శ్రీసత్యసాయి జిల్లా), బనగానపల్లి(నంద్యాల జిల్లా). కొత్త జిల్లాల ఏర్పాటు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, తక్షణమే పాలన సాగించేందుకు ప్రభుత్వం కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్డీవోలు, ఇతర సహాయక సిబ్బందిని నియమించింది. డిసెంబర్ 31 నుంచే ఆయా జిల్లా కేంద్రాల నుంచి అధికారులు తమ కార్యకలాపాలను ప్రారంభించారు. ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందనున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈ కొత్త జిల్లాలు ఊపిరి పోయనున్నాయి.

## ఆనందోత్సాహాలంతో నూతన సంవత్సర వేడుకలు

**చీమకుర్తి, జనవరి 1, ప్రభాతవార్త**



నూతన సంవత్సర వేడుకలతో చీమకుర్తి కళకళలాడింది. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పు కుంటూ పండ్లు పంపిణీ చేస్తూ ఆనంద ఉత్సా హాలతో ముందుకు సాగారు. చీమకుర్తి హరిహర క్షేత్రంలో అర్ధరాత్రి 12 గంటలు సమయం దాటగానే రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు అభిమానుల సమక్షంలో కేకులు కట్ చేశారు. దీనికి ముందుగా క్షేత్రంలోని సకల దేవత ఆలయాలలో వారు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కొత్త ఏడాదిలో రాష్ట్ర ప్రజలంతా భోగ భాగ్యాలతో, ఆనందంగా గడపాలని శిద్దా దంపతులు ఆకాంక్షించారు. చీమకుర్తి గాంధీనగర్ లోని బూచేపల్లి నివాసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సందడిగా మారింది. ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. యువకులు భారీ గజమాలతో ఉత్సాహంగా జ సందడి చేశారు. దీనికి ముందుగా బూచేపల్లి పార్కుకి వెళ్లి బూచేపల్లి సుబ్బారెడ్డి, కమలాకర్ రెడ్డి ఘాట్‌ల వద్ద నివాళులర్పించారు. అభిమానుల సమక్షంలో శివప్రసాద్ రెడ్డి, నందిని రెడ్డి దంపతులు కేకును కట్ చేశారు. మద్దిపాడు ఏఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి నివాసంలో అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానుల మధ్య ముందుగా కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మారం వెంకారెడ్డి చేతుల మీదుగా 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారం వెంకారెడ్డి మాట్లాడుతూ 2026 నూతన సంవత్సర వేడుకలు తన అభిమానులు శ్రేయోభిలాషుల మధ్య జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ సంవత్సరం ప్రారంభించే అన్ని పనుల్లో అందరికీ శుభం కలగాలని, అందరూ అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు.





## మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

- అభిమానులు సందడితో కోలాహలంగా శిద్దా నివాసం

**చీమకుర్తి, జనవరి 1, ప్రభాతవార్త**





మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో తమ అభిమాన నాయకుడు శిద్దా రాఘవరావు, యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్‌కు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుండి అభిమానులు, శ్రేయోభిలా షులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీగా తరలి వచ్చారుజ్యోతి గ్రానైట్ ఎక్స్పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సి ఓ.ఓ.ఎమ్. శివరామ్ పవన్, ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ.ఎమ్. శివరామ్ ఆధ్వర్యంలో భారీ గజమాల ను శిద్దా రాఘవరావు దంపతులు వేసి శుభాకాంక్షలు తెలియచేసారు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శిద్దా రాఘవరావు దంపతులకు కు శుభాకాంక్షలు తెలిపారు.

# కోటి ఆశలతో.. మేటి సంబరాలతో 2026కు ఘన స్వాగతం







**ఒంగోలు, ప్రభాతవార్త**

వేడుకలకు నవ్యత జోడించి సరికొత్త సంవత్సరానికి ఒంగోలు నగర వాసులు స్వాగతం పలికారు. ఎన్నో మదుర జ్ఞాపకాలను మరువురాని సంగతులను అందించిన 2025కు ప్రేమగా వీడ్కోలు పలికి ఎన్నో ఆశలతో 2026 సంవత్సరాన్ని ఆత్మీయంగా ఆహ్వానించారు. నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకేలా నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. అర్ధరాత్రి 12గంటలు దాటగానే బాణసంచా పేల్చగా కోలాహలం మిన్నం టింది. బహుళ అంతస్తుల ప్రాంగణాల్లో కేకలు కోసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నివాస గృహంలో అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత కేక్ కట్ చేసి అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకుల మధ్య కోలా హాలంగా ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ బాలవీరాంజనేయస్వామి టంగుటూరు మండలం నాయుడుపాలెంలో కూడా అర్ధరాత్రి కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల మధ్య ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నివాస గృహంలో కూడా భారీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాస గృహంలో కూడా భారీ కేక్ కట్ చేసి కోలాహలంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గురువారం నాడు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులతో కలెక్టరేట్ ప్రాంగణం ఎంతో సందడి నెలకొంది. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు అందరూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్‌కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణకు, డీఆర్వో ఓబులేసుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును ఆయన ఆఫీసులో జిల్లా పోలీసు అధికారులు అందరూ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ రాజాబాబును, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును వారి క్యాంపు కార్యాలయాల్లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం నుంచే నూతన సంవత్సరం సందర్భంగా ప్రకాశం జిల్లాలో ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్ధరాత్రి పూట ఒంగోలు సంతపేటలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో భక్తులు భజన నిర్వహించారు. ఒంగోలు హైదర్ క్లబ్ ప్రాంగణంలో హైదరి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కార్యక్రమాలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో భగవంతుడు ఆరోగ్యం, ఐశ్వర్యం ఇవ్వాలని భక్తులు వేడుకుంటున్నారు. జిల్లా నలుమూలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.











6_6.qxd 1/1/2026 11:17 PM Page 1



## నూతన మార్కాపురం జిల్లాలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

**- శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**



**మార్కాపురం, జనవరి 1, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నివాసంలో నూతన సంవత్సరం సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శాసనసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడానికి నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచే ప్రజలు క్యూ లైన్లలో నిలబడి ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన మార్కాపురం జిల్లాలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలందరూ ఐక్యంగా కష్టపడి మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**బల్లికురవ, జనవరి 1, ప్రభాతవార్త**
ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12గంటల నుండి తెల్లవారుజామున గురువారం సూర్యోదయం వరకు యువత కేరింతల నడుమ వేడుకలు కొనసాగాయి. నూతన సంవత్సర కేకలను కోసి పరస్పరం శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. కొత్త సంవత్సరంలో, సరికొత్త ఆశయాలతో, ప్రజలు సుఖసంతోషాలతో ముందుకు సాగాలని అధికారులు అభిలాషించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవినాయక్,ఎంపీడీవోకార్యాలయంలో ఎంపీడీవో కుసుమకుమారి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై నాగరాజులు నూతన సంవత్సర కేక్‌ను కోసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ రవినాయక్ జిల్లాకలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై నాగరాజు నూతన ప్రకాశం జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్‌రాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీఆర్వోలు బోడపాటి అశోక్, గురవయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం

**- క్లస్టర్ ఇన్‌చార్జి మల్లీనీడి గోవిందరావు**





**బల్లికురవ, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సర శుభవేళ మండలంలోని గుంటుపల్లి గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలోని క్రైస్తవ దేవాలయంలో గురువారం ప్రత్యేక ప్రార్ధనలు కొనసాగాయి. ఈ వేడుకలకు బల్లికురవ క్లస్టర్ ఇన్‌చార్జి మల్లీనీడి గోవిందరావు,అద్దంకి డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ కోయి పేరయ్య, ఎంపీటీసీ శ్రావణి పున్నారావులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, సర్వమానవాళి రక్షకుడైన యేసుక్రీస్తు పవిత్ర భూమిపై ఉద్భవించారన్నారు.గతి తప్పిన మనిషి జీవితాన్ని తన ప్రేమ పంచటం ద్వారా ఉద్ధరించాలని దేవుడు సంకల్పించి మనిషి సన్మార్గంలో నడవడానికి క్రీస్తు బోధనలు ఎంతో దోహదం చేశాయన్నారు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడని బైబిల్లోని వ్యాక్యాలను గుర్తు చేసుకున్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో కనీస మౌలిక వస్తువులు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్ సహకారంతో కాలనీ వాసులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వీరికి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రైస్తవ మత బోధకులు వీరిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సీకాలనీలో అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగింది.

## పర్చూరు అభివృద్దే నా సంకల్పం ప్రజలే నా శక్తి

- ప్రతి అవకాశాన్ని ప్రజల కోసం అభివృద్ధి కోసమే
- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిది
- రూ.50 కోట్ల డ్వాక్రా రుణాలు అందించిన ఎమ్మెల్యే ఏలూరి
- ఎమ్మెల్యే సహకారంతో 160 మందికి వినికిడి యంత్రాలు
- ఉత్తమ కార్యకర్తలను సన్మానించిన ఎమ్మెల్యే ఏలూరి
- నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి





**మార్టూరు, జనవరి 1, ప్రభాతవార్త**
పర్చూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్యం. ప్రజల ఆశీస్సులు, సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేలాదిమంది ప్రజలు, నాయకులు,కార్యకర్తలు, అధికారులతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసి పోయింది.పెద్ద సంఖ్యలో ప్రజలు,కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గ అభివృద్దే నా సంకల్పం, ప్రతి అవకాశాన్ని ప్రజల శ్రేయస్సు కోసమే వినియోగిస్తాను. సాగు, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడావెనుకడుగు వేయం అని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్ర రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ వేగంగా ముందుకెళ్తోందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సహకారం అమోఘమని కొనియాడారు. మంచి ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సేవకు నిదర్శనమని అన్నారు. పేద మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా రూ.50 కోట్ల మేర డ్వాక్రా రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సందర్భంగా 160 మందికి వినికిడి యంత్రాలు వినికిడి సమస్యతో బాధపడుతున్న 160 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో వినికిడి యంత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసా పత్రాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు. పర్చూరు ప్రాంతం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, రైతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రజలసహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి తనను కలిసేందుకు వచ్చే ప్రజలు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు కేక్‌లు, శాలువాలు తీసుకురావద్దని పిలుపునిచ్చారు. దీనికి స్పందించిన ప్రజలు, అధికారులు, నాయకులు, కేక్‌లు, పూలమాలలకు స్వస్తి పలికారు. నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్త ఆశలు, కత్త ఆశయాలతో ప్రారంభమయ్యే ఈ నూతన సంవత్సరం మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతలు నింపాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా, అభివృద్ధి- సంక్షేమ మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలిసిపోవాలి, యువతకు మంచి భవిష్యత్తు కలగాలి, రైతులు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి అన్నదే నా ఆకాంక్ష అన్నారు.

## ఎంపీపీ దంపతులను సత్కరించిన ఎంపీటీసీ మున్నంగి



**నాగులుప్పలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా ఎంపీపీ దంపతులను ఉప్పుగుండూరు ఎంపీటీసీ మున్నంగి వెంకటరావు గురువారం కలసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సరం దేవాలయాలు భక్తుల కోలాహాలం



**నాగులుప్పలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం కావడంతో భక్తులు గ్రామస్తులు ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతూ ఏడాది అంతా మంచి జరగాలని కోరుకుంటూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ప్రార్ధనలు నిర్వహించారు. నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాలపాడు గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ఓ ప్రత్యేకత సంతరించుకుంది. దేవాలయం పునర్నిర్మాణం పూర్తికాగానే రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటి నుండి భక్తుల నమ్మకం విశ్వాసం పెంపొందించుకుటూ దేవాలయాల్లో అన్నదానాలు నిత్యం హనుమాన్ చాలీసా ఆకు పూజలు దేవాలయం కటకటలాడుతుంది. అలాగే చదలవాడ గ్రామంలోని శివాలయం రామాలయంతో పాటు ఆంజనేయస్వామి టెంపుల్ లో భక్తుల రద్దీ ఉంది. కొన్ని దేవాలయాల్లో అన్నదానాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు భక్తులకు అందించారు.

## ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



**నాగులుప్పలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
మద్దిపాడు మార్కెట్ యార్డు డైరక్టర్ కొణిజేటి ధనష్ ఆధ్వర్యంలో సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్‌విజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాగులుప్పలపాడు గ్రామ జనసేన పార్టీ నాయకులు పల్లపోతు సాయి చరణ్, గట్టుపల్లి శివ, బ్రహ్మం, సాయి కిరణ్, నవీన్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## 2025కు బై.. 2026కు సంతోషంతో దోర్నాల ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్





**పెద్దదోర్నాల, జనవరి 1, ప్రభాతవార్త**
దోర్నాల ట్రినిటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నూతన సంవత్సరానికి స్వాగత కార్యక్రమం ఘనంగా జరిగింది. 2025కు వీడ్కోలు పలుకుతూ,, 2026 సంవత్సరానికి ఆనందోత్సవాలతో ఆహ్వానిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగురంగుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. చిన్నారుల నృత్యాలు,కవిత పఠనాలతో అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.బెన్‌రాజ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రతి విద్యార్థి జీవితంలో కొత్త ఆశలు కొత్త లక్ష్యాలు తీసుకురావాలి. క్రమశిక్షణ కష్టపడి చదవడం ద్వారా విద్యార్థులు ఉన్న శిఖరాలు అధిరోహించాలని ఆయాన ఆకాంక్షించారు. ట్రినిటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ వి.వెంకట కృష్ణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చదువు- నూతిక విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చదువు ద్వారానే వినయం, విధేయత, సంస్కారం, చైతన్యం కలుగుతుందని వివరించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు 2026 సంవత్సరాన్ని ఆనందం, ఐక్యత, విజయాలతో నింపాలని ఆకాంక్షిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకతో ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నూతన సంవత్సర ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, రీటా నివేదిత, అభిలాష, జ్యోతి, దివ్య, జాను, సునీత, రాహేల్ల, ప్రశాంతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన ఉత్తేజంతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ అవధులు లేని ఉత్సాహంతో కార్యకర్తల సందడి

- ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యకర్తల తోపులాట
- ముగ్గురు నేతల కార్యాలయాల దగ్గర నాయకులు, కార్యకర్తల సందడి






**యర్రగొండపాలెం, జనవరి 1, ప్రభాతవార్త**
కొత్త సంవత్సరం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని పలు పార్టీలకు చెందిన నాయకుల క్యాంపు కార్యాలయాల వద్ద హడవుడి నెలకొంది. నేతల క్యాంపు కార్యాలయం, పార్టీ కార్యాలయం, కార్యకర్తలతో సందడి వాతావరణం ఏర్పడింది. నాయకులు తమను కలిసేందుకు వచ్చే నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పూలదండలు, శాలువాలు వద్దని పిలుపు ఇచ్చినప్పటికి ఎవరు వారి మాటలను బేఖాతరు చేస్తూ పూల దండలు, పూలబొకేలు, శాలువాలు లడ్డులు, మైసూరుపాకులను అందించి శుభాకాంక్షలను తెలిపారు. కొందరు వారు తెచ్చిన వస్తువులతో నాయకులకు అందించి పరిచయం, గుర్తింపు పొందాలని తాపత్రయం పడ్డారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం వద్ద ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం నుంచే కనివిని ఎరుగని రీతిలో జనం కదలి రావడంతో ఆ ప్రాంమంత సందడి నెలకొని జాతరను తలపించింది. నియోజకవర్గం నుంచి విచ్చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులతో కరచలనం చేస్తూ పేరుపేరున పలకరిస్తూ తలవంచి హృదయ పూర్వక కృతజ్ఞతలను ఎమ్మెల్యే అందిస్తూ కనపడ్డారు. ఒకనొక దశలో తొపులాట జరగడంతో ఎమ్మెల్యే తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. జనంతో మమేకం అవుతూ తీవ్ర రద్దీ కారణంగా పదే పదే అలసటకు లోనయ్యారు. ఒకనొక దశలో కార్యకర్తల తోపులాటలతో నిలబడి చేతులందించేందుకు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఊపిరి సలపలేనంత జనం కదలి రావడంతో పలు దఫాలు గాలి పిల్చుకోవడం కోసం వేదిక దిగి కొద్దిసేపు క్యాంపు కార్యాలయంలోకి విశ్రాంతి తీసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. అదే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కూడా దదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి కదిలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పోటీలు పడి నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్‌బాబుకు శుభాకాంక్షలను అందించారు. కార్యకర్తలు ఎరిక్షన్‌బాబుతో ఫొటోలు దిగేందుకు పోటీలు పడ్డారు. పట్టణంలోని మన్నె రవీంద్ర ఆసుపత్రి వద్ద తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు హల్చల్ చేశారు. నియోజకవర్గం నుంచి కదలి వచ్చిన ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ అసమ్మతి నాయకులు, కార్యకర్తలతో ఆ ప్రాంతమంత సందడి వాతావరణం నెలకొంది. స్వతహాగా ఆయన వైద్యుడు కావడంతో మహిళల తాకిడితో ఆ పరిసరాలు కిటకిటలాడాయి. ముగ్గురు నేతలు తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానుల కోసం అల్పాహారం ఏర్పాటు చేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**పొదిలి, జనవరి 1, ప్రభాతవార్త**
పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో నూతన సంవత్సర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. గురువారం అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేసి,బాణ సంచా పెద్ద ఎత్తున కాల్చి యువకులు సంబరాలు నిర్వహించారు.

**నాయకుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర సందడి :**
పొదిలిలోని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి ఇంటి వదన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి కొనకనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల వైకాపా కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే ఉడుములకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి మండలం వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధికారులు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**గునుపూడి భాస్కర్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు :**
టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు టీడీపీనాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ నాయకులు గునుపూడి భాస్కర్‌ను కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు యాపిల్ పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు వెలిశెట్టి శ్రావణి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నపు రాష్ట్ర కార్యదర్శి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.



## ఈర్ల గంగమ్మకు ప్రత్యేక పూజలు



**బల్లికురవ, జనవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని భక్తులపాలిట కొంగు బంగారమై భక్తులు పూజలు అందుకుంటున్న ఈర్ల గంగమ్మ తల్లి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించు కుని గ్రానైట్ క్వారీల యాజమాన్యాలు సెలవుప్రకటించాయి. లారీల యజమాను లు తమ వాహనాలకు అమ్మవారి సన్నిధిలో వాహన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తమ వార్షిక మొక్కుబడులను చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ పూజారి చల్లగుండ్ల శ్రీనివాసరావు భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సామాజిక సేవలో న్యాయమూర్తి కుటుంబ సభ్యులు



**సింగరాయకొండ, జనవరి 1,ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా సింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి డాక్టర్ వి.లీలా శ్యాంసుందరి కుటుంబ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవాభావాన్ని చాటుకున్నారు.గురువారం మండలంలోని పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని తాతయ్య గిరిజన కాలనీలోని నిరుపేద చిన్నారులు, వృద్ధులకు పండ్లు మరియు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని ఆకాంక్షించారు. సమాజంలోని బలహీన వర్గాల పట్ల శ్రద్ధ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.పండ్లు, మిఠాయిలు అందుకున్న చిన్నారులు, వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ న్యాయమూర్తికి మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



**సింగరాయకొండ, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా సింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి డాక్టర్ వి. లీలా శ్యాంసుందరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బార్-బెంచ్ మధ్య సత్సంబంధాలు కొనసాగితే న్యాయసేవలు ప్రజలకు మరింత సమర్థవంతంగా అందుతాయని సభ్యులు అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థలో న్యాయం, నైతిక విలువలు మరింత బలపడాలని ఆకాంక్షించారు.అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలును న్యాయమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు కొల్లూరు వెంకట నరసింహారావు, బక్కమంతుల వెంకటేశ్వర్లు,సంజీవరెడ్డి, న్యాయవాదులు రాఘవేంద్ర శ్రీనివాసులు, ఎం.వంశీ, రియాజ్, కోదండపాణి, పంతగాని వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## పొన్నలూరు ఎస్ఐగా పి.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ



**పొన్నలూరు, జనవరి 1, ప్రభాతవార్త**
పొన్నలూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా పి. సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐ గా శిక్షణ పూర్తి చేసుకొని, నల్లపాడు ఎస్ఐ గా విధులు నిర్వహించి బదిలీపై పొన్నలూరు రావడం జరిగింది.ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ కె. అనూక్ పామూరు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పలువురు నాయకులు,పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**పొదిలి, జనవరి 1, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనం నందు శుక్రవారం జన విజ్ఞాన వేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రకాశం జిల్లా జేవీవీ ఉపాధ్యక్షులు దాసరి గురు స్వామి, కార్యదర్శి బి.దేవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జేవీవీ ఉపాధ్యక్షులు దాసరి గురు స్వామి మాట్లాడుతూ విద్యార్థులలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను పెంపొందించుటకు మూఢనమ్మకాల నిర్మూలనకు, ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.దేవప్రసాద్, పొదిలితాలూకా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు ఏ.బాదుల్లా, గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, కార్యదర్శి షేక్ మదార్ వలి, కోశాధికారి చిట్టెంశెట్టి సుబ్బారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే.యలమందరెడ్డి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, విశ్రాంత ఉపాధ్యాయులు మూసా జానీ, వెంకట నారాయణ, సుబ్బారావు, పురుషోత్తం విక్రమార్క, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## బాబా మందిర క్యాలెండర్ ఆవిష్కరణ



**మార్కాపురం, జనవరి 1,ప్రభాతవార్త**
స్థానిక నెహ్రూ బజార్‌లోని షిర్డీ సాయిబాబా మందిరం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిర్లంచెర్ల బాల మురళి కృష్ణ (మునిసిపల్ చైర్మన్) హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు నూకాల వెంకట రమణ, మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు, అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధికారి పిఎల్ఎన్‌వి నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ రోజు ఉదయం నుంచి సుమారు రెండు వేల మంది సాయి భక్తులు సాయినాథుని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య శాంతియుతంగా సాగింది.

## జిల్లాలో డీఆర్‌ఓగా బిసీహెచ్ ఓబులేసు బాధ్యతల స్వీకరణ

**- వెలుగొండ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం**



**మార్కాపురం, జనవరి 1, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలోని తర్లుపాడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌ఓ)గా బిసీహెచ్ ఓబులేసు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే సుంకేసుల వెలుగొండ నిర్వాసితులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వినిపించారు. వారిసమస్యలను గమనించిన కలెక్టర్‌వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పేర్లను తప్పనిసరిగా మార్కాపురం జిల్లాగా మార్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మార్కాపురం జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన వెలుగొండ ప్రాజెక్టును ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం మార్కాపురం మున్సిపాలిటీ కమిషనర్ నారాయణ,డీఆర్‌ఓ విభూషణ్ కలిసి డీఆర్‌ఓ ఓబులేసు ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఇంచార్జి మరియు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌ఓ)గా బాధ్యతలు నిర్వహిస్తున్న బిసీహెచ్ ఓబులేసుకు పలువురు అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రవీంద్ర రెడ్డి, మార్కాపురం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ.సుబ్బారావు తదితరులు పాల్గొని, 2026 నూతనసంవత్సరం జిల్లాప్రజలకు మరింతఅభివృద్ధి, సంక్షేమం తీసుకురావాలని ఆకాంక్షించారు.

7_7.qxd 1/1/2026 11:22 PM Page 1



## ఎమ్మెల్యే ముత్తుములకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వాసవి పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం



**కంభం, జనవరి 1, ప్రభాతవార్త**
2026నూతన సంవత్సరం సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని కంభం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పాలిటెక్నిక్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాలకొలను జయరామిరెడ్డి తమ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని శాలువా, పూలమాలలతో సన్మానించి కళాశాల డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసిన వారిలో కంభం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పాలిటెక్నిక్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాలకొలను జయరామి రెడ్డి, కళాశాల అకౌంటెంట్ పరుచూరి ప్రభాకర్ రావు, అనిల్ కుమార్, నాగార్జున, హరీష్ కుమార్, వినీత్ కుమార్, నాదినేని వెంకట సుబ్బయ్య, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ ట్రస్టు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో గురువారం నాడు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ట్రస్టు వైస్ చైర్మన్ పావులూరి నారాయణ స్వామి చౌదరి కట్ చేశారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఎన్నారై పాతూరి సంపత్ పర్యవేక్షణలో ట్రస్టు చైర్మన్ శనగల వెంకట రమణ ఆధ్వర్యంలో పేద వర్గాలకు దేశ విదేశాల నుండి దాతల సహకారంతో అన్నదాన వేడుకలు, వైద్య శిబిరాలు, చేయూత తదితర ఎన్నో కార్యక్రమాలు నేటి వరకు నిర్వహించారు. సేవలకు మారు పేరుగా సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు నిలిచిపోయింది. ముఖ్యంగా విద్యార్థులకు విద్య నిమిత్తం ట్రస్టు ఆధ్వర్యంలో ఎంతగానో చేయూత నిచ్చింది. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ చివుకుల రాంగోపాల్, జాయింట్ సెక్రటరీ కంకణం పాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు, ఆర్.జార్జి, ఎస్.మల్లారెడ్డి, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి1, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, సింగిరేట్ రైతు సొసైటీ చైర్మన్ కూకట్ల విజయమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబులు కట్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యంగా సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం, ముందంజలో ఉన్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీఎన్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మార్పూడి జనార్దన్, రుద్రవరం గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కూకట్ల శరత్ బాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్, మండల టీఎన్టీయూసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, టీడీపీ నాయకులు చెరుకూరి వెంకట సుబ్బయ్య, టి.నరసింహారావు, నేతి రాజేష్, నల్లగట్ల సుబ్బారావు, ఎస్.కొండలరావు, ఎం.పోలిరెడ్డి, ఏ.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టీడీపీ కార్యదర్శి స్వాములకు ఘన సత్కారం



**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం నాడు సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో స్వాములను మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సంతనూతలపాడు సింగిరేట్ రైతు సొసైటీ అధ్యక్షులు కూకట్ల విజయమ్మ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూకట్ల శరత్ బాబు, నియోజకవర్గ టీఎన్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మార్పూడి జనార్దన్, మండల టీఎన్టీయూసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, రుద్రవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కూకట్ల శరత్‌బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, గుమ్మలంపాడు సొసైటీ అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్, సొసైటీ డైరెక్టర్ టి.నరసింహారావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్.మాధవిలత, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్‌బాబు, టీడీపీ నాయకులు నల్లగట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను సత్కరించిన వెలుగు అధికారులు, సిబ్బంది



**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సరంలో భాగంగా ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను మండల వెలుగు ఏపీఎం టి.బాబూరావు, సీసీలు, సిబ్బంది సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది, వీవోఏలు, ఎమ్మెస్ ఓబీ ఈసీ సభ్యులు పాల్గొన్నారు.



మల్లంపేట SC కాలనీలో నూతన సంవత్సర వేడుకలు వల్లపు నేను వెంకటస్వామి మాజీ సర్పంచ్ మరియు వడ్లమూడి చెన్నై మాజీ ఎంపిటిసి ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు జరిగినవి. **దొనకొండ- ప్రభాతవార్త**

## వివి రాఘవరెడ్డి మృతి పట్ల ప్రముఖుల ఘన నివాళులు



**కొమరోలు, జనవరి 1 ప్రభాతవార్త**
మండలంలోని గోపానిపల్లి గ్రామంలో రాజకీయ కురువృద్ధుడు, టిడిపి సీనియర్ నేత వివి రాఘవరెడ్డిఅనారోగ్యంతో గురువారం మృతిచెందగా పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. గోపానిపల్లి గ్రామంలో నివాసం ఉండే మాజీ జెడ్‌పిటిసి వీరంరెడ్డి వీర రాఘవరెడ్డి అపార రాజకీయ అనుభవంగల రాజకీయ సీనియర్ నేతగా పేరు గడించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గోపానిపల్లి గ్రామం చేరుకుని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపారు. శుక్రవారం ఉదయం వివి రాఘవరెడ్డి అంతిమయాత్ర ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు.





ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి ,కలెక్టర్‌కు తెలియజేశారు

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను గజమాలతో సత్కరించిన టీడీపీ నేతలు**





**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో గురువారం నాడు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను నియోజకవర్గంలోని అధికారులు, సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు అభిమానులు భారీగాతరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వారు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. ఈ వేడుకలను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించారు. రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు, ఎస్సై వి.అజయ్‌బాబు, జి.వెంకట సూర్య,రజియా సుల్తాన్, చీమకుర్తి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుకన్య, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కృష్ణమోహన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏవోలు, వెలుగు ఏపీఎంలు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల సహకార సమైక్య చైర్మన్ మండవ జయంతి బాబు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, రాష్ట్ర టీడీపీ మహిళా నేత ఆరికట్ల సుమతి, సంతనూతలపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, వెలుగు ఏపీఎం టి.బాబురావు, సంతనూతలపాడు ,ఈమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తెళ్ళ మనోజ్ కుమార్ ,సంతనూతలపాడు మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావుపల్లి సురేష్‌బాబు, టీడీపీ నాయకులు పీఎస్ఆర్ నాని, బొడ్డపాటి చంద్రశేఖర్, వాసేపల్లి వెంకటేశ్వరెడ్డి,కరిచేటి శ్రీను, పత్తిపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ఎస్.కృష్ణ చైతన్య, డి.సాయి బాబా, కే.లక్ష్మీ వరప్రసాద్, జనసేన నాయకులు నూకతోటి ఈశ్వరరావు, కందుకూరి వాసు, కామేపల్లి శ్రీనివాసావు, చల్లా కృష్ణ, పేర్నమిట్ట శ్రీనివాస్, పవన్, కార్పొరేటర్లు గోలి లక్ష్మీ తిరుపతిరావు, మలగా రమేష్, నూకతోటి మస్తానమ్మ, ఈశ్వరరావు, తెళ్ళ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

**- పోటెత్తిన నియోజకవర్గ టీడీపీ శ్రేణులు - ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు వెల్లువ**

**- కిక్కిరిసిన ఎకో ఫారెస్టు ఫార్కు**





**హనుమంతునిపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు ఎకో ఫారెస్ట్ పార్కులో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభసందర్భంగా ఎమ్మెల్యేకి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజక వర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనోత్సాహంతో పోటీ పడా మరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరంలో ఆనందం, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ వేడుకలు ఇంతగా విజయవంతం కావడానికి సహకరించిన అధికారులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులకు, మీడియా సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. కేక్ కటింగ్, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సంబరాలు హోరెత్తాయి. ముఖ్యంగా యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, జిల్లా టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, మండల టీడీపీ యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, మండల మహిళా అధ్యక్షురాలు అనుమాటి సుబ్బలక్ష్మీ, టీడీపీ మండల నాయకులు కూరాకు వెంకట్, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ మండల నాయకులు



**హనుమంతునిపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాననాయకుడు దద్దాలనారాయణ యాదవ్‌ని హనుమంతునిపాడు వైసీపీ మండల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాంఢ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గం పంచాయతీ రాజ్ వింగ్ సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ గురు ప్రసాద్, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబి, పెరుగు ముసలయ్య, వేసపోగు సుందర్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చ్చ..చ్చ..చలి



**పెద్దదోర్నాల, జనవరి 1, ప్రభాతవార్త**
అబ్బ.. చ.. చలి చంపేస్తోందిరా బాబు..! చలి పులి విసురుతున్న పంజాకు నల్లమల గ్రామాలు గజగజలాడుతున్నాయి. నవంబర్ నుండి చోటు చేసుకున్న అనూహ్య మార్పులకు ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది చలి వణికిస్తుంది. నల్లమల అటవీ భౌగోళిక పరిస్థితులపై ఈ వాతావరణ మార్పు ప్రభావాన్ని చూపిస్తుంది. సాయంత్రం 4గంటల నుండి నల్లమల అటవీ గ్రామాల్లోని ప్రజలు వణుకుతున్నారు. ఉష్ణోగ్రతలు భాగా తగ్గుముఖం పట్టాయి. ఒక వైపు చలి గాలులు, మరో వైపు మంచు తెరలు చిన్నారులను వృద్దులను ఇబ్బందులు పాలు చేస్తున్నాయి. ఎత్తయిన కొండలు, లోయలు నుంచి వచ్చే చల్లని గాలులు నల్లమల అడవి ప్రాంతంలో చోటు చేసుకున్న వాతావరణ మార్పులకు కిందికి దిగాయి. ఒక వైపు ఈదురు గాలులు, మరో వైపు చలి పులి విజృంభిస్తుండడంతో నల్లమల గిరిజన గూడెలు, అటవీ సమీప గ్రామాలు వణుకుతున్నాయి. క్షయ శ్వాసకోశ సంబంధ బాధితుల ఆరోగ్య పరిస్థితి ఆందోళనగా ఉంది. దోర్నాల పట్టణంలో వాకింగ్ చేసేవారు ఆలస్యంగా నడక మొదలు పెడుతున్నారు. బయటి ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు చలికి వణుక్కుంటూ గొనుక్కుంటూ బయలుదేరుతున్నారు. చలి విపరీతంగా ఉండటంతో చలి దుస్తులకు మంచి గిరాకీ ఏర్పడింది. చలికి పెదవులు, ముఖము చిట్లుతొండడంతో కోళ్ల క్రీములకు డిమాండ్. ఏదీ ఏమైనప్పటికి దోర్నాల ప్రాంతంలో చలి విజృంభిస్తుంది.

## జన సైనికుల మధ్య నూతన సంవత్సరం వేడుకలు

**- పాల్గొన్న జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్**



**మార్కాపురం, జనవరి 1, ప్రభాతవార్త**
జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఘనంగా శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌కు ఎన్డీఏ కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి మరింత బలంగా తీసుకెళ్లడంలో ఇమ్మడి కాశీనాథ్ పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న కృషి మరింత ఫలప్రదంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద సానుకూల వాతావరణం నెలకొని, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్డీఏ కూటమి మరింత బలోపేతమై ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం నాడు వైభవంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఆలయ అర్చకులు పరాంకుశం అజయ్ బాబుచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. నూతన సంవత్సరంలో భాగంగా సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.

## రాచర్ల బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థన కార్యక్రమం



**రాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రమైన రాచర్ల ఏబిఎం పాలెంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రతి ఏడాది జనవరి 1న క్రైస్తవ సోదరులు మందిరాల్లో ప్రార్థన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా నిర్వహించినట్లు మందిర నిర్వాహకులు తెలిపారు. 2025 డిసెంబర్ 31 రాత్రి ఆల్ నైట్ ప్రార్థనలు నిర్వహిస్తామని రాత్రి 10గంటలకు ప్రారంభించే కార్యక్రమాలు తెల్లవారుజామున 2గంటల వరకు జరుగుతాయని, జనవరి ఒకటి కూడా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రార్థన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఆల్ నైట్ ప్రార్థన మరియు జనవరి 1 ప్రార్థనల ద్వారా దైవ సేవకులు క్రీస్తు సందేశాన్ని వినిపించి నూతన సంవత్సరం నూతన స్వభావంతో ప్రేమ ఐక్యత కలిగి జీవించాలని బోధిస్తారని తెలిపారు. మండలంలోని అన్ని క్రైస్తవ మందిరాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## శ్రీనివాసరెడ్డి సహకారంతోనే ఈద్గాకు రోడ్డు ఏర్పాటు



**రాచర్ల, జనవరి 1, ప్రభాతవార్త**
మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, ఒంగోలు పార్లమెంట్ కమిటీ కోశాధికారి అంబవరం శ్రీనివాసరెడ్డి సహకారం తోనే ఈద్గాకు రోడ్ ఏర్పాటు సాధ్యమైందనిఅనుమలవీడు గ్రామ ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పార్లమెంట్ కమిటీ కోశాధికారిగా ఎన్నికైన శ్రీనివాసరెడ్డిని గురువారం ముస్లిం సోదరులు అనుమలవీడు లోని ఆయన స్వగృహంలో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఏళ్ల తరబడి ఈద్గాకు రోడ్డు లేదని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన గిద్దలూరు శాసనసభ్యులు అశోక్‌రెడ్డి సహకారంతో రోడ్డు మంజూరుకు కృషి చేశారని తెలిపారు. రూ.25 లక్షలు వ్యయంతో శివాలయం నుండి ఈద్గవరకు సిసి రోడ్డు నిర్మించి ముస్లింలకు మేలు చేశారన్నారు. వారి మేలు మరువలేమని ఆయనకు ఎప్పుడు కృతజ్ఞులమై ఉంటామన్నారు. గ్రామంలోని పలు వీధుల్లో కొన్ని లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించి అందరి మన్ననలు పొందారని వారు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రీ సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ

**రాచర్ల జనవరి 1 ,ప్రభాతవార్త**
రీ సర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాల రైతులకు నేడు శుక్రవారం 2వ తేదీ నుండి పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనుములపల్లి, దాదన్ గురువాయిపల్లి, మాధవపురం, పాలకవీడు, సోమిదేవిపల్లి గ్రామాల రెవిన్యూ భూములకు రీసర్వే పూర్తి అయిందని ఆ గ్రామాలకు సంబంధించి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2వ తేదీన అనుములపల్లిలో 1251 మంది, 6వ తేదీన దాదన్ గురువాయిపల్లిలో 189 మంది, 7వ తేదీన మాధవపురంలో 92 మంది, 8వ తేదీన పాలకవీడులో 1238 మంది, 9వ తేదీన సోమిదేవిపల్లిలో 568 మంది రైతులకు పంపిణీ చేస్తున్నామని మొత్తం 3338 పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మార్కాపురంలో వైసీపీ నూతన సంవత్సరం సంబరాలు

**- 800 కేజీల భారీ కేక్ కట్ చేసిన అన్నా రాంబాబు**

**- కార్యకర్తల కేరింతలతో మర్మోగిన పార్టీ కార్యాలయం**



**మార్కాపురం, జనవరి 1,ప్రభాతవార్త**
మార్కాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆధ్వర్యంలో మార్కాపురంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర సంబరాలు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ఇన్‌చార్జులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

### 800 కిలోల భారీ కేక్ కటింగ్ :

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సుమారు 800 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం నూతన సంవత్సరం సందడితో మార్మోగింది. కార్యకర్తలు, అభిమానులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, 2026 నూతన సంవత్సరం పేదలు, బడుగు వర్గాలు సహా యావత్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా భగవంతుడు కటాక్షించాలని కోరుకుంటున్నాను. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తిరిగి వచ్చేలా అందరం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం దిశగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

### వైసీపీ సీనియర్ నాయకుల కార్యాలయాల్లోనూ సంబరాలు :

మార్కాపురం పట్టణంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్దాయన కే పి కొండారెడ్డి, వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెన్నా హనుమారెడ్డి, రాష్ట్ర మైనారిటీస్ వైసీపీ నాయకులు షాంశీర్ అలీ బేగ్, నాయకుల కార్యాలయాలలో కూడా నూతన సంవత్సరం సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు అన్ని కార్యాలయాలను సందర్శించి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రజలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు :

నూతన సంవత్సరం సందర్భంగా ఆయా నాయకులు తమ కార్యాలయాలలో ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 2026 సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణుల్లో ఐక్యత, ఉత్సాహం మరింత పెరగాలని వారు కోరుకున్నారు.

### వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం :

ఈ నూతన సంవత్సరం వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం, నమ్మకాన్ని నింపాయని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. పార్టీ పునరుజ్జీవనానికి ఇవి శుభారంభంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## విద్యార్ధులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



**రాచర్ల, జనవరి 1, ప్రభాతవార్త**
విద్యార్థులకు డాక్యుమెంట్ ఫైల్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అనుమలవీడు బిసి బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ మురళి అన్నారు. తురిమెళ్ళ గ్రామానికి చెందిన గంధం సుమంత్ అనే ఆర్మీ ఉద్యోగి డాక్యుమెంట్ ఫైల్స్ సమకూర్చుగా గురువారం ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు డాక్యుమెంట్ ఫైల్స్ బాగా ఉపయోగపడతాయని సర్టిఫికెట్ లేదా ఏవైనా డాక్యుమెంట్లు భద్రపరచుకోవడానికి ఉపయోగపడతాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తరుపున దాతకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, పరీక్షల అట్టలు మంజూరు చేసిందని వాటిని కూడా విద్యార్థులకు ఆయన అందజేశారు.

## కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం - ఎమ్మెల్యే ఉగ్ర




**కనిగిరి, జనవరి 1 , ప్రభాతవార్త**
కనిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కనకపట్టణంగా మార్చడమే తమ ధ్యేయమని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం కనిగిరి పట్టణానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ వనంలో నిర్వహించిన వేడుకలు తిరునాళ్లను తలపించాయి. ఈ వేడుకలకు కుటుంబ సమేతంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే ఉగ్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బొకేలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసంఎమ్మెల్యే ఉగ్ర ఇచ్చిన పిలుపుకు ప్రజలు, అధికారులు, కూటమి శ్రేణులు విశేషంగా స్పందించారు. శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్కడ ఏర్పాటు చేసినహుండీలో తమ వంతు విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డీసీఎంఎస్ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, తమ్మినేని వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బజాజ్ ఓబుల్‌రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, గంజికుంట శ్రీనివాసులు, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, ముచ్చుమారి చెంచిరెడ్డి, యక్కంటి మాలకొండారెడ్డి, మాజీ కౌన్సిలర్ బుల్ల బాలబాబు, షేక్ ఖాజా రెహమాన్, షేక్‌అఖిల్, రీటా ఫయాజ్, మస్తాన్ బాబు,వెన్న శ్రీనివాస్‌రెడ్డి,ఉండేలా శ్రీనివాసరెడ్డి, ఐవీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, చిరంజీవి, వెలుగూరి చంద్రశేఖర్, రాచపూడి వెంకటేశ్వర్లు, కొలిపర్తి మారుతి కుమార్, సివిల్ కాంట్రాక్టర్ కుంచాల తిరుపాలు, నారపుశెట్టి నరసయ్య నాయుడు, తమ్మినేని సురేంద్ర రెడ్డి, షేక్ గయాజ్, శిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు, కోట సురేష్, కొల్లూరి శ్రీనివాసులు, బి.రామసుబ్బారెడ్డి, ఆర్కె గ్రాండ్ అధినేత పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి, నజముద్దిన్, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, పాతూరు నాగ, గోనుగుంట పవన్ కుమార్, షేక్ ఇస్మాయిల్, పైడిమర్రి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విష్ణు బ్రిక్స్ అధినేత చిలుకల శ్రీనివాస్‌రెడ్డి, నందిత శ్రీ నివేదిత శ్రీ డెవలపర్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. భారీ జనసందోహంతో నిర్వహించిన ఈ నూతన సంవత్సరం వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## దద్దాల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- కిక్కిరిసిన కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయం
- ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు శుభాకాంక్షలు వెల్లువ





**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**
కనిగిరినియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. జై జగన్.. జై దద్దాల నినాదాలతో పార్టీ కార్యాలయం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆదరణతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, పాలగుల్ల మల్లికార్జునరెడ్డి, గోపవరపు బొల్లారెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి, రాష్ట్ర సేవాదళ్ వాలంటీర్ విభాగ జనరల్ సెక్రటరీఅవుల భాస్కర్‌రెడ్డి, గాంధిపల్లి ఆదినారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చింతగుంట్ల సాల్మన్ రాజు, కనిగిరి మున్సిపాలిటీ వైసీపీ విభాగ అధ్యక్షుడు సిరిగిరి గోవర్ధన్‌రెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ అవుల కృష్ణారెడ్డి, రామచంద్రోయిన శ్రీనివాసులు, దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మిత్తికాల గురవయ్య, మస్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, పరిమి వెంకటరావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, పరిమి వెంకటేశ్వర్ల చౌదరి, శ్రీకాంత్ చౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్, కస్తాల బాలాజీ,శ్యామల సాంబిరెడ్డి, ఇట్టెంకృష్ణ, కలికాయ నారాయణ, మల్లెల వెంకటేశ్వర్లు, ఎలిశ నారాయణ, మేడం ఆదినారాయణరెడ్డి, కర్యాల వెంకటేశ్వర్లు, కనిగిరినియోజకవర్గ సాంస్కృతి విభాగం అధ్యక్షుడు పల్లాటి భాస్కర్‌రెడ్డి, కుమ్మనబోయిన వెంకట రామయ్య, తాతపూడి సురేష్, తాతపూడి నాని, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరాము శ్రీనివాసులు, ఎలిక అచ్చయ్య, మస్నెం మాధవ, బారా షరీఫ్, ఆరిఫ్, చింతలపూడి మల్లికార్జున, వైసీపీ సీనియర్ నాయకులు , నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం ఏడుకొండలరెడ్డి, ముద్దా బాబు, నేలపాటి చిట్టిబాబు, మేదబోయిన ఆటేలయ్య, కొప్పెలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గం మండల గ్రామ స్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువాతో ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**
తెలుగు జాతీయ దినపత్రిక వార్త క్యాలెండర్-2026 ను కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కనిగిరిలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు, పాఠకులకు వార్త వారధిగా నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా కృషి చేస్తున్న వార్త దినపత్రిక సేవలు అభినందనీయమన్నారు. ప్రజా స్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, నిజ నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యతను వార్త దినపత్రిక సమర్థంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై అంకితభావంతో పని చేస్తూ ప్రజల గొంతుకగా వార్త దినపత్రిక నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు పల్లాటిభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం ఏడుకొండలు రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ వాలంటీర్ విభాగ జనరల్ సెక్రటరీ వీరిద్దరపు వైసీపీ నాయకులు అవుల భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, మొగలూరు ఏటీఆర్ కనిగిరి నియోజకవర్గం వేదిక వివాహ అధ్యక్షుడు శిగా కృష్ణారావుతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వార్త క్యాలెండర్‌ను ఉత్సాహంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహభరిత వాతావరణంలోవిజయవంతంగా జరిగింది.

## బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- దర్శిలో దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వక భేటీ



**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాద్‌రెడ్డికి కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శిలోని వారి నివాసంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మని కూడా మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి,దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, గోపవరపు బొల్లారెడ్డి, గాండ్లపల్లి ఆదినారాయణరెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, రామచంద్రోయిన శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మస్రి రాజు, మిత్తికాల వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.పలువురు నాయకులు నూతన సంవత్సరం ప్రజలకు శుభ ఫలితాలు తీసుకురావాలని, పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

## మంత్రి స్వామికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు



**సింగరాయకొండ,జనవరి 1,ప్రభాతవార్త**
సింగరాయకొండ మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తూర్పు నాయుడు పాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి స్వామికి పూల బొకేలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో నూతన ఆశలు, ఆనందాలు, విజయాలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు.ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని ఆయన కోరారు.అదే విధంగా సింగరాయకొండ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పూల బొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు ప్రారంభం




**మార్కాపురం, జనవరి 1,ప్రభాతవార్త**
37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2026 జనవరి 1 నుంచి 2026 జనవరి 31 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ రాజాబాబు కార్యక్రమ పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. మొత్తం 30 రోజుల పాటు ఈ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు, వాహన చోదకులు మరియు సాధారణ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన, వారు పాటించవలసిన నియమాలు, బాధ్యతలు గురించి వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ, నేషనల్ హైవే విభాగం, ఎన్‌జీఓలు తదితర ప్రభుత్వ విభాగాలు 30రోజుల పాటు పాల్గొననున్నాయి. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి చందన ఆదేశాల మేరకు, మార్కాపురం పరిధిలో మొదటి రోజు జనవరి 1లో భాగంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. మోటార్ వాహన చట్టం సెక్షన్ 185 ప్రకారం మద్యం సేవించి వాహనం నడిపిన వారికి ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.10వేల జరిమానా లేదా రెండూ విధించవచ్చని, అలాగే సెక్షన్ 19 ప్రకారం మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తించి, ప్రజలంతా నిబంధనలు పాటించాలని అధికారులు కోరారు.

## మీ అభిమానాన్ని నేను ఎప్పటికి మరువలేను

- తెలుగుదేశం జెండాతోనే దర్శి అభివృద్ధి సాధ్యం - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**
2026 నూతన సంవత్సరం సందర్భంగా దర్శి పట్టణం ఎల్‌పీ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కడియాల రమేష్, దర్శి పట్టణంలో గురువారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజానీకానుద్దేశించి దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దర్శి ప్రజల హృదయాలలో నాకు సముచిత స్థానం ఇచ్చినందుకు మీ అభిమానిగా మీ అందరికి పేరుపేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మీలో ఒకరిగా మీకు ఏ కష్టం వచ్చినా నేనుంటాను మీ అండగా ఉంటాను. మీ కుటుంబంలో ఒకరిగా ఉండి మీ విశ్వాసాన్ని నిలబెతాను. ఎన్నికలకు ముందు వచ్చాను అయినా మీరు మీ ఆడ బిడ్డ వలె మీ కుటుంబ బిడ్డ వలె నన్ను ఆదరించారు. ఇచ్చిన మాట ప్రకారం నేను మీ మధ్య ఉంటూ దర్శి అభివృద్ధి బాధ్యత తీసుకున్నాను. గొట్టిపాటి వారసురాలుగా 45 ఏళ్లు మా కుటుంబం రాజకీయాల్లో ఉంది. ప్రజా సేవ తప్ప మాకు అవినీతి తెలియదు. అక్రమాలు చేయడం రాదు, మమ్మల్ని నమ్మి ఓట్లేసిన లక్ష మంది ఓటర్లకు మేము జవాబు దారిగా మీ సమస్యలకు మేము బాధ్యత వహిస్తూ ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నాము. దొనకొండ దశ దిశ మార్చే విధంగా, వలసలు లేని దొనకొండను చూసే లక్ష్యంగా పారిశ్రామిక అభివృద్ధి దొనకొండలో పరుగులు తీయబోతుంది. సోలార్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. ఆయుధాల తయారీ కంపెనీ దొనకొండకు రాబోతోంది. ఇలా ఉపాధి లక్ష్యంగా వలసలు లేని దొనకొండను చూడాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నానని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. తిరిగి తెలుగుదేశం జెండా ఎగురవేసే వరకు ప్రతి కార్యకర్త ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగిరేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. మేము వైద్య వృత్తిలో బిజీగా ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కష్టాలు తీర్చే బాధ్యత తీసుకున్నాము. నేను, నా భర్త లలిత్ ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటున్నాం. వారంలో ఐదు రోజులు మీతో ఉంటూ మీకే కష్టం వచ్చినా, ఏ ఆనందం వచ్చినా మేము మీ కుటుంబ సభ్యులు వలె మీతో ఉంటున్నాం. అందుకే మరింత బాధ్యత 2026లో దర్శి రూపురేఖలు మార్చే దిశగా నా కృషి అధికంగా ఉంటుందని మాట ఇస్తున్నాను. నాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన అశేష జనవాహినికి, అధికార యంత్రాంగానికి టీడీపీ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కుటుంబ సభ్యులకు, కూటమి నేతలకు , నాయకులకు కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి సొసైటీ బ్యాంకు చైర్మన్ శేఖర్ పంతులు, దర్శి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు

- నూతన సంవత్సర వేడుకలలో బూచేపల్లి
- భారీగా హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు
- ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి




**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**
దర్శినియోజకవర్గ శాసనసభ్యులు వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దర్శి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు మధ్య వైసీపీ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద తమ నేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలను ఉద్దేశించి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ 2026 సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తలు శివ ప్రసాద్‌రెడ్డికి బూచేపల్లి నందనమ్మకి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకి దండలు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. తండ్రి గారైన బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయ సాధన కోసం పేద ప్రజల కోసం నియోజకవర్గ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయ సాధన కోసం పని చేస్తామన్నారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, చైర్మన్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న ఎంపిపి,ఎంపిడివోలు



**కొరిశపాడు, జనవరి 1,ప్రభాతవార్త**
నూతన సంవత్సర వేడుకలను కొరిసపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి,ఎంపీడీవో ఆర్ రాజ్యలక్ష్మిలు ఎంపీడీవో కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బందితో కలిసి కేకును కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ నూతన సంవత్సర ప్రారంభవేడుకలలో వారితోపాటు డిప్యూటీ ఎంపీడీవో చంద్రసేన్, సూపర్నెంట్ శోభారాణి, పంచాయతీ రాజ్ ఏ ఈ ప్రసాద్, వెలుగు ఏపీఎం మాణిక్యరావు, టిడిపి నాయకులు సాదినేని మస్తాన్రావులతోపాటు మండల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు





**కొరిశపాడు, జనవరి 1,ప్రభాతవార్త**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలోని బొడ్డు వానిపాలెం గ్రామ సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య టిడిపి నాయకులు పలువురు ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఉదయం గ్రామ సచివాలయంలోని సిబ్బందికి తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన ప్రెజర్ కుక్కర్లను స్వీట్లను నూతన సంవత్సర సందర్భంగా పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు, మేదర మెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ లను కలిసి బొకేలను స్వీట్లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిలకలూరిపేట లోని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కార్యాలయానికి వెళ్లి, ఆయన పి ఎ కె శ్రీనివాసరావుకి పుష్పగుచ్చాలను అందించి, నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట టిడిపి నాయకులు చింతం సుబ్బారావు మండల ఎస్సీ సెల్ నాయకులు గండే ఏజెస్కేల్ పులిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు బధిర విద్యార్థులు శుభాకాంక్షలు



**అద్దంకి, జనవరి 1, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును అద్దంకిలోని చైతన్య బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర సందర్భంగా కలిసారు.ఈ సందర్భంగా బదిర విద్యార్థినీ, విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, ప్రకాశం జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎఎంసి వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**అద్దంకి, జనవరి 1, ప్రభాతవార్త**
అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావుకు నూతన సంవత్సర సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానికమార్కెట్ యార్డు కార్యాలయం లో వైఎస్ నాగేశ్వరరావును పలువురు కలిసి బోకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగరకొండ ఆలయాలలో పూజలు చేసిన చింతలపూడి



**అద్దంకి, జనవరి 1, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ దంపతులు నూతన సంవత్సర సందర్భంగా గురువారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయాలను సందర్శించి,పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాలలో వీరికి పూజారులు అశ్వీరచనాల ను, తీర్థప్రసాదాలను స్వామివారి అశీస్సులను తెలియజేశారు.

## జర్నలిస్టులకు చింతలపూడి హెల్త్ కార్డులు పంపిణీ



**అద్దంకి, జనవరి 1, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ గురువారం అద్దంకిలోని వైసిపి కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అద్దంకి ప్రాంత జర్నలిస్టులకు తన పల్నాడు హస్పటల్ నుండి ఉచిత వైద్యసేవలను అందించేందకుగాను హెల్త్ కార్డులను పలువరు జర్నలిస్టులకు అందజేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

- లీడర్స్‌యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలి - ప్రతి సమస్యను అప్‌లోడ్ చేయాలి
- కార్యకర్తలకు డాక్టర్ చింతలపూడి సూచన





**అద్దంకి, జనవరి 1, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటానని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త డాక్టర్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ బరోసా ఇచ్చారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అద్దంకిలోని వైసిపి కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలకు తాను అండగా వుంటానని, కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. కష్టం వచ్చినా, ఇబ్బంది వచ్చినా, సమస్య వచ్చినా, నిరంతరం కార్యకర్తలనే వెన్నంటి వుంటానని అశోక్ కుమార్ హామీ ఇచ్చారు.గత రెండు సంవత్సరాలుగా అద్దంకి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి లీడర్స్ యాప్‌ను విడదల చేశారని, ఈ యాప్‌ను ప్రతి కార్యకర్త డౌన్ లోడు చేసుకొని ప్రతి సమస్యను ఆ యాప్‌లో పరిష్కారం కొరకు ఆప్‌లోడ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌ను కలిసి శాలువాలు, బోకేలుతోపాటుపూలమాలలతో ఆయనను అభినందించి,నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అద్దంకిలో సైబర్ నేరాగాళ్ళ వలలో చిక్కిన రిటైర్డు ఉద్యోగి

- కోటి రూపాయలకు పైగా ఉద్యోగి నుండి నేరగాళ్ళు స్వాహా

**అద్దంకి, జనవరి 1,ప్రభాతవార్త**
ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్ళ నేరాలకు అంతులేకుండా పోతుంది. వీరి వలలో నిరక్షరాస్యులే, లేక పరిజ్ఞానం లేనివారో, పడ్డారంటే అశ్చర్యపోనవసరంలేదు. అయితే సాక్ష్యాత్తు రిటైర్డు ఉద్యోగులు, విద్యావంతులు, వారి వలలో చిక్కడం విశేషం. సైబర్ నేరగాళ్ళు తమ తెలివితేటలను ఉపయోగించి, వారు ఎంపిక చేసుకున్న కొందరు వ్యక్తులను భయభ్రాంతులకు గురిచేసి, వారి నుండి పెద్ద మొత్తంలో దోచేస్తున్నారు. ఈ నేపద్యంలో అద్దంకిలోని ఒక రిటైర్డు ఉద్యోగినుండి మీరు కొందరి వ్యక్తుల నేరాలలో పాలిభాగమై వున్నారని, వారి నేరాల దర్యాప్తులో మీ అధార్‌కార్డు లభించిందని, నేను డిఐజిని మాట్లాడుతున్నానని, మిమ్మలను, మీకుటుంబ సభ్యులను డిజిటల్ అరెస్టు చేస్తామని, భయభ్రాంతులకు గురిచేసినట్లు సమాచారం. ఈ నేపద్యంలో సదరు రిటైర్డు ఉద్యోగి, కోటి రూపాయలకు పైగా నగదును సైబర్ నేరగాళ్ళుకు సమర్పించుకున్నారు. తీరా సదరు రిటైర్డు ఉద్యోగి పరిశీలన చేసుకున్న తరువాత తాను సైబర్ నేరగాళ్ళ పన్నాగంలో చిక్కానని తెలుసుకొని, అవాక్ అవ్వడం ఆయన వంతు అయింది. అనంతరం ఈ సంఘటనపై ఇది సైబర్ క్రైం అని గుర్తించి, అటు ఒంగోలు, విజయవాడ సైబర్ నేరాల పరిశీలన చేసే పోలీసులకు రిటైర్డు ఉద్యోగి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై సదరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

02-1Pg5 9_02-1Pg5.qxd 01/Jan/26 11:02 PM Page 1






## క్రాన్స్‌మోంటానా రిసార్ట్‌లో

# భారీ అగ్నిప్రమాదం

## 40 మందికిపైగా మృతి

**బెర్న్, జనవరి 1:** స్విట్జర్లాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు తీవ్ర విషాదాంతమయ్యాయి. క్రాన్స్ మోంటానా అనే ప్రముఖ లగ్జరీ స్కీ రిసార్ట్‌లోని ఓ బార్‌లో గురువారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. లీ కాన్స్టెలేషన్ అనే బార్‌లో పర్యాటకులు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందగా, అనేకమంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో బార్‌లో 100 మందికి పైగా పర్యాటకులు ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 1:30 గంటల ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. వాలిస్ కంటోన్ పోలీసుల వివరాల ప్రకారం పేలుడు ధాటికి మంటలు చెలరేగాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీస్ ప్రతినిధి గేటన్ లాథియన్ వార్తా సంస్థలకు వివరించారు. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువ మంది సెలవుల కోసం వచ్చిన విదేశీ పర్యాటకులేనని ఆయన పేర్కొన్నారు. మరోవైపు స్థానిక పత్రిక లీ నోవెల్లిస్ట్ కథనం ప్రకారం ఈ ప్రమాదంలో దాదాపు 40 మంది మరణించారని, 100 మందికి పైగా గాయపడ్డారని అంచనా వేస్తున్నారు. అయితే మరణాల సంఖ్యపై పోలీసుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఓ సంగీత కచేరీ సందర్భంగా కాల్చిన బాణసంచా వల్లే మంటలు అంటుకుని పేలుడు సంభవించి ఉండవచ్చని స్విస్ మీడియా సంస్థ బ్లిక్ అనుమానం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. హెలికాప్టర్ల ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంలో నోఫ్లై జోన్ విధించారు. బాధితుల బంధువుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.

# పాక్, భారత్ అణుకేంద్ర జాబితాల మార్పిడి

## తమ దేశాల్లోని ఖైదీల వివరాలు కూడా ఇచ్చిపుచ్చుకున్న వైనం



**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత్ పాకిస్తాన్‌లు కొత్త సంవత్సరంలో కీలక అవగాహనకు వచ్చాయి. తమతమ దేశాల్లో ఉన్న అణు వ్యవస్థలు, తమ తమ దేశాల్లో ఉన్న ఖైదీల వివరాలను పరస్పరం మార్పిడిచేసుకున్నాయి. ద్వైపాక్షిక బంధం దారుణంగా క్షీణించడం, గత మేనెలనుంచి కూడా రెండుదేశాల సంబంధాలు అథమస్థాయికి చేరుకున్న తరుణంలో ఈ కీలక పరస్పర మార్పిడి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఖలీదా జియా అంత్యక్రియలకు వెళ్లిన భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ ఆయాజ్ సాదిక్‌తో భేటీ అయి పరస్పరం చర్చించారు. రెండుదేశాలమధ్య కీలక ఉన్నతస్థాయి ప్రతినిధులు కలుసుకోవడం కూడా ఇదే మొదటిసారి. ఆపరేషన్ సింధూర్ తర్వాత అటు పాక్ స్పీకర్, ఇటు విదేశాంగ మంత్రుల భేటీ కీలకంగా మారింది. న్యూక్లియర్ వ్యవస్థలపై ఎట్టిపరిస్థితుల్లోను దాడులుచేయకూడదని చేసుకున్న ఒప్పందం ప్రకారం అణు కేంద్రాల జాబితాలను రెండుదేశాలు మార్పిడి చేసుకున్నాయి. దౌత్యమార్గాలకు మాత్రమే పరిమితంచేయాలని ఆనాటి ఒప్పందంలో ఉంది. 1992 నుంచి కూడా రెండుదేశాలమధ్య ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ఈ ఒప్పందం 1988లో సంతకాలు జరిగాయి. 1991 నుంచి అమలులోకి వచ్చింది. భారత్, పాకిస్తాన్‌లు రెండుదేశాలు కూడా పరస్పరం తమ వద్ద ఉన్న అణు వ్యవస్థల వివరాలను జాబితాలరూపంలో మార్పిడిచేసుకోవాలి. ప్రతి ఏటా జనవరి ఒకటవ తేదీ ఇలా జరుగుతుంది. వరుసగా 35వ సారి కొత్తసంవత్సరంలో ఈ భేటీ జరిగినపరస్పర మార్పిడి జరిగింది. అలాగే 2008లో జరిగిన కాన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం రెండుదేశాలు కూడా తమతమ దేశాల్లో పట్టుకున్న ఖైదీల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. భారత్ మొత్తం 391 మంది పౌరఖైదీలు, 33 మంది మత్స్యకారులు తమ కస్టడీలో ఉన్నట్లు ప్రకటించింది. వీరంతా పాకిస్తానీయులేనని స్పష్టంచేసింది. అలాగే పాకిస్తాన్‌కూడా తమ వద్ద 58 మంది పౌర ఖైదీలు, 199 మంది మత్స్యకారులున్నట్లు వెల్లడించింది. వీరంతా భారతీయులేనని ప్రకటించింది. పౌరఖైదీలను పరస్పరం సత్వరమే విడుదల చేసుకోవాలని చర్చల్లో ప్రస్తావించారు. మత్స్యకారులను తమ పడవలతోసహా మార్చుకోవాలి. అలాగే శిక్షలు పూర్తిచేసుకున్న 167 మంది భారత మత్స్యకారులు, పౌర ఖైదీలను వెంటనేవిడుదల చేయాలని కోరింది. 35మంది భారత పౌరులు ఖైదీలుగా ఉన్నవారికి కాన్సులర్ యాక్సెస్ అందించాలని కోరింది. ఇప్పటివరకూ2661 మంది మత్స్య కారులు, 71 మంది పౌరులుగా ఉన్న ఖైదీలు పాకిస్తాన్‌నుంచి భారత్‌కు వచ్చారు. 2014 నుంచి ఇలా జరిగింది. 500 మందికి పైగా మత్స్యకారులు, 13 మంది పౌరఖైదీలను 2023నుంచి బదలీచేసినట్లు భారత్‌ప్రకటించింది.

## బెంగాల్ తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా

# నందినీ చక్రవర్తి



**కోల్‌కత్తా,జనవరి 1:** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర చరిత్రలోనే తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి నందినీ చక్రవర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటివరకు హోం, హిల్ అఫైర్స్ విభాగంలో అదనపు ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆమెను ప్రభుత్వం ఈ అత్యున్నత పదవికి ఎంపిక చేసింది. 1994 బ్యాచ్‌కి చెందిన నందినీ చక్రవర్తి తన మూడు దశాబ్దాల కెరీర్‌లో అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ బుధవారంతో పదవీ విరమణ చేసారు. వాస్తవానికి ఆయన గత జూన్‌లోనే రిటైర్ కావాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కోరిక మేరకు కేంద్రం ఆరు నెలల పొడిగింపు ఇచ్చింది. మరో ఆరు నెలల పొడిగింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్రంలోని డీవోపీటీ తిరస్కరించడంతో ఆయన పదవీ విరమణ అనివార్యమైంది. అయితే, మనోజ్ పంత్ సేవలను వినియోగించుకోవాలని భావించిన ప్రభుత్వం ఆయనను ముఖ్యమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. నందినీ చక్రవర్తి నియామకానికి సరిగ్గా ఒకరోజు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నియామకాల్లో కేంద్ర నిబంధనలను పక్కన పెడుతోందని, తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడానికి నిబంధనలను సడలిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే ఈ మార్పులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. నందినీ చక్రవర్తి కెరీర్‌లో కొన్ని వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా గవర్నర్ సి.వి. ఆనంద బోస్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సమయంలో రాజ్‌భవన్, రాష్ట్ర సచివాలయం (నబన్న) మధ్య జరిగిన ఘర్షణ ఆమెను వార్తల్లో నిలిపింది. అప్పట్లో ఆమెను ఆ పదవి నుంచి తొలగించాలని గవర్నర్ కోరినప్పటికీ, ప్రభుత్వం తొలుత నిరాకరించి, ఆ తర్వాత పర్యాటక శాఖకు బదిలీ చేసింది. అయితే, 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, అనుభవజ్ఞురాలైన నందినీ చక్రవర్తిని ఈ పదవిలో నియమించడం ద్వారా పాలనపై పట్టు పెంచుకోవాలని మమతా బెనర్జీ ప్రభుత్వం భావిస్తోంది.

# ఒడిశాలో అవినీతి తిమింగలం

## అడిషనల్ తహసీల్దార్ ఇంట్లో విజిలెన్స్ అధికారుల సోదాలు

## రూ.73.66 లక్షల నగదు, భారీగా స్థిరాస్తుల దస్త్రాలు సీజ్

## నిందితుడు అరెస్టు, ప్రత్యేక కోర్టుకు తరలింపు, రిమాండ్



**భువనేశ్వర్, జనవరి 1:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణపై ఒడిశా రెవెన్యూ శాఖలో అదనపు తహసీల్దార్ ఇంట్లో విజిలెన్స్ అధికారులు చేశారు. రూ.73.66 లక్షల నగదు, 560 గ్రాముల బంగారం, భారీగా స్థిరాస్తులు, బ్యాంకుల్లోనూ, పోస్టాఫీసులోనూ భారీగా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. నగదుతోపాటు స్థిరాస్తుల దస్త్రాలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటన కటక్ జిల్లాలోని బారంగ్‌లో జరిగింది. అదనపు రెవన్యూ అధికారి జితేంద్ర కుమార్ పాండా ఇంటితోపాటు, అతని బంధువుల ఇంట్లోనూ విజిలెన్స్ అధికారులు సోదాలు చేశారు. తాళం వేసిన ఓ ఇంట్లో సోదాలు చేయగా, రూ.70 లక్షల నగదు వెలుగు చేసింది. అది జితేంద్రకుమార్ పాండా అత్తగారిల్లుగా గుర్తించారు. రూ.560 గ్రాముల బంగారం, రూ.36.97 లక్షలకు పైగా విలువైన బ్యాంక్, పోస్టల్ డిపాజిట్లు, రూ.23.40 లక్షల విలువైన లగ్జరీ కారు, నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు లెక్కల్లో చూపని స్థిరాస్తులను విజిలెన్స్ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. భువనేశ్వర్‌లోనే మూడు ట్రిపుల్ స్టోరీ బిల్డింగ్‌లు, రెండు బీహెచ్‌కే ఫ్లాట్ ఉన్నది. ఖోర్ధా జిల్లాలో డబుల్ స్టోరీ బిల్డింగ్ ఉన్నది. నాలుగు ఖరీదైన ప్లాట్లు ఉన్నాయి. భువనేశ్వర్‌లోని చాలా సంపన్నమైన ప్రాంతంలో ఆ ప్లాట్లు ఉన్నాయి. మరో లొకేషన్ నుంచి 7 లక్షల నగదు, వంద గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఎస్బీఐ బ్యాంకుకు చెందిన లాకర్ వివరాలను సేకరిస్తున్నారు.

# దేశ సమగ్రతకు మతసామరస్యమే ప్రధానం

## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, జనవరి 1:** సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ భారత్‌లో నివసిస్తూ వందేమాతరం అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# బంగ్లా మరింత చీకటిలోకి

## ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీ ప్రధాని షేక్ హసీనా

**న్యూఢిల్లీ, జనవరి 1:** అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ తీవ్రతీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ సోషల్‌మీడియాలో షేక్ హసీనా సందేశాన్ని ఇచ్చారు. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారని హసీనా పేర్కొన్నారు. ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు. మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు. ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తామని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# గోల్డ్ స్మగ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు

## - రూ.3.89 కోట్ల విలువైన 3.05 కేజీల బంగారు స్వాధీనం

ముంబై, జనవరి 1 : ముంబై ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారు స్మగ్లింగ్ ముఠాను డీఆర్ఐ అధికారులు రట్టు చేశారు. నీటి గ్లాసులో దాచిపెట్టిన 3.05 కిలోల 24 క్యారెట్ల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విలువ రూ.3.89 కోట్లు. డీఆర్ఐ అధికారులు బుధవారం రాత్రి ముంబై ఛత్రపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. బహ్రెయిన్ నుండి వచ్చిన ఒక భారతీయుడిని అదుపులోకి తీసుకుని అతని వస్తుసామగ్రిని సోదా చేయగా, అతని బ్యాగులో మైనపు రూపంలో బంగారు ధూళి ఉన్న పన్నెండు గుళికలు బయటపడ్డాయి.

# సంక్షిప్తంగా..

## పాక్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులు

**ఇస్లామాబాద్, జనవరి 1:** భారత్-పాకిస్థాన్‌లు తమ దేశాల్లోని అణుస్థావరాల జాబితాను పరస్పరం పంచుకున్నాయి. ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడి చేయకూడదనే ఒప్పందంలో భాగంగా ఈ మేరకు వివరాల మార్పిడి చేసుకున్నాయి. గత యేడాది సైనిక ఘర్షణలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమైనప్పటికీ.. ఈ ప్రక్రియ కొనసాగింది. అదేవిధంగా తమ కస్టడీలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల వివరాలూ పంచుకున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. 'భారత్, పాకిస్థాన్‌లు తమ అణు స్థావరాల జాబితాలను పంచుకున్నాయి. దౌత్యమార్గాల ద్వారా ఇరు దేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేశాయి. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 35వ సారి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అణు స్థావరాల విషయంలో 1988 డిసెంబరు 31న భారత్, పాక్‌లు సంబంధిత ఒప్పందంపై సంతకం చేశాయి. 1991 జనవరి 27న ఇది అమలులోకి వచ్చింది.

# రష్యాపై డ్రోన్ దాడి



## - 24 మంది మృతి, 50మందికి పైగా గాయాలు

## - నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

## - ఇది ఉక్రెయిన్ పనే: మాస్కో ఆరోపణ

**మాస్కో, జనవరి 1:** రష్యా నియంత్రణలోని ఖేర్సన్ ప్రాంతంలో భారీగా డ్రోన్ దాడులు జరిగాయి. నూతన సంవత్సర వేడుకల జరుగుతున్న ఓ ఆవాసంపైనా డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఖేర్సన్ రీజియన్‌లోని నల్ల సముద్రం తీరంలో ఉన్న ఖోర్లీ గ్రామంలో కేఫ్ అండ్ హోటల్‌పై డ్రోన్ల దాడి జరిగింది.ఆ సమయంలో అక్కడ న్యూఇయర్ సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. ప్రజలంతా పార్టీని ఎంజాయ్ చేస్తున్నారు. అదే అదునుగా ఉక్రెయిన్ దాడికి దిగింది. ఈ దాడిలో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఈ విషయాన్ని ఖేర్సన్ గవర్నర్ వ్లాదిమిర్ సాల్డో వెల్లడించారు. ఉక్రెయినే ఈ దారుణానికి పాల్పడిందని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వ్లాదిమిర్ సాల్డో తెలిపారు. అర్ధరాత్రి వేళ పౌరులే లక్ష్యంగా జరిగిన ఈ ఘటన అత్యంత క్రూరమైనదిగా అభివర్ణించారు.

## బిఎండబ్ల్యూ కార్ల టెండర్‌ను రద్దు చేసిన లోక్‌పాల్



**న్యూఢిల్లీ, జనవరి 1:** అవినీతి నిరోధక అంబుడ్స్‌మెన్ లోక్‌పాల్ ఒక్కొక్కటి రూ.70 లక్షల విలువైన ఏడు బిఎండబ్ల్యూ కార్ల కొనుగోలుకు టెండర్ ఆహ్వానించడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. దీంతో అంబుడ్స్‌మెన్ వెనక్కి తగ్గింది. ఆ కార్ల టెండర్‌ను రద్దు చేసింది. లోక్‌పాల్ చైర్మన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఖాన్విల్కర్ సహా ఏడుగురు జ్యుడీషియల్, నాన్ జ్యుడీషియల్ సభ్యుల కోసం కొన్ని నెలల క్రితం కార్ల టెండర్‌ను లోక్‌పాల్ ఆహ్వానించింది. ఎంపికైన విక్రయదారు బిఎండబ్ల్యూ కార్లను నడిపే విధానంపై ఏడు రోజులు తమ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలని, ఈ ఖర్చును వారే భరించాలని షరతు విధించింది. దాంతో విమర్శలు వ్యక్తమయ్యాయి.

# 'బ్యాడ్‌బాయ్ బిలియనీర్స్'..

# నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌కు కోర్టు స్టే ఎత్తివేత




**హైదరాబాద్, జనవరి 1:** ఐటీ దిగ్గజం సత్యం కంప్యూటర్స్ వ్యవస్థాపకుడు రామలింగరాజుకు కోర్టులో చుక్కెదురైంది. నెట్‌ఫ్లిక్స్ ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన బ్యాడ్ బాయ్ బిలియనీర్స్: ఇండియాడాక్యుమెంటరీ సిరీస్‌లో సత్యం కుంభకోణం ఎపిసోడ్ స్ట్రీమింగ్‌పై ఐదేళ్లుగా ఉన్న స్టేను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఎత్తివేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నాలుగో ఎపిసోడ్ రైడింగ్ ది టైగర్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, సుబ్రతా రాయ్, రామలింగరాజుల ఆర్థిక నేరాలపై ఒక ఇన్వెస్టిగేటివ్ సిరీస్‌ను ప్రకటించింది. తన ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని, తనపై జరుగుతున్న విచారణ ప్రభావితం అవుతుందని రామలింగరాజు 2020 సెప్టెంబర్‌లో హైదరాబాద్ కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో కోర్టు స్టే ఇవ్వడంతో మిగిలిన మూడు ఎపిసోడ్లు విడుదలైనప్పటికీ సత్యం ఎపిసోడ్ మాత్రం నిలిచిపోయింది. ఈ కేసును సుదీర్ఘంగా విచారించిన సిటీ సివిల్ కోర్టు అదనపు ప్రధాన న్యాయమూర్తి తుది తీర్పు వెలువరించారు. ఈ డాక్యుమెంటరీ కేవలం పబ్లిక్ రికార్డులు, వార్తా పత్రికల్లో వచ్చిన సమాచారం, లిఖితపూర్వక పత్రాల ఆధారంగానే రూపొందించబడిందని కోర్టు అభిప్రాయపడింది.

ఇందులో రామలింగరాజు వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసే ప్రయత్నం జరగలేదని, ప్రజలకు ఒక చారిత్రక ఆర్థిక మోసం గురించి వివరించడమే దీని ఉద్దేశమని నెట్‌ఫ్లిక్స్ వాదనతో కోర్టు ఏకీభవించింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు త్వరితగతిన విచారణ పూర్తి చేసిన కోర్టు, గతంలో ఇచ్చిన స్టేను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

## బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ దురంధర్‌కు కేంద్రం ఝలక్!

# మార్పులు చేసి రిలీజ్ చేయాలని ఆదేశం

**ముంబయి, జనవరి 1:** బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న తరుణంలో కేంద్రం కొన్ని మార్పులు చేయాలని ఆదేశించడంతో మార్పులతో కూడిన చిత్రాన్ని మళ్లీ వసూలుచేసారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు చిత్రంలో వివాదాస్పదంగా మారే అవకాశం ఉన్న బలోచ్ అనే పదాన్ని మ్యూట్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కొన్ని పదాలను, డైలాగులను తొలగించాలని కేంద్రం చిత్ర బృందానికి సూచించింది. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్లు దేశవ్యాప్తంగా ఉన్న థియేటర్ యాజమాన్యాలకు ఈమెయిల్స్ పంపారు. పాత ప్రింట్ స్థానంలో మార్పులు చేసిన కొత్త డిజిటల్ సినిమా ప్యాకేజీని డౌన్‌లోడ్ చేసుకుని, జనవరి 1 నుంచి ప్రదర్శించాలని కోరారు. ఇందులో రెండు పదాలను మ్యూట్ చేయగా, ఒక డైలాగ్‌ను మార్చారు. మ్యూట్ చేసిన పదాల్లో ఒకటి పాకిస్థాన్‌కు సంబంధించిన బలోచ్ కాగా, రెండో పదం, మార్చిన డైలాగ్ వివరాలు ఇంకా తెలియరాలేదు. ఉరి: ది సర్జికల్ స్ట్రైక్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం పాకిస్థాన్ సామాజిక ఘర్షణలు, ఉగ్రవాదానికి, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ఉన్న సంబంధాల నేపథ్యంలో సాగుతుంది. ఇందులో రణ్‌వీర్ సింగ్‌తో పాటు అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా, ఆర్.మాధవన్, సంజయ్ దత్ వంటి భారీ తారాగణం నటించింది. ఈ కథ వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన కల్పిత గాథ అని సెన్సార్ బోర్డు ఇప్పటికే స్పష్టం చేసింది. రాజకీయ, సామాజిక సున్నితత్వం దృష్ట్యా కేంద్రం ఈ తాజా మార్పులను సూచించినట్లు తెలుస్తోంది.

## బంగ్లాలో మరో హిందూ వ్యక్తిపై దాడి.. తీవ్రగాయాలు

**ఢాకా, జనవరి 1:** మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. తాజాగా మరో హిందువుపై మూక దాడి జరిగింది. ఈ దాడిలో సదరు వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక మీడియా వివరాల ప్రకారం.. డిసెంబరు 31న దేశంలోని షరియత్‌పూర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. 50 యేళ్ల వ్యక్తి ఖోకోన్‌దాస్‌పై ఓ బృందం దాడి చేసింది. పదునైన ఆయుధాలతో గాయపరిచింది. తర్వాత నిప్పంటించింది. ఈ దాడిలో ఖోకోన్‌దాస్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందూ వ్యక్తిపై దాడి జరగడం నెల రోజుల వ్యవధిలో ఇది నాలుగో ఘటన.

గతనెల 24న బంగ్లాదేశ్‌లోని కలిమోహర్ యూనియన్‌లో హోస్సేన్‌డంగా ప్రాంతంలో 29 యేళ్ల అమృత్ మండల్ అనే వ్యక్తిని ఓ గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే.

## ఖురాన్‌పై ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరించిన న్యూయార్కు మేయర్ మమ్దానీ



**న్యూయార్కు, జనవరి 1:** అమెరికాలోనే అతిపెద్ద నగరమైన న్యూయార్క్ పాలనా పగ్గాలను యువ డెమొక్రాట్ జోహ్రాన్ మమ్దానీ చేపట్టారు. నూతన సంవత్సరం 2026 ప్రారంభమైన తొలి నిమిషాల్లోనే ఆయన పదవీ స్వీకార ప్రమాణం చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. న్యూయార్క్ నగర చరిత్రలో ఒక మేయర్ పవిత్ర ఖురాన్‌పై ప్రమాణం చేయడం ఇదే తొలిసారి. మమ్దానీ కేవలం మొదటి ముస్లిం మేయర్ మాత్రమే కాదు, ఈ పదవిని చేపట్టిన మొట్టమొదటి దక్షిణాసియా వాసి, ఆఫ్రికా సంతతి వ్యక్తిగా కూడా రికార్డుల్లోకి ఎక్కారు.హమ్దానీ తన మొదటి ప్రమాణ స్వీకార వేడుకను అత్యంత విభిన్నంగా నిర్వహించారు. మన్హటన్ భూగర్భంలో 1945 నుంచి మూసివేసి ఉన్న చారిత్రక ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్‌ను ఈ వేడుకకు వేదికగా ఎంచుకున్నారు. ఈ నగరాన్ని నడిపించే శ్రామిక వర్గం పట్ల నాకున్న గౌరవానికి ఇది సంకేతమని వ్యాఖ్యానించారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ సమక్షంలో, తన కుటుంబ సభ్యుల మధ్య ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారంకోసం మమ్దానీ మూడు పవిత్ర ఖురాన్ ప్రతులు వాడారు.ఒకటి తన తాతగారికి చెందిన ఖురాన్ ప్రతి కాగా, రెండోది 18వ శతాబ్దానికి చెందిన, నల్లజాతీయుల చరిత్రను ప్రతిబింబించే అర్టురో షోంబర్గ్ సేకరించిన అత్యంత అరుదైన ఖురాన్ ప్రతి. మూడోది తన నానమ్మ ఖురాన్ ప్రతిని కూడా ఆయన ఉపయోగించారు. అర్ధరాత్రి జరిగిన ప్రైవేట్ వేడుక తర్వాత, గురువారం మధ్యాహ్నం 1 గంటకు సిటీ హాల్ మెట్లపై బహిరంగ ప్రమాణ స్వీకార వేడుక జరిగింది.

## చైనాలో కండోమ్స్‌పై 13 శాతం పన్ను అమలు



**బీజింగ్, జనవరి 1:** జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోన్న చైనా జననాల రేటును పెంచేందుకు ఎన్నో అవస్థలు పడుతోంది. ఇందులో భాగంగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు, ఔషధాలపై 13 శాతం పన్ను విధించింది. కొత్త సంవత్సరం (జనవరి 1 నుంచి) వేళ ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. వృద్ధ జనాభా పెరిగిపోతుండటం, ఆర్థిక వ్యవస్థ మందగమనంలో కొనసాగుతుండటం వంటి పరిస్థితుల్లో యువత పెళ్లి చేసుకొని పిల్లల్ని కనేలా చైనా ప్రభుత్వం ప్రోత్సహకాలను ప్రకటిస్తోంది.

ఈ క్రమంలో గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13 శాతం పన్ను విధిస్తూ విలువ ఆధారిత పన్ను (వ్యాట్) చట్టాన్ని ఇప్పటికే సవరించింది.

డ్రాగన్ కొన్ని దశాబ్దాల పాటు కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసింది. దాంతో ఈ ఉత్పత్తులపై 1993 నుంచి పన్ను మినహాయింపు కొనసాగింది. ఇటీవల దానిని ఎత్తివేసిన ప్రభుత్వం.. తాజాగా కొత్త పన్నును అమల్లోకి తీసుకువచ్చింది.

2-1Pg6exHMNWJQE 10_2-1Pg6exHMNWJQE.qxd 01/Jan/26 11:01 PM Page 1






# కొత్త సంవత్సరంలో సకల శుభాలు కల్పించు కైలాసనాథ

**● శ్రీకాళహస్తీరాలయానికి పోటెత్తిన భక్తజనం ● శివున్ని దర్శించుకున్న జమ్మూకాశ్మీర్ గవర్నర్ ● ఆపై రాహుకేతు దోష నివారణ పూజలు**

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త: మారుతున్న కాలం. గత కొన్నేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారు. సంప్రదాయాలు, సంస్కృతికి వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు, అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుంటున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఆంగ్ల సంవత్సరాది ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది. ఆలయాధికారులు ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు. ఒక్కసారిగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రావటంతో భక్తుల సునామిలా మారింది. వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ బాపిరెడ్డి,ఆలయ సిబ్బంది ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు. దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు.. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు.

**సాయిబాబా సన్నిధిలో..**

శ్రీకాళహస్తి పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చకులు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబా గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలసియున్న షణ్ముఖస్వామి ఆలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.




## శ్రీకాళహస్తీశ్వరాలయంలో జమ్ముకాశ్మీర్ గవర్నర్ రాహుకేతు దోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జమ్ముకార్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. జమ్ముకార్మీర్ గవర్నర్ కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి సారధ్యంలో ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, పిఆర్ఓ రవిలు వేదపండితులచే స్వాగతం పలికారు. సిన్హా ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఇఓ బాపిరెడ్డి వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక టిక్కెట్టుతో వేదపండితులను ఏర్పాటు చేసారు. పూజలు జరిపిన తరువాత వారికి స్వామి అమ్మవార్ల అలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఎఇఓ మోహన్ అందించారు.

# దీపిక అదుర్స్

**● అంధత్వం అవహేళన చేసినా... ప్రపంచాన్ని గెలిచి చూపించింది**
**● మాజీ మంత్రి రఘువీరారెడ్డి... క్రికెటర్‌కు ఘనసన్మానం**




మడకశిర టౌన్, జనవరి 1 ప్రభాతవార్త: అంధత్వం అవహేళన విధి చేసిన నుండి అంధుల మహిళ కెప్టెన్ దీపిక ప్రపంచాన్ని గెలిచి చూపించిందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. పాఠశాలకు పోతే అంధురాలని తోటిపిల్లలు గేలి చేశారు. అన్ని అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో టీ20 అంధుల క్రికెట్ కప్ కెప్టెన్ దీపిక ప్రపంచాన్నే గెలిచిందని సిడబ్ల్యూసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల అంధుల టీ20 ప్రపంచకప్ క్రికెట్‌లో సత్యసాయి జిల్లా అమరాపురం మండలానికి చెందిన కుమారి దీపికా భారతదేశ జట్టు తరపున ఆమె కెప్టెన్‌గా వ్యవ హరించారు. జట్టును విశ్వవిజేతగా నిలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆమె పేరు మారుమ్రోగిపోయింది. అయితే మడకశిర మండలం నీలకంఠాపురంలో గురువారం దీపికకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, జిల్లాపరిషత్ హైస్కూల్ సిబ్బంది కలిపి సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో దీపికా గురువు మహంతీష్ పాల్గొన్నారు. సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, దేశానికి పేరు తెచ్చిన ఆమెను అభినందించారు. ముఖ్యంగా కర్ణాటకలో సమర్థనం ఫౌండేషన్ పేరుతో దివ్యాంగులకు సేవలందిస్తున్న దీపిక గురువు మహంతీష్‌ను కొనియాడారు. ఎవరైనా సరే ఒక ఉన్నతస్థానానికి ఎదిగారంటే దానికి కారణం గురువేనన్నారు. ఆయన దివ్యాంగుల కోసం 29 పాఠశాలలు నిర్వహిస్తున్నారన్నారు. వీటి ద్వారా 10000మంది దివ్యాంగులను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే ఎన్నో అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో ఆడి భారత దేశపు ఖ్యాతిని వ్యాపింపజేసిన దీపికకు కేంద్ర ఆదాయపన్నుల శాఖలో ఉద్యోగాన్ని ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు రఘువీరారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**దీపిక సేవానిరతి భేష్**

తాను మంత్రిగా ఉండగా తన నియోజవర్గంలోని పల్లెపల్లెకు తారు రోడ్డును వేయించామని రఘువీరారెడ్డి గుర్తు చేశారు. కానీ అమరాపురంలోని పల్లెకు రోడ్డు వేయడం తన చేతకాక పోయింది... కానీ నిరుపేద అయిన అమ్మాయి దీపిక ఉప ముఖ్యమంత్రిని కలిసినప్పుడు మీకు ఏం కావాలి కోరుకోమంటే తన సొంతానికి ఏమీ కోరకుండా తన ఊరికి రోడ్డు కావాలని నిస్వార్థంతో కోరడం అమ్మాయి సేవానిరతికి నిదర్శనమన్నారు. ఆరున్నర కోట్ల రూపాయలు రోడ్డు కోసం సాధించుకు వచ్చిందని కొనియాడారు.. అందుకు కరతాళ ధ్వనులతో అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా ఎప్పుడూ తాము సంపాధించడమే కాదు తోటివారికి సహాయపడాలని కోరారు. ఆ అమ్మాయి కలెక్టర్ కావాలనే ఆకాంక్ష ఉందని పాస్ చేయించే శక్తి తమకు లేదని.. పట్టుదలతో చదివి సాధించాలని అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం దీపికకు లక్ష రూపాయలు, సమర్థనం ఫౌండేషన్‌కు లక్ష రూపాయలు చెక్కులు అందజేశారు. గురువే దైవం అని దీపిక అన్నారు. కన్ను లేదని ఊరిలోనే అవమానాలు ఎదుర్కొన్నానని తమ తల్లిదండ్రులు కూలికి పోయి చదివించారని దీపిక చెప్పారు. అమ్మనాన్నలు కూలికి పోయి పరీక్ష ఫీజలు కట్టారని ఆవేదనతో తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమను చదివిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయక చదవాలని విద్యార్థులను కోరారు. ఈ సమయంలో సమర్థనం ఫౌండేషన్ నా గురువు మహంతీష్ తన లోని ఆసక్తి గమనించి అటువైపుగా ప్రోత్సహించడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఇది విజయం గురువుకు అంకితమన్నారు.

## స్వర్ణ పంచాయతీ పోర్టల్‌తో సత్ఫలితాలు

**● ఆన్‌లైన్‌లో రూ.200 కోట్ల పన్ను రాబడి**




విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ పంచాయతీల్లో చేపట్టే పన్నుల వసూళ్లలో అక్రమాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ సత్ఫలితాలను ఇస్తోంది. ఆన్‌లైన్ ద్వారా ఇప్పటికే రూ.200 కోట్ల మేర పన్నులు పంచాయతీరాజ్ ఖాతాకు చేరాయి. పన్ను వసూళ్లలో పారదర్శకత కోసం గ్రామాల్లోని ఆస్తులను కంప్యూటరీకరణ చేయడంలో భాగంగా రాష్ట్రంలోని 13వేల పంచాయతీల్లో 88లక్షల అసెస్‌మెంట్లను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఏ ఆస్తికి ఎంత పన్ను వసూలు చేయాలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో నిక్షిప్తం చేశారు. పంచాయతీలకు చెల్లించాల్సిన డిమాండ్ నోటీసులు కుటుంబాల యజమానుల ఫోన్లకు పంపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.1,052 కోట్ల మేర పన్నులు ఆన్‌లైన్ ద్వారానే చెల్లించే వెసులుబాటు కల్పించారు. డబ్బులు చెల్లించిన వెంటనే ఆ మొత్తానికి రశీదు అందుతోంది. వాట్సాప్, ఫోన్‌పే, పేటీఎం తదితర యాప్‌ల ద్వారా కూడా ఈ పన్నులు చెల్లించే అవకాశం లభించింది. పన్ను వసూళ్లలో ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. పౌరులు చెల్లించే ప్రతిపైసాకు జవాబుదారీగా స్వర్ణ పంచాయతీ నిలుస్తోంది. పంచాయతీల్లో ఎంతమేర పన్నులు వసూళ్లు అవుతున్నాయి? ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానిపై మొన్నటివరకూ కాకి లెక్కలు చూపించేవారు. వసూలు చేసే పన్నులకు లెక్కపక్కా లేకపోవడంతో నిధులు భారీగా దుర్వినియోగమయ్యేవి. ఈ నేపథ్యంలో అందుబాటులోకి తెచ్చిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ పన్నులకు రక్షణగా నిలిచింది. దీంతో పాటు పన్నుల వసూళ్ల శాతం కూడా పెరగనుంది. అలాగే ఏ పంచాయతీకి ఎంత పన్ను వసూలైందో ఆన్‌లైన్‌లో ఎవరైనా చూసుకునే వెసులుబాటు కల్పించారు.

# తాడిపత్రి బాగు కోసం జె.సి ప్రభాకర్‌రెడ్డి దీక్ష

**● దీక్ష వల్ల 50శాతం సక్సెస్ అయ్యా: మునిసిపల్ చైర్మన్**



తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త: తాడిపత్రి బాగుకోసం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి జనవరి 1న నిరాహార దీక్ష చేయడం అనంతపురం జిల్లాలో సంచలనంగా మారింది. తాడిపత్రి మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో మున్సిపాలిటీ ఆస్తుల వివరాలు ప్రజలకు తెలపాలని దీక్ష చేపట్టిన జె.సి ప్రభాకర్‌రెడ్డి దీక్ష వల్ల 50శాతం విజయవంతం అయ్యానని ప్రకటించారు. గాంధీ సర్కిల్‌లో జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి బాగు కోసం దీక్ష చేపట్టి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు చేయాల్సిన పనులపై కరపత్రాన్ని తయారు చేయించి గురువారం ఉదయం 10 గంటలకు దీక్ష చేపట్టి సాయంత్రం 5 గంటలకు విరమించారు. ఉదయం దీక్ష చేపట్టినప్పుడు 20శాతం మంది మాత్రమే గమనించారని, సాయంత్రం అయ్యేసరికి 50శాతం ప్రజలు చర్చించుకుని తాను చేపట్టిన దీక్ష గురించి మాట్లాడుకున్నారని దీనివల్ల తాను సక్సెస్ అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం వేడుకలు ప్రజలందరూ చేసుకుంటున్నారని కొన్ని కట్టుబాట్లు చేసుకుంటే ప్రజలందరూ సంతోషంగా ఉంటారన్నారు. అనంతపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్ వద్ద చెత్త భారీగా వేశారని దాన్ని ఎలా తొలగిస్తారో అధికారులకు అర్థం కావడం లేదన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ఆ పరిస్థితి లేదన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో కొద్ది శాతం వెనుకబడి ఉందని ప్రస్తుతం ఆ లోటును పూర్తి చేయడం జరిగిందన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయం, ఎంత ఖర్చు అవుతోందో ప్రజలకు తెలపాలని ఫ్లెక్సీ వేశామన్నారు. స్వయం సహాయక సంఘాల పేరుతో బ్యాంకులో రుణం తీసుకొని హిటాచిని కొన్నామని, ఆ హిటాచిని మున్సిపాలిటీకి అద్దెకు ఇచ్చి వచ్చే ఆదాయం ద్వారా బ్యాంకు రుణం తీర్చి, మిగిలిన మొత్తాలను స్వయం సహాయక సంఘాలకు ఇస్తామన్నారు. తన దీక్ష గురించి తాడిపత్రి పట్టణంలో చర్చ మొదలైందన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ ఎక్కడా లేదని చెత్తను గార్బేజి వాహనాల్లో ప్రజలు వేస్తున్నారన్నారు. ప్రజలందరికీ మున్సిపాలిటీపై అవగాహన కల్పించడానికి దీక్షను చేసినట్లు పేర్కొన్నారు. 2026 సంవత్సరం చివరికల్లా తాడిపత్రిని నెంబర్-1 మున్సిపాలిటీగా చేస్తామన్నారు. భూగర్భ నీటి వ్యవస్థ ద్వారా వచ్చిన నీటిని శుద్ధి చేసి పట్టణ సమీపంలోని ఆర్జాస్ స్టీల్ ప్లాంట్‌కు సరఫరా చేసి ఆదాయం చేకూర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 270 ఎకరాలు మున్సిపాలిటీకి ఆస్తిగా ఉందన్నారు. దాదాపు 2 వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని, సంవత్సరానికి 3 కోట్ల రూపాయలు మున్సిపల్ రూముల ద్వారా అద్దె వస్తోందన్నారు. మున్సిపాలిటీకి వస్తున్న అద్దె మరో కోటి రూపాయలు ఎక్కువ వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సోలార్‌ను ఏర్పాటు చేసి 26 లక్షల రూపాయలు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. శానిటేషన్ ద్వారా మరో 25 లక్షల రూపాయల ఆదాయం వచ్చేలా వనరులు సమకూర్చుకుందామని తాడిపత్రి ప్రజల అభివృద్ధి కోసమే తాము ఈ ప్రయత్నం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

**● మొత్తం రూ. 5.50 కోట్ల సొత్తు రికవరీ ● సత్యసాయి జిల్లా ఎస్పి సతీష్ కుమార్ వెల్లడి**



హిందూపురం, జనవరి 1 ప్రభాతవార్త: ఐదు నెలల కిందట దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 12 కేజీల బంగారు భారీ దోపిడీ కేసును హిందూపురం పోలీసులు ఛేదించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం హిందూపురం ఆప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గతేడాది జులై 27న హిందూపురం మండలం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న తూముకుంట పారిశ్రామిక వాడలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు దోపిడీ జరిగింది. ఈ ఘటనలో దాదాపు 12 కేజీల బంగారు ఆభరణాలు, లక్షలాది రూపాయల సొమ్ము చోరీ జరిగింది. డి.ఎస్.పి మహేష్ నేతృతంలో అప్గ్రేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, పోలీస్ బృందం పెద్ద ఎత్తున ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి విచారణ చేపట్టి రెండు నెలల కిందట రెండు కేజీల బంగారం రికవరీ చేశారు. ఈ క్రమంలో ఈ కేసు విచారణను మరింత ముమ్మరం చేశారు. కాగా ఏడాది కిందట కోయంబత్తూర్ జైలులో హర్యానాకు చెందిన అనిల్ కుమార్, రాజస్థాన్ చెందిన ఇషార్ ఖాన్ మధ్య స్నేహం ఏర్పడి భారీ దోపిడీలు చేయాలని నిర్ణయించారు. వీరిద్దరూ జైలు నుంచి విడుదలయ్యాక ఒక ద్విచక్ర వాహనం తీసుకొని ఐదు ఆరు నెలలపాటు 14000 కిలోమీటర్ల వరకు వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహించి చివరకు హిందూపురం సమీపంలోని తూముకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను సెలెక్ట్ చేసుకున్నారు. వీరిద్దరూ ఇక్కడ దోపిడీకి పాల్పడి బెంగళూరు మీదుగా ఢిల్లీకి పారిపోయారు. విచారణలో అనిల్ కుమార్ పోలీసులకు చిక్కడంతో మొదట్లో రెండు కేజీల బంగారం రికవరీ అయింది. ఈ విషయం తెలుసుకొని తనను కూడా ఏపీ పోలీసులు అరెస్టు చేస్తారన్న భయంతో ఇషార్ ఖాన్ ఓ పాత కేసులో అక్కడి పోలీసులకు లొంగిపోయి జైలుకు వెళ్లాడు. అక్కడి కోర్టులో పిటి వారింట్‌ను వేసి అతడిని అదుపులోకి తీసుకొని విచారణ నిర్వహించామని ఎస్పీ చెప్పారు. తన బ్యాచ్ మెంట్ ఐపీఎస్‌ల సహకారంతో, అక్కడి స్థానిక పోలీసుల సహకారంతో కేసును చేదించామని చెప్పారు. ఇతడి నుంచి మూడున్నర కేజీల బంగారం రికవరీ చేశారు. కాగా చోరీ అయిన దాదాపు 12 కేజీలలో కరిగించిన తర్వాత బంగారం 10.3 కేజీలు అయిందని చెప్పారు. ఇప్పటిదాకా మొత్తం 5.5 కేజీల బంగారం రికవరీ చేశామని అన్నారు. నేపాల్‌లో అనిల్ కుమార్ జూదం ఆడి భారీగా ఖర్చు చేశాడని, మరోవైపు ఇషార్ కాన్ రెండు జెసిబిలు కొని ఇంటి నిర్మాణం తన ప్రాంతంలో చేపట్టాడన్నారు. మిగిలిన సొత్తు రికవరీకి కోసం ప్రాపర్టీ అటాచ్మెంట్ చేసేందుకు ఆ రాష్ట్రాల ప్రభుత్వాలతో ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఈ కేసును చాలెంజిగా తీసుకొని చేదించిన డిఎస్‌పి మహేష్, సిఐ ఆంజనేయులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంకుల్లో వాచ్‌మెన్‌లను నియమించుకోవాలని, అలారం ఏర్పాటు చేసుకొని, సీసీ కెమెరాల హార్డ్ డిస్కును తగిన విధంగా భద్రత పరుచుకునేందుకు బ్యాంకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా అనుమానితులపై సమాచారం ఉంటే పోలీసులకు చెప్పాలని ఎస్పీ కోరారు.

## స్త్రీశక్తి అమల్లో సిబ్బంది కృషి అభినందనీయం

**- ఆర్టీసీ వి.సి. ఎండి ద్వారకా తిరుమల రావు**

సచివాలయం, జనవరి 1 ప్రభాతవార్త: 2025 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "స్త్రీశక్తి పథకం అమల్లో మన సిబ్బంది కృషి అభినందనీయమని తద్వారా ప్రభుత్వానికి ఆర్టీసీ పట్ల మంచి నమ్మకం కలిగిందని అదే ఎప్పటికీ నిలబెట్టుకుంటూ మున్ముందు కూడా అందరూ అంకితభావంతో పని చేయాలని సంస్థ విసి ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం ఆర్టీసీ హౌస్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి, ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈఏడాది కూడా ఎండిగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. 2025లో ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చేందుకు అంగీకారం తెలపడమే కాకుండా ఇప్పటికే చాలా మందికి ప్రమోషన్లు ఇవ్వడం కూడా జరిగిందని వారంతా మరింత ఉత్సాహంతో పనిచేస్తారని నమ్ముతున్నట్లు తెలిపారు. త్వరలో 1500ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని మొదటగా రాజమండ్రి పుష్కర సమయంలో వాటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆ దిశగా చార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ద్వారకా తిరుమలరావు తెలిపారు. చివరగా ఈ నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానిస్తున్నామని ఇదే ఉత్సాహంతో సంస్థ అభివృద్ధికి, ప్రతి ఉద్యోగి తమ గురుతర బాధ్యతలు నిర్వర్తించాలని, ఈ కొత్త సంవత్సరం కూడా అందరికీ మంచి జరగాలనే ద్వారకా తిరుమలరావు అశాభావం వ్యక్తంచేశారు.

సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వి.రవి వర్మ, ఎఫ్ఏ అండ్ సీఏఓ ఎన్. సుధాకర్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్ మధు, ఆర్టీసీ హౌస్ అధికారులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, విజయవాడ పిఎన్ బిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సిఎస్‌కు జాస్తి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను వెలగపూడిలోని సచివాలయంలో అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సియస్‌కు పూల మొక్క బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రంలో ఎంతో సమర్థవంతంగా అనేక కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. కావలికి చెందిన శ్రీ శైవ క్షేత్ర శివశక్తి పీఠం ట్రస్ట్ శ్రీశ్రీశ్రీ మురళీ మోహన స్వామీజీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనం ఇచ్చారు ఈ సందర్భంగా మురళీమోహన్ స్వామీజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో పరిపాలన అద్భుతంగా జరుగుతుందన్నారు. వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తరువాత విజయవాడలోని అగ్నిమాపక శాఖ డీజీ పి వెంకటరమణను కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్**


సమాచార శాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్‌లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కోశారు. ఈ సందర్భంగా సంచాలకులు విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్‌లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ అన్నారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, ఐ.సూర్యచంద్రరావు, సిఐఈ ఓ. మధుసూదన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే.నారాయణ రెడ్డి, కే.తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర ఆరంభంలో కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు


కుటుంబ సభ్యులతో హైకోర్టు జస్టిస్ శుభేందు సామంత


ఆశీర్వచన మండపంలో డిజిపి హరీష్ గుప్త

ఇంద్రకీలాద్రి, జనవరి 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన డీజీపీకి విజయవాడ పోలీస్ కమిషనర్ సిపి రాజశేఖర్ బాబు దుర్గా దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) ఘనస్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో డీజీపీ దంపతులను ఆహ్వానించి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆలయ వేద పండితులు డీజీపీకి మరియు వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) డీజీపీకి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం పశ్చిమ మండల ఇన్‌చార్జ్ డీసీపీ గున్నం రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, సీఐ గున్నంరామ్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సామంత తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహూకరించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి ఏ.వి. రాజమౌళి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆయనకు దేవస్థాన ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఐ.వి) వి.కె. శీనా నాయక్ (స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్) ప్రోటోకాల్ ప్రకారం ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజమౌళి గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేయగా, ఛైర్మన్, ఈఓ కలిసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్ లాల్ దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈఓ సీనా నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రోటోకాల్ ప్రకారం వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని ప్రత్యేక దర్శనం కల్పించి, వేద పండితులతో ఆశీర్వచనం చేయించారు. ఆలయ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.


ముఖ్యమంత్రి కార్యదర్శి ఏ.వి. రాజమౌళి


శాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్

# కాణిపాకమంతా భక్తజనం

## శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు



కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా విఘ్ననాయకుడైన గణనాథుని దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అశేష భక్తజనంతో గురువారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయం పోటెత్తింది. నూతన సంవత్సరాది రోజున విఘ్ననాథుడైన గణనాథుని దర్శించుకుంటే సంవత్సరం అంతా శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనితో స్వామివారి దర్శనార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీనితో కాణిపాకం ఆలయం, పరిసరాలన్ని భక్తజన సందోహంతో కిక్కిరిసింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాలతో ప్రత్యేక అలంకరణ, ఏర్పాట్లు లేకుండానే కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సరాదికి సన్నదమైన ప్పటికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అయితే ఆలయంలో గురువారం అర్ధరాత్రి అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని చందనం, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించిన అనంతరం వేకువజామున 3 గంటల నుండి భక్తులకు సర్వ దర్శనం కల్పించారు. రాత్రి వరకు ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తుల రద్దీతో పోటెత్తింది.

# గణనాథుని సేవలో ప్రజాప్రతినిధులు

కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని గురువారం పలువురు ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కలికిరి మురళీ మోహన్, గురుజాల జగన్మోహన్‌లు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.


తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావుకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఏఈఓ ధనపాల్


అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్ సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవి, బాలాజినాయుడు, ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు కుటుంబసమేతంగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్ స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

# పెంచలకోనకు పోటెత్తిన భక్తులు

రాపూరు (నెల్లూరు), జనవరి 1 ప్రభాతవార్త: ఆంగ్ల సంవత్సరాది ప్రారంబాన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనకు పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. రాత్రి నుండే స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు క్యూలైన్‌లలో బారులు తీరారు. తెల్లవారుజామున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో కోనలోని స్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిట,కిటలాడింది. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు త్వరితగతిన స్వామి వారి దర్శనం అయ్యేలా, ఎటువంటి తోపులాటలు జరగకుండా ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరం తోలిరోజున శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయ స్వామి వారిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆయనకు వేదమంత్రోఛ్ఛరణలతో వేద మంత్రాలతో అశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.

### స్వామి వారి నూతన సంవత్సరాదిన పెరిగిన ఆదాయం

నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో స్వామి వారికి మంచి రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కళ్యాణం ద్వారా రూ. 15వేలు, శ్రీవారి కళ్యాణ చదివింపుల ద్వారా రూ.2087, తలనీలాల ద్వారా రూ.66,760, బ్రేక్ దర్శనం(200) ద్వారా రూ.1,08,200లు, ప్రత్యేక దర్శనం(100) ద్వారా రూ.4,27,600, అమ్మవారి గుడి ప్రత్యేక దర్శనం ద్వారా



రూ.62,175లు, వాహన పూజల ద్వారా రూ.2,575, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 4,68,525, పులిహోరా ద్వారా రూ.44,760లు చోప్పున మొత్తం రూ. 11.99,512 వచ్చినట్లు తెలిపారు. స్వామి వారి అన్నప్రాసాదానికి రూ. 1,42,069 రావడం జరిగిందని ఆయన తెలిపారు.

# సూపర్ సిక్స్‌తో సుపరిపాలన

- రామరాజ్యాన్ని నెలకొల్పుతున్నాం
- దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తాం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- చంద్రబాబు స్టేట్స్‌మన్... కెసిఆర్ విమర్శలు బాధాకరమని వ్యాఖ్య



నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించి సూపర్ హిట్ కొట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్న తనకు, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం గర్వకారణమని అన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. తమ ప్రభుత్వ పాలనలో మీడియా కూడా ఎంతో కీలకంగా పని చేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీ శక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.వెయ్యి కోట్లకు పైగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించి ఇప్పటి వరకు 4 కోట్ల మందికి భోజనాలు అందించామని, త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాటలకే పరిమితమైన గత ప్రభుత్వాలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం చట్టం చేసి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఒకే రోజు 15,941 ఉద్యోగాలు, పోలీసు శాఖలో 5,747 ఖాళీల భర్తీ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మిగిలిపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, రూ.1000 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3వేల కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టామని వివరించారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలు తీసుకొచ్చామని, ప్రతి జిల్లాకు ఒక పోర్టు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరిచేశామని చెప్పారు. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. వేద విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు. 491 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కృష్ణపట్నం పోర్టును తిరుపతి జిల్లాకు తరలించాలన్న గత ప్రభుత్వ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం సరి చేసి, కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరి మూడు మండలాలు, గూడూరును నెల్లూరు జిల్లాలో కొనసాగించిందని చెప్పారు. ప్రజల ఆమోదం మేరకే జిల్లాల పునర్విభజన చేపట్టామని, నెల్లూరు జిల్లాకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రపంచ వ్యాప్తంగా స్టేట్స్‌మన్‌గా గుర్తింపు పొందారని, ఆయనపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరు అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.





# నీళ్లు.. నీళ్లు.. నీళ్లు

## పోస్టర్‌ను విడుదల చేసిన మాజీ మంత్రి శైలజనాథ్

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురము జిల్లా సాగునీటి పోరాట సమితి ప్రజల్లో చైతన్యము తీసుకొని రావటానికి "నీళ్ళు నీళ్ళు నీళ్ళు" పోస్టర్‌ను రాయలసీమ జన సంఘము (రాజసం) అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో కరువు సమస్య ఈ నాటిది కాదు. వలసలు, రైతు ఆత్మహత్యలు లాంటివి కనీసం వార్తలు కూడ కావు. ప్రభుత్వాలు వచ్చినా, మారినా చిన్నచిన్న పనులు చేసిన నీటి కష్టాలు తీరడం లేదు. కొన్నిచోట్ల తాగే నీళ్ల లేక కటకటలాడు తున్నారు. పుట్లూరు చెరువు నిండక తాగే నీళ్లకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుక్కొని తాగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఎక్కడో కాసంత నీళ్ళు ఉన్న చోట ఏదో ఒక పంట పండిస్తే గిట్టుబాటు ధరలు లేక అప్పులు పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితులల్లో రైతులు ఎలా బతకాలి..? యువతకు ఎలా ఉపాధి కల్పించాలి..? అనే అంశాలు మీద అన్ని పార్టీలు తీవ్రమైన ఆలోచనచేసి రైతాంగానికి అండగా ఉండాలి. రాయలసీమ నుంచి కరువును పారదోలటానికి నూతన సంవత్సరంలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని శైలజనాథ్ వెల్లడించారు. రామాంజనేయులు మాట్లాడుతూ.. రాయలసీమ జన సంఘంలోకి అనంతపురం జిల్లా సాగునీటి పోరాట సమితిని విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు. రాయలసీమ ప్రాంతంలోని ప్రజలను చైతన్యం కోసం పల్లె, ప్రతి వీధిలోనూ సమావేశాలు పెట్టుతూ, పోస్టర్లు, కరపత్రాలు, పంచుతాము. పార్టీలకు అతీతంగా అందరిని కలుపు కొంటాం. నీళ్ళు వస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. అప్పుడే వలసలు, ఆత్మహత్యలు ఆగుతాయి. రాయలసీమ కరువు కాటకాలు నుంచి విముక్తి అవుతుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వంపై విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెబుతాం


## - పురపాలక శాఖ మంత్రి నారాయణ - స్మార్ట్ స్ట్రీట్ వద్ద ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నెల్లూరు, జనవరి 1 ప్రభాతవార్త-వైద్యం: తమపై చేస్తున్న విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెబుతామని, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంత మంది అవాకులు, చవాకులు పేలుతు న్నారని, రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద ఉన్న స్మార్ట్ స్ట్రీట్ బజార్లో జరిగిన న్యూ ఇయర్ సంబరాల వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. స్మార్ట్ స్ట్రీట్ వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి ఆట పాటలతో సందడి చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. స్మార్ట్ స్ట్రీట్ నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ షాపులు నిర్వహిస్తున్న మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని, చక్కగా వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. 120 మంది మెప్మా మహిళలకు ఒక్కొక్కరికి తమ సొంత నిధి నుండి లక్ష రూపాయలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. వాళ్ళ వ్యాపార అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. అయితే కొంత మంది అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చవాకులు చేసి మట్లాడుతున్నారని, ఏ వ్యాపారమైన నిలదొక్కునేందుకు సమయం పడుతుందన్నారు. ఆ చిన్న విషయం కూడా తెలియని కొందరు ఆరోపణలు చేస్తున్నారని, అవన్నీ పట్టించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదన్నారు. స్మార్ట్ స్ట్రీట్‌ని సక్సెస్ చేసి వాళ్ళు నోరు మూయిస్తామన్నారు. పేద పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించిన వీఆర్ హైస్కూల్ పైన కూడా వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 14 స్కూల్స్‌ని వీఆర్సీ తరహాలో వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేస్తామని, విమర్శకులకు చేతలతో సమాధానం చెబుతామన్నారు. జూన్ 12 కల్లా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి పనులు పూర్తి చేస్తానన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం మాదేనన్నారు. వైసీపీ సద్విమర్శలు సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. వారి తీరు మారకుంటే ప్రజలే ఛీత్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పరిటాల సునీత మరిదికి కన్నీటి వీడ్కోలు

## - అమెరికాలో గుండెపోటుతో గుంటూరు రామాంజనేయులు మృతి
## - గురువారం బెంగళూరుకు పార్థివదేవం, అక్కడే అంత్యక్రియలు



అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులుకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండె పోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మి భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్‌కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపురలోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్‌లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళి అర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళి అర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

# న్యూఇయర్ కిక్కు.. రూ.543 కోట్లు

## - మూడు రోజుల్లో భారీగా మద్యం విక్రయాలు - డిసెంబర్‌లో పెరిగిన మద్యం అమ్మకాలు - రూ.2,767 కోట్లుగా నమోదు... 8శాతం వృద్ధి

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో డిసెంబర్ 2025 నెలలో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. అధికారిక గణాంకాల ప్రకారం డిసెంబర్ 1 నుంచి 31 వరకు మొత్తం మద్యం అమ్మకాలు సుమారు రూ.2,767 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 2024లో ఇవి రూ.2,568 కోట్లు ఉండగా, ఈసారి సుమారు 8 శాతం వృద్ధి నమోదైంది. ప్రత్యేకంగా డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో అమ్మకాలు భారీగా జరిగాయి. ఈ మూడు రోజుల్లో మాత్రమే 2025లో సుమారు రూ.543 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అదే కాలంలో 2024లో అమ్మకాలు రూ. 336 కోట్లు మాత్రమే ఉండటం గమనార్హం. నూతన సంవత్సర వేడుకలు, సెలవులు ఇందుకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లా డిసెంబర్ నెలలో అత్యధికంగా సుమారు రూ.178.6 కోట్లు అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తిరుపతి జిల్లా సుమారు రూ.169.4 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా సుమారు రూ. 155.4 కోట్లు అమ్మకాలతో ముందంజలో ఉన్నాయి. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా సుమారు రూ.30.7 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లా సుమారు రూ.35.4 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా సుమారు రూ.65 కోట్లు మాత్రమే అమ్మకాలతో తక్కువ స్థాయిలో నిలిచాయి.




# కేంద్ర ఎన్నికల అధికారులతో జనసేన ప్రతినిధులు భేటీ

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఢిల్లీలోని నిర్వచనా సదన్‌లో గురువారం కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ)తో జనసేన పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖబీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్నారు. జనసేన పార్టీ తరఫున అధికార ప్రతినిధులు ఈ. ప్రతాప్ కుమార్, ఆర్.ఎం.వి. సుమంత్ ఈ సమావేశానికి హాజరై, పార్టీకి సంబంధించిన పలు కీలక సూచనలు, అభిప్రాయాలను కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే ఎన్నికల నిర్వహణ, ఎన్నికల నియమావళి అమలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జనసేన ప్రతినిధులు ఇచ్చిన సూచనలను ఈసీ అధికారులు స్వీకరించి, నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగిందని, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని జనసేన పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

# అలంపూర్ జోగులాంబ క్షేత్రంలో ఆర్టీఐ మాజీ కమిషనర్ చెన్నారెడ్డి పూజలు



అలంపూర్, జనవరి 1 ప్రభాతవార్త: అలంపూర్ క్షేత్రం గురువారం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) మాజీ కమిషనర్ చెన్నారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న చెన్నారెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. తొలుత బాల బ్రహ్మేశ్వర స్వామి వారి సన్నిధిలో ఏక వార రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని, సాయంత్రం వేళ నయనానందకరంగా సాగే ప్రదోషకాల దశవిధ హారతులను వారు వీక్షి ంచారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు చెన్నారెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనాలు పలికారు.

# విజయ్ హజారే ట్రోఫీ.. హైదరాబాద్ నాలుగో పరాజయం

## 37 రన్స్ తేడాతో బరోడా గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు పరాజయాలను కొనసాగిస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన హైదరాబాద్ వరుసగా నాలుగో పోరులోనూ ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో బరోడా 37 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై గెలుపొందింది. మొదట బరోడా నిర్ణీత50 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 417 పరుగులు చేసింది. కెప్టెన్ కృనాల్ పాండ్యా (109 నాటౌట్) అజేయ శతకంతో విజృంభించగా, ఓపెనర్లు నిత్యా పాండ్యా (122), అమిత్ పసి (127) సెంచరీలతో కదం తొక్కారు. ఆఖర్లో భాను పనియా (42) వేగంగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలు బాదిన బరోడా బ్యాటర్లు ఈ మ్యాచ్‌లో 44 ఫోర్లు, 11 సిక్స్‌లు కొట్టడం విశేషం. హైదరాబాద్ బౌలర్లలో చామా మిలింద్ 2 వికెట్లు పడగొట్టగా, తనయ్ త్యాగరాజన్, వరుణ్‌గౌడ్ చెరో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో హైదరాబాద్ 49.5 ఓవర్లలో 380 పరుగులకు ఆలౌట్‌అయింది. అభిరత్‌రెడ్డి (130),ప్రజ్ఞయ్‌రెడ్డి (113)సెంచరీలతో పోరాడినా ఫలితం లేకపోయింది.అమన్‌రావు (39),తన్మయ్ అగర్వాల్(32), నితీశ్‌రెడ్డి(33) ఫర్వాలేదనిపించారు. బరోడా బౌలర్లలో అతిత్, మహేశ్ పితియా చెరో 3 వికెట్లు పడగొట్టారు. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలైన హైదరాబాద్ పాయింట్ల పట్టికలో ఖాతా తెరవలేక ఏడో స్థానంలో ఉంది.



# వర్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌గా కార్ల్‌సెన్

**న్యూఢిల్లీ:** మాగ్నస్ కార్ల్‌సెన్ రికార్డు స్థాయిలో తొమ్మిదవ ప్రపంచ బ్లిట్జ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. చెస్‌లో తాను చాలా అరుదుగా కనిపించే ఒక దృగ్విషయమని కార్ల్‌సెన్ మరోసారి నిరూపించుకున్నాడు. కొన్ని రోజుల క్రితం రాపిడ్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్నప్పటికీ, బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫైయింగ్ రౌండ్‌లో కార్ల్‌సెన్ అంత సులభం కాలేదు, భారతదేశానికి చెందిన అర్జున్ ఎరిగైసి చేతిలో ఒక ఆటతో సహా పలు ఆటలను కోల్పోయాడు. నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌తో డ్రాగా ఆడి సెమీఫైనల్స్‌కు కార్ల్‌సెన్ చేరుకోవడంతో ఇది టచ్ అండ్ గో అయింది. అతను 19వ రౌండ్‌లో అర్మే నియన్ గ్రాండ్ మాస్టర్ హైక్ మార్టిరోస్యన్ చేతిలో ఒక మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు.సెమీఫైనల్స్‌లో, కార్ల్‌సెన్ అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ ఫాబి యానో కరువానాను 3-1తేడాతో ఓడించాడు. ఫైనల్‌లో, కార్ల్‌సెన్ ఉజ్బెక్ అబ్దుసత్తోరోవ్ నుండి డ్రా ఆఫర్‌ను తిరస్కరించాడు. 2.5-1.5 తేడాతో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన పాన్ మూవ్‌తో తిరిగి వచ్చాడు. ఇది కార్ల్‌సెన్‌కు 20వ ప్రపంచ టైటిల్ విజయం.



## కొత్త యేడాది 2026లో..

# టీమిండియా షెడ్యూల్

## న్యూజిలాండ్ సిరీస్‌తో స్టార్ట్.. శ్రీలంకతో చివరి మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీమిండియాకు 2026లో పక్కాగా షెడ్యూల్ ఉంది. ఈ సంవత్సరంలో ఎన్ని మ్యాచ్‌లు, ఏయే జట్లతో తలబడుతుందనేది నిర్ధారణ అయింది. 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు నాలుగు టెస్టులు, దాదాపు 18 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. జనవరిలో న్యూజిలాండ్ సిరీస్‌తో టీమిండియా టూర్ స్టార్ట్ అయి శ్రీలంకతో జరిగే మ్యాచ్‌తో ఏడాది డిశెంబరుతో ముగియనుంది. 2026లో కూడా టీమిండియాకు ఐసీసీ టైటిల్ గెలిచే అవకాశం ఉంది. 2027 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కంబ్యాక్ ఇవ్వనున్నారు. 2026 కొత్త సంవత్సరానికి గానూ భారత జట్టు షెడ్యూల్ జనవరిలో ప్రారంభమవుతుంది. తన తొలి సిరీస్‌ను స్వదేశంలో ఆడనుంది. జనవరి 11-18 మధ్య న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు, ఆపై ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జనవరి 21న ప్రారంభమై జనవరి 31 వరకు కొనసాగుతుంది. న్యూజిలాండ్ సిరీస్ ముగియగానే ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ ఉంటుంది.డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈ టోర్నమెంట్‌లోకి అడుగుపెట్టనున్న టీమిండియా టైటిల్‌ను గెలుస్తుందో చూడాలి. ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంకలో జరుగుతుంది. ఇక ఈ ప్రపంచకప్‌ను ఎవరు గెలుస్తారన్నది పక్కన పెడితే, ఐపీఎల్ 2026 సీజన్ మార్చిలో ప్రారంభమవుతుంది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్లు తమ ప్రతిభను ఈ టోర్నీలో చూపనున్నారు. ఈ మ్యాచ్‌లు మార్చి నుంచి మే వరకు జరుగుతాయి. ఐపీఎల్ తర్వాత, టీమిండియా ఆటగాళ్లు జూలైలో ఇంగ్లాండ్‌లో పర్యటిస్తారు. అయితే, ఈసారి పర్యటన టెస్ట్ సిరీస్ కోసం కాకుండా వైట్‌బాల్ సిరీస్ కోసం ఉంటుంది. భారత్ మొదట ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. ఇది జూలై 1 నుంచి 11 మధ్య జరుగుతుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జూలై 14 నుంచి 19 మధ్య ఉంటుంది.ఇంగ్లాండ్ పర్యటనముగిసిన తర్వాత, రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా ఆగష్టులో శ్రీలంకకు వెళ్లనుంది. అయితే, ఈ సిరీస్‌కు ఇంకా తేదీలను ప్రకటించలేదు. అలాగే భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ నెలలో అత్యధిక సిరీస్‌లు ఆడుతుంది. టీమిండియా మొదట సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌లో, తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్ ఆడనుంది. ఆపై వెస్టిండీస్‌తో స్వదేశంలో సిరీస్ ఉంటుంది. బంగ్లాదేశ్ పర్యటనలో భారత జట్టు మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టీ20లు కూడా ఆడనుంది. అదే సమయంలో, స్వదేశంలో, టీమిండియా వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఈ సిరీస్‌ల తేదీలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. అక్టోబర్, నవంబర్‌లో టీమిండియా న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. టీమిండియా అక్కడ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. డిసెంబర్‌లో టీమిండియా శ్రీలంకతో స్వదేశంలో సిరీస్ ఆడుతుంది. దీనిలో 3 వన్డేలు, 3 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతుంది.





# వన్డే కెప్టెన్‌గా రోహిత్

## టాపార్డర్ బ్యాటర్లుగా కోహ్లీ, రూట్

**న్యూఢిల్లీ:** వన్డేల్లో వీరకొట్టుడుతో అభిమానులను అలరిస్తున్న భారత క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ ప్రోగ్రామింగ్ నెట్ వర్క్ (ఈఎస్‌పీఎన్) వన్డే జట్టు 2025కు ఎంపికయ్యారు. నిరుడు టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్‌కు కెప్టెన్సీ దక్కగా, దక్షిణాఫ్రికాపై శతకాలతో రెచ్చిపోయిన కోహ్లీ బ్యాటింగ్ ఆర్డర్లో మూడో స్థానం కాపాడుకున్నాడు. 2025లో వన్డేల్లో అద్భుతంగా రాణించిన 11 మందితో గురువారం ఈఎస్‌పీఎన్ జట్టును ప్రకటించింది. అందులో భారత్ నుంచి రోహిత్, కోహ్లీకి మాత్రమే చోటు దక్కింది. కెప్టెన్, ఓపెనర్‌గా రోహిత్ ఎంపికవ్వగా, అతడికి జోడీగా దక్షిణాఫ్రికా కుర్రాడు మాథ్యూ బ్రీట్జ్‌ను తీసుకున్నారు. మూడో స్థానంలో కోహ్లీ, నాలుగో స్థానానికి జో రూట్ సెలెక్ట్ అయ్యారు. నిరుడు సెంచరీలతో రెచ్చిపోయిన విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. మిచెల్ శాంట్నర్, హ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్) బౌలింగ్ యూనిట్‌లో నిలిచారు. ఇంగ్లండ్ స్టార్లు ఆదిల్ రషీద్ స్పిన్నర్‌గా, జోఫ్రా ఆర్చర్, జైడెన్ సీల్స్(వెస్టిండీస్) పేస్ బౌలర్లుగా వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025కు ఎంపికయ్యారు. ఇక వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025లో రోహిత్ శర్మ(కెప్టెన్), మాథ్యూ బ్రీట్జ్, విరాట్ కోహ్లీ, జో రూట్, షాయ్ హోప్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ ఉన్నారు.

## ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్‌లో

# పైపర్స్ విజయాల జోరు

## 1-0 తేడాతో సూర్మా ఓటమి

**న్యూఢిల్లీ:** ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎస్) మ్యాచ్‌లో ఎస్‌జి పైపర్స్ అద్భుత ప్రదర్శనతో సూర్మా హాకీ క్లబ్‌ను 1-0 తేడాతో ఓడించింది. పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్ తొలి గోల్‌తో టేబుల్ టాపర్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. నవనీత్ (4వ నిముషం) వ్యక్తిగత ప్రతిభతో తన జట్టును



ముందుకు తీసుకెళ్లింది. సూర్మా క్లబ్ వరుస దాడి ఎత్తుగడలతో ప్రతిస్పందించడానికి ప్రయత్నించినా కానీ పైపర్స్ రక్షణ దృఢంగా నిలిచింది. సూర్మా నుండి నిరంతర ఒత్తిడి ఉన్నప్పటికీ, పైపర్స్ మొదటి త్రైమాసిక విరామంలో ఆధిక్యాన్ని కొనసాగించేలా చూసుకుంది. రెండో క్వార్టర్‌లో సూర్మా కొత్త దాడి లక్ష్యంతో ముందుకొచ్చి మ్యాచ్‌లో మొదటి పెనాల్టీ కార్నర్‌ను పొందారు. అయితే, వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీన్ని గ్రహించిన పైపర్స్ పాస్ ద్వారా గోల్‌ను కొనసాగించడంపై దృష్టి సారించింది. దీనితో సూర్మా ఆటను ఛేజ్ చేసి నిరంతర ఒత్తిడిని తట్టుకోవలసి వచ్చింది. రెండవ క్వార్టర్ చివరి నాటికి సూర్మా మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకోగలిగింది. కానీ గోల్ ముందు పేలవమైన ట్రాప్ వారిని నిరాశపరిచింది. ఏ జట్టు కూడా స్కోరును పెంచలేక పోవడంతో, పైపర్స్ హాఫ్‌టైమ్ బ్రేక్‌లోకి దూసుకెళ్లి 10 ఆధిక్యాన్ని సంపాదించింది. విరామం తర్వాత సూర్మా క్లబ్ సమం చేసే గోల్ కోసం తన శక్తి మేరకు పోరాడింది. సూర్మా నిరంతర ఒత్తిడిని ప్రయోగించి మూడవ పెనాల్టీ కార్నర్‌ను సంపాదించినా మరోసారి గోల్‌గా మార్చడంలో విఫలంకావడంతో పైపర్స్ 1-0 తేడాతో విజయం సాధించింది.

# ఫ్యూచర్ ట్రేడింగ్‌లో వెండి మరింత దూకుడు

## లాభాల స్వీకరణతో పసిడిధరల్లో స్వల్ప సవరణ

**ముంబయి, జనవరి 1:** కొత్త సంవత్సరం ప్రారంభంలో దేశీయ కమోడిటీ మార్కెట్ (ఎంసీఎక్స్) మిశ్రమ ఫలితాలను నమోదు చేసింది. గత ఏడాది (2025) అసాధారణ లాభాలను ఆర్జించిన బంగారం, గురువారం ట్రేడింగ్‌లో లాభాల స్వీకరణతో స్వల్పంగా తగ్గింది. పారిశ్రామికంగా పెరిగిన డిమాండ్ కారణంగా వెండి ధరలు మాత్రం మరింత పుంజుకున్నాయి. ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.07 తగ్గి 10 గ్రాములు రూ. 1,35,350 వద్ద కొనసాగింది. అమెరికా డాలర్ బలోపేతం కావడమే ఇందుకు ప్రధాన కారణం.మార్చి నెల వెండి కాంట్రాక్టులు 0.17 శాతం పెరిగి కేజీ రూ. 2,36,108 వద్ద ట్రేడ్ అవుతోంది. గత ఏడాదిని (2025) విశ్లేషిస్తే బంగారం, వెండి ధరలు ఊహించని రీతిలో పెరిగాయి. ఇన్వెస్టర్లకు ఇది ఒక కలల సంవత్సరంగా మిగిలిపోయింది. డిసెంబర్ 31, 2024న రూ. 75,913 ఉన్న 10 గ్రాముల బంగారం, ఏడాది తిరిగేసరికి (డిసెంబర్ 31,2025) రూ. 1,32,640 కి చేరింది. అంటే సుమారు 75 శాతం లాభాలను అందించింది.



వెండి ధర మరింత వేగంగా దూసుకుపోయింది. 2024 చివరిలో రూ. 85,851 ఉన్న కేజీ వెండి, 2025 చివరి నాటికి ఏకంగా రూ. 2,29,452కు పెరిగి 167 శాతం భారీ వృద్ధిని నమోదుచేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడం, రాబోయే రోజుల్లో మరిన్ని కోతలు ఉండవచ్చనే అంచనాలు పసిడికి ప్రాణం పోశాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్లను సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మళ్లేలా చేశాయి.

విద్యుత్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్, సెమీకండక్టర్లు, డేటా సెంటర్ల రంగాల్లో వెండి వినియోగం పెరగడంకూడా ధర భారీగా పెరగడానికి కారణమైంది. డాలర్ పెరుగుదల వల్ల బంగారం ధరలో నేడు స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, అంతర్జాతీయంగా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాల వల్ల ఈ ఏడాది కూడా పసిడి మెరుపులు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పాన్‌మసాలా, సిగరెట్లపై సుంకాల పెంపు

**న్యూఢిల్లీ,జనవరి 1:** పొగాకు ఉత్పత్తుల ధరలు ఫిబ్రవరి నుంచి భారీగా పెరగనున్నాయి. ఈ ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై సెస్సు విధిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం, బీడీలపై 18 శాతం కేంద్రం జీఎస్టీ విధించింది. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్సు పెంపుతో పాటు, పొగాకు సంబంధిత ఉత్పత్తులకు అదనంగా ఎక్సైజ్ సుంకం వేసింది. ఇవి ఫిబ్రవరి నుంచి అమలులోకి రానున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ, బీడీలపై 18 శాతం జీఎస్టీ వర్తిస్తుందని, దీనికి




సెస్సు అదనమని ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. పాన్ మసాలాపై ఆరోగ్య మరియు జాతీయ భద్రతా సెస్సు, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం ఉంటుందని తెలిపింది. ఉత్పత్తి యూనిట్ల సామర్థ్యాన్నిబట్టి సెస్ చెల్లిం చవలసి ఉంటుంది. పాన్ మసాలా తయారీపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్సు, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ విధించేలా రెండు బిల్లులను పార్లమెంటు గత డిసెంబర్ నెలలో ఆమోదించిన విషయం విదితమే. హెల్త్ సెక్యూరిటీస్ నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు2025 బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఈపన్నులద్వారా సమకూరే నిధులను జాతీయ భద్రత బలోపేతానికి, ప్రజారోగ్యం కోసం ఖర్చు చేయనున్నట్లు బిల్లు ఆమోదం పొందిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.



# రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, జనవరి 1:** నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు ఆయిల్ కంపెనీలు ఝలక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. ఈ పెరుగుదల గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

## ఒక్కనెలలోనే 21.63 బిలియన్

# యుపిఐ లావాదేవీలు

## దేశంలో పెరుగుతున్న 'డిజిటల్' హవా

**న్యూఢిల్లీ,జనవరి 1:** దేశంలో డిజిటల్ చెల్లింపుల హవా జోరుగా సాగుతోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వినియోగంలో భారత్ సరికొత్త రికార్డులను బ్రేక్‌చేస్తోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం డిసెంబర్ నెలలో యూపిఐ లావాదేవీలు భారీగా పెరిగాయి. ఒక్క డిసెంబర్‌లోనే ఏకంగా 21.63 బిలియన్ లావాదేవీలు జరగగా, వాటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్య 29 శాతం, విలువ పరంగా 20 శాతం వృద్ధి సాధించడం విశేషం. నవంబర్ నెలతో పోల్చినా డిసెంబర్‌లో వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబర్‌లో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా, సంఖ్య పరంగా చూస్తే రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ తక్షణ నగదు బదలీ లావాదేవీలు కూడా పెరిగాయి. డిసెంబర్‌లో రూ.6.62 లక్షల కోట్ల విలువైన ఐఎంపిఎస్ లావాదేవీలు జరిగాయి. ఇక, క్యూఆర్ కోడ్ వినియోగం దేశవ్యాప్తంగా విస్తృతంగా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా నివేదికను చూస్తే దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపిఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. కిరాణా షాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో స్కాన్ అండ్ పే విధానం సర్వసాధారణమైపోయింది. వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీల (పి2పి) కంటే, వ్యక్తులు దుకాణాలకు చెల్లించే (పి2బి) లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. సగటు లావాదేవీ పరిమాణం రూ.1,363 నుంచి రూ.1,262కు తగ్గడం వల్ల చిన్న చిన్న అవసరాలకు కూడా జనం యూపీఐనే వాడుతున్నారని స్పష్టమవుతోంది. భారత్ డిజిటల్ పవర్ హౌస్‌గా మారుతున్నదనడానికి ఈ డేటాయే నిదర్శనం.




## డోర్మెంట్, ఇనాక్టివ్

# ఖాతాలపై ఆర్బీఐ ఫోకస్

### లావాదేవీలు లేకుంటే ఇక తొలగింపే

**ముంబయి, జనవరి 1:** బ్యాంకింగ్‌రంగంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, డిజిటల్‌నేరాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ ఉపక్రమించింది. మ్యూల్ ఖాతాలను తొలగించేప్రక్రియ చేపట్టింది. వరుసగా రెండేళ్ల పాటు ఎటువంటి డిపాజిట్లు లేదా విత్‌డ్రాయల్స్ జరగని ఖాతాలను నిస్తేజఖాతాగా పరిగణిస్తారు. ఇలాంటిఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కువగా ఉన్నందున, వీటిని బ్యాంకులు శాశ్వతంగా క్లోజ్ చేయవచ్చు. గడిచిన 12 నెలలుగా ఎటువంటి లావాదేవీలు నిర్వహించని ఖాతాలను ఇన్‌యాక్టివ్ అంటే నిష్క్రియ కేటగిరీలోకి చేరుస్తారు. వీటిని తిరిగి యాక్టివేట్ చేయకపోతే బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలుగుతుంది. దీర్ఘకాలంగా సున్నా బ్యాలెన్స్‌తోఉంటూ, కెవైసి అప్‌డేట్ చేయని ఖాతాలను కూడా సమీక్షిస్తున్నాయి. అడ్మినిస్ట్రేటివ్ భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వీటిని తొలగించే అవకాశంఉంది. బ్యాంకింగ్ రంగంలో భద్రతను కట్టుదిట్టం చేయడమే ఆర్‌బిఐ ప్రధాన ఉద్దేశం. వినియోగదారులవాడకంలోలేని ఖాతాల ద్వారా మనీ లాండరింగ్ లేదా సైబర్ మోసాలు జరిగే ప్రమాదంఉంది. అందుకే ప్రతి ఖాతాదారుడు తన ఖాతాను చురుగ్గా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు కెవైసి వివరాలను అప్‌డేట్ చేయాలని ఆర్‌బిఐ సూచిస్తోంది.

## కొత్త యేడాది తొలిరోజు

# ఈక్విటీలు డీలా

## ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ

## డాలర్ వర్సెస్ రూపాయి 89.97

**ముంబయి,జనవరి 1:** కొత్త క్యాలెండర్ సంవత్సరంలో తొలి ట్రేడింగ్ సెషన్‌ను దేశీయ స్టాక్ మార్కెట్లు ఫ్లాట్‌గా ముగించాయి. దేశీయ, అంతర్జాతీయంగా బలమైన సానుకూల సంకేతాలు కొరవడటంతో ఇన్వెస్టర్లు వెనుకంజ వేసారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 32 పాయింట్ల స్వల్ప నష్టంతో 85,188.6 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 16.95 పాయింట్ల లాభంతో 26,146.55 వద్ద ముగిసింది. కొత్త యేడాది తొలిరోజు సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయి. ఎఫ్ఎంసిజి రంగంలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లపై ప్రభావం చూపింది. పొగాకు ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి ప్రభుత్వం అదనపు పన్నులు విధించనుందనే ఆందోళనలతో ఐటిసి షేరు దాదాపు 10 శాతం పడిపోయింది. దీంతో నిఫ్టీ ఎఫ్ఎంసిజి ఇండెక్స్ 3.17 శాతం నష్టపోయి, ఆ రోజు అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. మరోవైపు, ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు డిసెంబర్ 2025 అమ్మకాల గణాంకాలను ప్రకటించడంతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఒక శాతానికి పైగా లాభపడింది. ఐటీ, మెటల్, బ్యాంకింగ్, రియాల్టీ రంగాలు కూడా లాభాల్లో ముగిశాయి. హెవీవెయిట్ స్టాక్స్‌లో ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ నష్టపోగా, ఎన్టీపిసి, ఎటర్నల్, లార్సెన్ అండ్ టుబ్రో, పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడి మార్కెట్లకు మద్దతునిచ్చాయి. బ్రాడర్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.44 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.05 శాతం నష్టపోయింది. నిఫ్టీకి 26,000- 26,050 స్థాయి తక్షణ మద్దతుగా పనిచేస్తుందని, ఈ స్థాయి పైన ఉన్నంత వరకు సానుకూల ధోరణి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక బిఎస్‌ఇలో అయితే 2211 షేర్లు పెరిగితే 1952 షేర్లు క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.27శాతం పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.02శాతం పతనం చెందింది. 176 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. ఇక కమోడిటీ కరెన్సీ మార్కెట్ల పరంగా డాలరుతో రూపాయి మారకం విలువలు 89.97వద్ద ఊగిసలాడాయి. ముందురోజు 89.88 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి 5 కాంట్రాక్టులకు రూ.1,35,750వద్ద నిలిచింది. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్‌జరిగిన ధరలుచూస్తే 49 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 60.84 డాలర్లుగా కొనసాగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps